

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
హైదరాబాద్
12 పేజీలు , గురువారం | నవంబర్ 23, 2023 | www.navatelangana.com

బండారి లక్ష్మారెడ్డి గెలుపునకు జోరుగా ప్రచారం

- కార్పొరేటర్ల ఆధ్వర్యంలో ఇంటింటికీ బీఆర్ఎస్ మ్యానిఫెస్టో
- కాలనీల్లో చేసిన అభివృద్ధి పనులపై ప్రజలకు వివరణ

వివరాలు 8లో

తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్‌కు ఓటేసి గెలిపించండి

- మేడ్చల్ ఎమ్మెల్యే అభ్యర్థి తోటకూర వజ్రేష్ యాదవ్



వివరాలు 7లో

నిజాం కళాశాల ఎదుట విద్యార్థుల నిరసన



- మంచినీటి సమస్యతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న నిజాం కళాశాల విద్యార్థులు
- పట్టించుకోని కళాశాల ప్రిన్సిపాల్
- పలువురు విద్యార్థులను అరెస్టు చేసిన పోలీసులు

2 లో...



నామినేషన్ వేసి.. ప్రచారం మరిచి..



- తెర వెనుకే స్వతంత్ర అభ్యర్థులు
- చిన్న పార్టీలదీ అదే పరిస్థితి
- ఖర్చుకు భయపడి ముందుకు సాగని ప్రచారం
- స్పీడ్ పెంచిన బీఆర్ఎస్, కాంగ్రెస్, బీజేపీ

నవతెలంగాణ-సిటీబ్యూరో

అసెంబ్లీ ఎన్నికల ప్రచారం గడువు మరో ఐదు రోజుల్లో ముగియనుంది. అయినా మేడ్చల్- మల్కాజిగిరి జిల్లాలోని ఐదు నియోజకవర్గాల్లో ఎన్నికల బరిలో నిలిచిన వారిలో చాలా మంది తమ ప్రచారం ఇంకా మొదలుపెట్టని పరిస్థితి నెలకొంది. ఎన్నికల షెడ్యూల్ విడుదల నాటి నుంచే బీఆర్ఎస్, కాంగ్రెస్, బీజేపీల అభ్యర్థులు మండలాల వారీగా ప్రచార సభలు, సమావేశాలతో దూసు కపోతున్నారు. ప్రధాన పార్టీలకు చెందిన అభ్యర్థుల ప్రచార వాహనాలు గ్రామాలు, మండలాలు, మున్సిపాల్టీలు, కార్పొరేషన్లు, డివిజన్లలో పర్యటిస్తూ ఓటర్లను ఆకర్షించే ప్రయత్నాలు చేస్తున్నాయి. కానీ స్వతంత్రులుగా, ఇతర చిన్న పార్టీల నుంచి ఎన్నికల బరిలో నిలిచిన అభ్యర్థుల్లో కొంత మంది ప్రచారంలో ఎక్కడా కానరావటం లేదు. దీంతో ప్రధాన పార్టీల అభ్యర్థుల మధ్య పోరు నెలకొంది.

మేడ్చల్‌లో 51 మంది..

మేడ్చల్ అసెంబ్లీకి 51 మంది స్వతంత్ర అభ్యర్థులు నామినేషన్ దాఖలు చేశారు. ఇందులో స్క్రూట్నీలో కొన్ని, మరికొందరు ఉపసంహరణ చేసుకున్నారు. ఇక మిగిలిన అభ్యర్థులు మిగతాది 2లో

ఫింగర్‌ప్రింట్ క్లోనింగ్ ముఠా గుట్టురట్టు



- ఖాతాదారులకు తెలియకుండానే డబ్బులు కొట్టేస్తున్న నిందితులు
- ఆరుగురు నిందితుల అరెస్టు

నవతెలంగాణ-సిటీబ్యూరో

బ్యాంక్ ఖాతాదారులకు తెలియకుండానే వారి డబ్బులను కొట్టేస్తున్న ఫింగర్‌ప్రింగ్ క్లోనింగ్ ముఠాను సైబర్‌క్రైమ్ పోలీసులు అరెస్టు చేశారు. నిందితులను నుంచి రెండు ల్యాప్‌టాప్‌లు, 13 డెబిట్స్‌కార్డులు, నకిలీ వేలిముద్రలు తయారు చేస్తున్న మిగతాది 2లో

బీఆర్ఎస్ ప్రభుత్వం హ్యాట్రిక్ పక్కా

- సికింద్రాబాద్‌లోని ఐదు మున్సిపల్ డివిజన్లలో మెజారిటీ తథ్యం
- పెరుగుతున్న ప్రజాదరణకు బీఆర్ఎస్ కార్యకర్తల కృషి కారణం
- డిప్యూటీ స్పీకర్ పద్మారావు గౌడ్



3 లో...

పారదర్శకంగా ఎన్నికలు నిర్వహిస్తాం

- మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా ఎన్నికల అధికారి గౌతమ్

7 లో...



ప్రభుత్వ భూముల్లో అక్రమ నిర్మాణాలు చేపడితే కఠిన చర్యలు

తహశీల్దార్ కృష్ణ



8లో...

బీఆర్ఎస్ మేడ్చల్ ఎమ్మెల్యే అభ్యర్థి మల్లారెడ్డికి ఓటమి భయం పట్టుకున్నది



- ఓటర్లను మంత్రి మల్లారెడ్డి ప్రలోభాలకు గురి చేయడం సిగ్గు చేటు
- మంత్రి మల్లారెడ్డి, ఆయన సోదరుడు గోపాల్‌రెడ్డి, సీఎంఆర్ కళాశాల సిబ్బందిపై ఎన్నికల అధికారులు చర్యలు తీసుకోవాలి
- కాంగ్రెస్ మండల నాయకుడు జనగం నాగరాజుగౌడ్

8లో...



2
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
హైదరాబాద్
గురువారం | నవంబర్ 23 2023 | www.navatelangana.com

ప్రజల్లో స్పందన చూస్తే లక్ష మెజారిటీ ఖాయం

ఎమ్మెల్యే ముఠా గోపాల్

నవతెలంగాణ - ముషీరాబాద్



ముషీరాబాద్ నియోజకవర్గం లో ప్రజల్లో వస్తున్న చూస్తే లక్ష మెజారిటీ ఖాయమని ఎమ్మె ల్యే ముఠా గోపాల్ అన్నారు. నియోజకవర్గంలో బుధవారం ఎన్నికల ప్రచారంలో భాగంగా అడిక్ మెట్‌డివిజన్‌లో డివిజన్ అధ్యక్షులు బల్లా శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో బాలాజీ స్వీట్‌హౌస్ గల్లి, రామాలయం వీధి, టీఆర్టీ కాలనీ, మేడి బాయ్ బస్తీ, తదితర బస్తీల్లో కార్యకర్తలు, నాయకులతో కలిసి ఎమ్మెల్యే ముఠా గోపాల్ ర్యాలీ నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ నియోజక వర్గంలో ప్రజల్లో విశేష స్పందన లభిస్తుందన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ పాలనను మూడోసారి ప్రజలు కోరుకుంటున్నారని తెలిపారు. ప్రజల్లో వస్తున్న స్పందన చూస్తే కనీసం ప్రతిపక్షాలు దరిదాపుల్లో లేవని అనిపిస్తుంది అన్నారు. నియోజకవర్గాన్ని అని రం గాలలో అభివృద్ధి చేశానని అన్నారు. పెరుగుతున్న జనాభా కను గుణంగా రోడ్లు డ్రైనేజీ పైప్లైన్లు ఆధునీకరణ చేయిం చామని ప్రతి ఇంటికి మంచినీటి సౌకర్యం కల్పించామన్నారు. ఈ ర్యాలీలో యువ నాయకులు ముఠా జై సింహ, సంగిశెట్టి జగదీష్, సురేందర్, రవి యాదవ్, ఖదీర్, సాయి గౌడ్, ప్రశాంత్ పాల్గొన్నారు

ప్రెషర్ కుక్కర్ గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థన

● **ప్రజాఏక్తా పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బోనాల శ్రీనివాస్**

నవతెలంగాణ -సుల్తాన్ బజార్



ప్రెషర్ కుక్కర్ గుర్తుకు ఓటు వేసి తనను గెలిపించాలని గోషామహల్ నియోజకవర్గం ప్రజా ఏక్తా పార్టీ అభ్యర్థి బోనాల శ్రీనివాస్ ఓటర్లను కోరారు. బుధవారం గౌలిగూడ ప్రజా ఏక్తా పార్టీ ప్రధాన కార్యాలయం నుండి శంకర్ షేర్ హెూటల్, సిద్ధం బజార్ గోల్ మజీద్, భర్తన్ బజార్, స్వస్తిక్ మిర్చి గల్లి, బేగంబజార్ చత్రి, జుమ్మ రాత్ బజార్, చూడి బజార్, పురానాపూల్ గాంధీ విగ్ర హం వరకు పాదయాత్ర చేస్తూ ఓటర్లను కలిసి ప్రెషర్ కుక్కర్ గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. తనను గెలిపిస్తే గోషామహల్ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తానన్నారు. కార్మికులు, మహిళలు, వ్యాపారులు, యువత, పేద ప్రజల అభివృద్ధి కోసం కృషి చేస్తానన్నారు. గోషామహల్ నియోజకవర్గం అన్ని విధాల అభివృద్ధి చేస్తానని ఓటర్లకు తెలిపారు. పెద్ద ఎత్తున ఆయనకు ప్రజలు స్వాగతం పలుకుతూ అభినందిస్తూ ఓటు వేస్తామని ప్రజల నుంచి స్పందన భారీగా వస్తుందని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు

నిజాం కళాశాల ఎదుట విద్యార్థుల నిరసన

నవతెలంగాణ-హిమాయత్‌నగర్



గత నెల రోజులుగా నిజాం కళాశాల గర్ల్స్ హాస్టల్‌లో మంచినీటి సమస్యతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు పలువురు విద్యార్థినిలు వాపోయారు. నిజాం కళాశాల గర్ల్స్ హాస్టల్‌లో కనీస సౌకర్యాలు, మంచినీటి సరఫరా చేయాలని డిమాండ్ చేస్తూ వందలాది మంది విద్యార్థులు బుధవారం బషీర్‌బాగ్ లోని నిజాం కళాశాల ఎదుట రోడ్డుపై బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు.దీంతో ట్రాఫిక్ కు అంతరాయం ఏర్పడడంతో పోలీసులు ఎంత సర్ది చెప్పిన విద్యార్థులు ఆందోళనను కొన సాగించారు.కళాశాల ప్రిన్సిపాల్‌కు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ బైఠాయించారు. దీంతో పోలీసులు విద్యార్థులను బలవంతంగా అరెస్టు చేసి వివిధ పోలీస్ స్టేషన్లకు తరలించారు.ఈ సందర్భంగా విద్యార్థిని, విద్యార్థులు మాట్లాడుతూ గత నెల రోజులుగా హాస్టల్ లో మంచినీటి సమస్యతో తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని చెప్పారు.మంచినీటి సమస్య, ఇతర మౌలిక సౌకర్యాలు కల్పించాలని పలుమార్లు ప్రిన్సిపాల్ కు విజ్ఞప్తి చేసిన పట్టించుకోవడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు.లక్ష రూపాయల ఖర్చుతో బోరుబావి మోటర్ బాగు చేయించామని అధికారులు చెప్పారని, అయినా నీటి సమస్య మాత్రం పరిష్కారం కాలేదని విచారం వ్యక్తం చేశారు.గత నెల రోజుల నుంచి తాగడానికి కనీస నీటి సమస్యలను పరిష్కరించ లేకపోవడం దారుణమన్నారు.ఇప్పటికైనా నీటి సమస్యతో పాటు ఇతర సమస్యలను పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు.లేకపోతే ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

ఫింగర్‌ప్రింట్ క్లోనింగ్ ముఠా గుట్టురట్టు

(మొదటిపేజీ తరువాయి)

మిషన్లతోపాటు తదితర వస్తువులను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. బుధవారం బషీర్‌బాగ్‌లోని పోలీస్ కమిషనరేట్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో డీసీపీ కవితతో కలిసి జాయింట్ సీపీ డాక్టర్ గజారావుభూపాల్ తెలిపిన వివరాల మేరకు ఆంధ్రప్రదేశ్‌కు చెందిన అసధరన్, రఫీ, ఉదేయ్ కిరణ్, మాహ్మద్ ఐయాజ్, సీహెచ్ నరేంద్ర, యువరాజ్, శివక్రిష్ణా, కే.శ్రీను, తరుణ్‌లు ఒక ముఠాగా ఏర్పాడ్డారు. 'ఫినో పేమెంట్స్ బ్యాంక్ లిమిటెడ్'కు ముంబాయ్, మహారాష్ట్రా, సికింద్రాబాద్ బ్రాంచ్‌లున్నాయి. 'ఆధార్ ఎనేబుల్ పేమెంట్ సిస్టమ్'కు ఆర్‌బీఐ ద్వారా లైసెన్స్‌ను పొందారు. ఎలాంటి ఓటీపీ లేకుండానే, ఆధార్‌తోపాటు వేలిముద్రల సహాయంతో డబ్బులు ట్రాన్స్‌ఫర్ చేస్తారు. ఈ సంస్థ నుంచి కే.శ్రీను ఏజెన్సీని తీసుకున్నాడు. దాంతో అతనికి ఓ ఐడీనీ ఇచ్చింది. ప్రతిరోజు పెద్దఎత్తున డబ్బులు ట్రాన్స్‌ఫర్ అవుతుండడాన్ని గమనించిన శ్రీను అందులో అవగాహన పెంచుకున్నాడు. సులువుగా డబ్బులు సంపాదించాలని నిర్ణయించుకున్నాడు. ఈ క్రమంలో నెల్లూర్‌కు చెందిన ల్యాండ్ రిజిస్ట్రేషన్‌లో పనిచేస్తున్న సీహెచ్ నరేంద్రా, టెక్నికల్ సపోర్టుకోసం ఇయాజ్‌తోపాటు మరికొందరితో కలిసి ఒక ముఠాగా ఏర్పాటు చేశాడు. ఆన్‌లైన్‌లో హీట్ మెషిన్‌తోపాటు ఇమేజ్ ప్యాక్‌స్టాంప్ మెషీన్‌ని ఆర్డర్ చేశారు. పాలిమర్ లిక్విడ్, పేపర్లను, ప్లాస్టిక్‌ను కొనుగోలు చేశారు. ఈ సేవా, భూ రిజిస్ట్రేషన్ కార్యాలయం నుంచి వేలిముద్రలను సేకరించారు. వాటిని క్లోనింగ్ చేసి దాదాపు నకిలీ వేలిముద్రలను తయారు చేశారు. వాటి సహాయంతో వివిధ మార్చంట్ (ఆధార్ ఎనేబుల్ పేమెంట్ సిస్టమ్) ఐడీల ద్వారా డబ్బులను కొట్టేస్తున్నారు. అనుమానం వచ్చిన 'ఫినో పేమెంట్స్ బ్యాంక్ లిమిటెడ్'రిజినల్ హెడ్ టీ.నరేష్ పోలీసులకు ఫిర్యాద చేశారు. కేసునమోదు చేసుకుని విచారించిన సైబర్‌క్రైమ్ పోలీసులు ఆరుగురు నిందితులను అరెస్టు చేశారు. విచారించడంతో దాదాపు 2500 వేలిముద్రలను సేకరించిన నిందితులు, రూ.10లక్షలు కొల్లగొట్టారని తేల్చారు. పరారీలోవున్న రఫీ, యువరాజ్, తరుణ్‌ల కోసం గాలిస్తున్నామని తెలిపారు. ఈ సమావేశంలో ఏసీపీ ఆర్‌జీ శివమారుతీ, సీఐ ఎస్.సీతారాములు, ఎస్‌ఐ వై.యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

నామినేషన్ వేసి.. ప్రచారం మరిచి..

(మొదటిపేజీ తరువాయి)



పోటీప డుతున్నారు. అందులో ప్రధాన పార్టీలతోపాటు రాష్ట్ర సామాన్య ప్రజా పార్టీ, ధర్మ సమాజ్ పార్టీ, భారత చైతన్య యువజన పార్టీ,బీఎస్పీ, విశ్వ భారత పార్టీ, రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా, నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ, తెలంగాణ ప్రజాజీవన రైతుపార్టీ, ఆలిం డియా మహిళా ఎంపవర్‌మెంట్ పార్టీ, అలి యన్స్ ఆఫ్ డెమెక్రటిక్ రిఫమ్స్ పార్టీ, యుగ తులసి పార్టీలతోపాటు స్వతంత్ర అభ్యర్థులు ఉన్నారు.

మల్కాజిగిరిలో 11 మంది..

మల్కాజిగిరి అసెంబ్లీకి 11 మంది స్వతంత్ర అభ్యర్థులు నామినేషన్ దాఖలు చేశారు. ఇందులో స్రూట్నీలో కొన్ని, మరికొందరు ఉపసంహరణ చేసుకున్నారు. ఇక మిగిలిన అభ్యర్థులు పోటీపడుతున్నారు. వీరితోపాటు ఆలిండియా ఫార్వర్డ్ బ్లాక్, ఆల్ సుదియా మహిళా ఎంపవర్‌మెంట్ పార్టీ, యుగ తులసి పార్టీ, నభ భారత్ నిర్మాణ్ సేవా పార్టీ, జన రాజ్యం పార్టీ, ప్రబుద్ధ రిపబ్లికన్ పార్టీ, బీఎస్పీ, ఇండియా ప్రజా బంధు పార్టీ, భారతీయ స్వదేశీ కాంగ్రెస్, ఆలిండియా హిందుస్తాన్ కాంగ్రెస్ పార్టీ, రాజ్యాధికార పార్టీ, ధర్మ సమాజ్ పార్టీ, అలియన్ ఆఫ్ డెమ్రెక్రటిక్ రిఫామ్స్ పార్టీ, యుగ తులసి పార్టీ, తెలంగాణ రాజ్య సమితి, తెలంగాణ ద్రావిడ ప్రజల పార్టీ, ఇండియన్ ప్రజా కాంగ్రెస్ పార్టీతోపాటు స్వతంత్ర అభ్యర్థులు పోటీ పడుతున్నారు.

కుత్బుల్లాపూర్‌లో 7 మంది..

కుత్బుల్లాపూర్ అసెంబ్లీకి 11 మంది స్వతంత్ర్య అభ్యర్థులు నామినేషన్ దాఖలు చేశారు. ఇందులో స్రూట్నీలో కొన్ని, మరికొందరు ఉపసంహరణ చేసుకున్నారు. ఇక మిగిలిన అభ్యర్థులు పోటీపడుతున్నారు. వీరితోపాటు రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా, విద్యార్థుల రాజకీయ పార్టీ, ఆలిండియా ఫార్వర్డ్ బ్లాక్, ఆలిండియా హిందుస్తాన్ కాంగ్రెస్ పార్టీ, శివసేన పార్టీ, యుగ తులసి పార్టీ, అలియన్స్ డెమెక్రటిక్ రిఫామ్స్ పార్టీ, బీఎస్పీతోపాటు స్వతంత్ర అభ్యర్థులు బరిలో ఉన్నారు.

కూకట్‌పల్లిలో 8..

కూకట్‌పల్లి అసెంబ్లీకి 8 మంది స్వతంత్ర్య అభ్యర్థులు నామినేషన్ దాఖలు చేశారు. ఇందులో స్రూట్నీలో కొన్ని, మరికొందరు ఉపసంహరణ చేసుకున్నారు. ఇక మిగిలిన అభ్యర్థులు పోటీపడుతున్నారు. వీరితోపాటు నవరంగ్ కాంగ్రెస్ పార్టీ, ఇండియా ప్రజాబంధు పార్టీ, బీఎస్పీ, జాతీయ జనసేన పార్టీ, ఆలిండియా హందుస్తాన్ కాంగ్రెస్ పార్టీ, ధర్మ సమాజ్ పార్టీ, రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా, జనసేన, జనతా కాంగ్రెస్ పార్టీ, రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా, అలియన్స్ ఆఫ్ డెమెక్రటిక్ రిఫామ్స్ పార్టీ, తెలంగాణ రాజ్య సమితి, లోక్‌తంత్రి జనతాధల్, యుట తులసి పార్టీ, భారతీయ స్వదేశీ కాంగ్రెస్ పార్టీ, జాతీయ జనసేన, ఇండియన్ బిలీవర్స్ పార్టీతోపాటు స్వతంత్ర అభ్యర్థులు బరిలో ఉన్నారు.

ఉప్పల్‌లో 9..

ఉప్పల్ అసెంబ్లీ నుంచి 9 మంది స్వతంత్ర అభ్యర్థులు నామినేషన్ వేశారు. ఇందులో స్రూట్నీలో కొన్ని, మరికొందరు ఉపసంహరణ చేసుకున్నారు. ఇక మిగిలిన అభ్యర్థులు పోటీపడుతున్నారు. ఇందులో ఆలిండియా మహిళా ఎంపవర్‌మెంట్, ఆలిండియా హిందుస్తాన్ కాంగ్రెస్ పార్టీ, బీఎస్పీ, శివసేన, విద్యార్థుల రాజకీయ పార్టీ, యుగతులసి పార్టీ, ప్రజాశాంతి పార్టీ, విశ్వభారత్ పార్టీ, జై మహాభారత్ పార్టీ, నవరంగ్ కాంగ్రెస్, ఆలిండియా డెమెక్రటిక్ రీఫామ్స్ పార్టీ, ఇండియా ప్రజాబంధు పార్టీ, రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా, ప్రబుద్ధ రిపబ్లికన్ పార్టీతోపాటు స్వతంత్ర అభ్యర్థులు బరిలో ఉన్నారు.

సైలెంట్ చేశారా!

ఈవీఎంలో నోటాతో కలుపుకుని 16 మంది అభ్యర్థులు దాటితే మరో ఈవీఎం అమర్చాల్సి ఉంటుంది. ఐదు నియోజకవర్గాల్లో రెండింటిలో రెండు ఈవీఎంలు వాడాల్సిన పరిస్థితి ఉంది. దీంతో స్వంతంత్రులకు పొలయ్యే ఓట్లు ఎవరికి నష్టం చేకూరుస్తాయోనన్న భయం అభ్యర్థులకు ఆందోళన కలిగిస్తోంది. స్వతంత్ర అభ్యర్థులు గెలవకపోయినా, గెలుపోటములను ప్రభావితం చేసిన సందర్భాలు గతంలో అనేకం ఉన్నాయి. దీంతో ఎన్నికల బరిలో నిలిచిన ప్రధాన పార్టీల అభ్యర్థులు గెలుపే లక్ష్యంగా అన్నిరకాల ప్రయత్నాలు చేస్తున్నారు. ఇందులో భాగంగా ఓట్లలో చీలిక రాకుండా స్వతంత్రులు, ఇతర చిన్న పార్టీల అభ్యర్థులను ప్రచారం చేయకుండా తెరవెనుక ప్రయత్నాలు చేస్తున్నట్టు సమాచారం. మరో పక్క.. ఎన్నికల ఖర్చుకు భయపడి ఆయా పార్టీలు, స్వతంత్ర అభ్యర్థులు ప్రచారంలో దూకుడు పెంచడం లేదని తెలుస్తోంది.

గుర్తులతో ఇబ్బందే..

స్వతంత్రులు ఎన్నికల ప్రచారం చేయకున్నా వారికి పోలైన ఓట్లు ఏ పార్టీ అభ్యర్థికి నష్టం చేకూరుస్తాయనే ఉత్కంఠ అందరిలోనూ నెలకొంది. ఎందుకుంటే ఇండిపెండెంట్ అభ్యర్థులకు కేటాయించిన గుర్తులు, ప్రధాన పార్టీల అభ్యర్థులకు కేటాయించిన గుర్తులను పోలి ఉన్న సందర్భంలో క్రాస్ ఓటింగ్ జరిగే అవకాశం ఉంటుంది. దీంతో ఈసారి ఎన్నికల్లో వీరి ప్రభావం ఎంత అనేది ఫలితాలు వస్తే కానీ తెలియని పరిస్థితి నెలకొంది.

సంక్షేమ పథకాలతో ప్రజలు సంతోషంగా ఉన్నారు

● **ఎమ్మెల్యే ముఠా గోపాల్** ● **నూతన కార్యాలయం ప్రారంభోత్సవం**

నవతెలంగాణ - ముషీరాబాద్



సంక్షేమ పథకాలతో ప్రజలు సంతోషంగా ఉన్నారు. రాష్ట్రంలో 90 సీట్లల్లో బిఆర్ఎస్ గెలవ డం ఖాయం అని బిఆర్ఎస్ అభ్యర్థి ముఠా గోపాల్ అన్నారు. బుధవారం సాయంత్రం ఆర్టీసీ క్రాస్ రోడ్ లో నూతనంగా ఏర్పాటు చేసిన ఎన్నికల కార్యాలయాన్ని బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ముఠా గోపాల్ ప్రారంభించారు.ఆయనమాట్లాడుతూ రాష్ట్రంలో కారు గాలి వీస్తుంద న్నారు.నియోజకవర్గంలో అత్యధిక మెజార్టీతో తాను గెలవబోతున్నానని స్పష్టం చేశారు. రాష్ట్రంలో కేసీఆర్ చేస్తున్న సంక్షేమ పథకాలతో ప్రజలందరూ సంతోషంగా ఉన్నారన్నారు. సీఎం కేసీఆర్ హ్యాట్రిక్ కొట్టడం, ముషీరాబాద్‌లో నేనుగెలవడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ప్రతిపక్షాలు ఎన్ని కుట్రలు చేసినా, ఎన్ని జిమ్మిక్కులకు పాల్పడిన అంతిమంగా బీఆర్ఎస్‌దే విజయం అని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ యువజన నాయకుడు ముఠా జై సింహ, మాజీ కార్పొరేటర్ ముఠా పద్మ నాయకులు నరేష్, కొండా శ్రీధర్ రెడ్డి, మీడియా ఇంచార్జి ముచ్చ ప్రభాకర్, శ్యామ్ యాదవ్, రాకేష్, వై .శ్రీనివాస్, రవి, ఎర్రం శ్రీనివాస్, పరుశురాం, మల్లికార్జున్ రెడ్డి, మురళీ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
సికింద్రాబాద్ - సనత్‌నగర్ - జూబ్లీహిల్స్
గురువారం | నవంబర్ 23, 2023 | www.navatelangana.com

సిటీ ట్విన్స్ అండర్-8 అదుర్స్..



నవతెలంగాణ-బంజారాహిల్స్

నగరానికి చెందిన సూపర్ ట్విన్స్ చెస్ ఛాంపియన్స్ అమయ, ఆనయ్ అగర్వాల్లు వరల్డ్ అండర్-8 ఛాంపియన్‌షిప్‌తో సత్తాచాటారు. అండర్-8 కేటగిరీలో అమయ బెస్ట్ గర్ల్ ఛాంపియన్‌గా, అనయ్ బెస్ట్ బాయ్ ఛాంపియన్‌గా నిలిచారు. ఈ ట్విన్స్ సాధించిన విజయాలను బుధవారం సోమాజీగూడ ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో కోచ్‌లు చైతన్య ప్రవంతిలు మాట్లాడారు. నవంబర్ మాసంలో ఈజిప్ట్, సెర్బియాలో జరిగిన వరల్డ్ చెస్ ఛాంపియన్‌షిప్‌లో తమ రేటింగ్‌ని పెంచుకొని బెస్ట్ చెస్ ఛాంపియన్‌గా నిలిచారన్నారు. వరల్డ్ ఛాంపియన్‌గా నిలవడం చాలా సంతోషంగా ఉందని, ఒక సంవత్సరం లోనే ఇలాంటి విజయాలు నమోదు చేయడం అరుదైన విషయమన్నారు. మరిన్ని ఇంటర్నేషన్ విజయాలు సాధిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కోచ్ సందీప్ నాయుడు, తనాషా అగర్వాల్ పాల్గొన్నారు.

ఉపాధ్యాయులకు అండగా ఉంటాం

▶ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్



నవతెలంగాణ-బేగంపేట్

విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దే ఉపాధ్యాయులకు సమాజంలో ప్రత్యేక గౌరవం, స్థానం ఉందని సనత్‌నగర్ ఎమ్మెల్యే అభ్యర్థి, మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. బుధవారం సనత్ నగర్ లోని ఏకే గౌడ్ ఫంక్షన్ హాల్ లో ప్రభుత్వ గుర్తింపు పొందిన పాఠశాలల అసోసియేషన్ (ఆర్ఎస్ఎంఏ) ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఆత్మీయ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు మంచి విద్యాబుద్ధులు నేర్పించి వారి భవిష్యత్‌కు బంగారు బాట వేసేలా కృషి చేస్తున్న ఉపాధ్యాయులకు శుభాకాంక్షలు తెలిపారు. ప్రైవేటు పాఠశాలల్లో పని చేస్తున్న ఉపాధ్యాయులకు, నిర్వాహకులకు అన్ని విధాలుగా అండగా ఉంటానని హామీ ఇచ్చారు. కరోనా సమయంలో పాఠశాలలు మూతపడి వేతనాలు లేక ఇబ్బందులు పడుతున్న ఉపాధ్యాయులకు అండగా నిలిచిన విషయాన్ని గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత సనత్ నగర్ నియోజకవర్గంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి ప్రజలు ఎదుర్కొంటున్న అనేక సమస్యలను పరిష్కరించామని చెప్పారు. సంక్షేమ కార్యక్రమాల అమలులో తెలంగాణ రాష్ట్రం దేశానికే ఆదర్శంగా నిలిచిందన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అర్హులైన ఉపాధ్యాయులకు అందించే విధంగా చూస్తానని ప్రకటించారు. నిత్యం ప్రజల మధ్యనే ఉంటూ నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తున్న తనను మరోసారి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. తలసాని శ్రీనివాస్ యాదవ్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించుకుంటామని తమ సంపూర్ణ మద్దతును ప్రకటించారు. ఈ సమావేశంలో కార్పొరేటర్ కొలను లక్ష్మీ బాల్ రెడ్డి, అసోసియేషన్ అధ్యక్షులు ఉమామహేశ్వర రావు, సుధాకర్, ప్రశాంత్, వెంకట పవన్, ప్రసాద్, అల్తాఫ్ హుస్సేన్, పవన్, సోమ సుందర్ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ ప్రభుత్వం హ్యాట్రిక్ పక్కా

▶ సికింద్రాబాద్‌లోని ఐదు మున్సిపల్ డివిజన్లలో మెజారిటీ తథ్యం
▶ పెరుగుతున్న ప్రజాదరణకు బీఆర్ఎస్ కార్యకర్తల కృషి కారణం
▶ డిప్యూటీ స్పీకర్ పద్మారావు గౌడ్



నవతెలంగాణ-ఓయూ

తెలంగాణ రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వం హ్యాట్రిక్ సాధిస్తుందని, తాము కూడా హ్యాట్రిక్ సాధించడం తథ్యమని డిప్యూటీ స్పీకర్, సికింద్రాబాద్ బీఆర్ఎస్ అభ్యర్థి తీగుల్ల పద్మారావు గౌడ్ అన్నారు. బుధవారం సీతాఫలమండీలో స్థానిక కార్పొరేటర్ సామల హేమతో కలిసి ఎన్నికల ప్రచార పాదయాత్రలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తమ ఎన్నికల ప్రచారానికి ప్రజల నుంచి మంచి స్పందన లభిస్తోందన్నారు. అన్ని వర్గాల ప్రజల సంక్షేమానికి నిరంతరం శ్రమించామని, కొన్ని పార్టీలు కేవలం ఎన్నికల సందర్భాల్లో మాత్రమే ప్రజల వద్దకు వస్తున్నారన్నారు. సికింద్రాబాద్ నియోజకవర్గంలోని 5డివిజన్ల మధ్య మెజారిటీ సాధించేందుకు పోటీలు నెలకొనడం తమ పార్టీ కార్యకర్తల ఆత్మ విశ్వాసానికి నిదర్శనమన్నారు. సికింద్రాబాద్ నియోజకవర్గం అన్ని రంగాల్లో పురోగమించిందని తెలిపారు. కార్పొరేటర్లు కంది శైలజ, రాసూరి సునీత, నేతలు కరాటే రాజు, కిరణ్ కుమార్ గౌడ్, రామేశ్వర్ గౌడ్ పాల్గొన్నారు.మేడి బావి, ఇందిరానగర్ కాలనీ, బీదల బస్తీ, శ్రీనివాస్ నగర్, సీతారాం నగర్ తదితర ప్రాంతాల్లో పర్యటించిన పద్మారావు గౌడ్‌కు ఈ సందర్భంగా అడుగడుగునా నీరాజనాలు పలికారు.

భారీ ఎత్తున కుల సంఘాల మద్దతు



నవతెలంగాణ-ఓయూ

సికింద్రాబాద్‌లో బీఆర్ఎస్ అభ్యర్థి తీగుల్ల పద్మారావు గౌడ్‌కు వివిధ కుల సంఘాలు, స్థానిక సంస్థలు బేషరతుగా మద్దతు తెలుపుతున్నాయి. బౌద్ధనగర్ గంగాపుత్ర సంఘం సమావేశం వారసిగూడలో జరిగింది. ఈ సమావేశంలో పద్మారావుగౌడ్‌కు అనుకూలంగా ప్రతినిధులు తీర్మానించి ఘనంగా సత్కరించారు.

విశ్వ బ్రాహ్మణ సంఘం మద్దతు

గ్రేటర్ హైదరాబాద్ విశ్వ బ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు పుల్లోజి అశోక్ చారి. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాళ్ల బండి విష్ణు చారిల నేతృత్వంలో సంఘం ప్రతినిధుల బృందం బుధవారం పద్మారావు గౌడ్‌ను కలిశారు. తమ సంఘం పక్షాన బేషరతుగా మద్దతు తెలిపింది. తమ సంఘం కార్యవర్గం ఆమోదించిన తీర్మానాన్ని పద్మారావు గౌడ్‌కు అందించారు. వారికి పద్మారావు గౌడ్ కృతజ్ఞతలు తెలిపారు.

మాలల మద్దతు

గ్రేటర్ హైదరాబాద్ మాల కులస్తుల జేఏసీ చైర్మెన్ ఉత్తమ్ సుమన్ నేతృత్వంలో నేతలు పద్మారావు గౌడ్‌ను కలిసి తమ మద్దతును ప్రకటించారు. తెలంగాణలో బీఆర్ఎస్ ప్రభుత్వం దళితులను ప్రోత్సహిస్తున్నందునే తాము ఏకగ్రీవంగా మద్దతు తెలిపామని ప్రతినిధులు ఈ సందర్భంగా పేర్కొన్నారు. అదే విధంగా వివిధ సమస్యలను ఎన్నికల తరువాత కొత్త గా మరో సారి ప్రభుత్వం ఏర్పడిన వెంటనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చినందున ఎన్నికల్లో పద్మారావు గౌడ్ విజయానికి కృషి చేస్తామని నేతలు పేర్కొన్నారు.

45 మంది స్వతంత్ర అభ్యర్థులకే మా మద్దతు

▶ అఖిల భారత హిందూ మహాసభ..



నవతెలంగాణ-బంజారా హిల్స్

హిందూ ధర్మాన్ని పరిరక్షించడంతో పాటు యావత్ ప్రపంచ సంక్షేమాన్ని కాంక్షిస్తూ ఎన్నికలలో బరిలో నిలిచిన 42 మంది స్వతంత్ర అభ్యర్థులకు తమ పార్టీ సంపూర్ణ మద్దతు ఇస్తుందని అఖిల భారత హిందూ మహాసభ ప్రకటించింది. సోమాజీగూడ ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు శ్యాం సుందర్ రామ్ మాట్లాడారు. దేశానికి స్వాతంత్రం సిద్ధించి 75 ఏళ్ల పూర్తయిన దేశంలో పేదరికం, ప్రజలు విద్య, వైద్యం కోసం అలమటించడం తీవ్ర ఆవేదన కలిగించే అంశమన్నారు. దేశంలో పుట్టిన ప్రతి వ్యక్తి సర్వతో ముఖాభివృద్ధికి పాటుపడుతున్న ఒకే ఒక పార్టీ హిందూ మహాసభ అని అన్నారు. హిందువులకు తామే బ్రాండ్ అంబాసిడర్లమని చెప్పుకునే పార్టీలు పట్టుమని పది సీట్లు గెలవలేని దుస్థితి నెలకొందన్నారు. ఈ నేపథ్యంలో రాష్ట్రంలో ప్రత్యామ్నాయ రాజకీయ శక్తిగా తమ అభ్యర్థులను వారిలో ఉంచేందుకు ప్రయత్నించగా అవకాశం లేకుండా చేశారన్నారు. దీంతో 45 మందిని స్వతంత్ర అభ్యర్థిగా బరిలో నిలిపి వారి గెలుపు కోసం కృషి చేస్తున్నట్లు చెప్పారు. ప్రజాస్వామ్యం ఓటు ముందు అవహేళన అవుతున్న సందర్భంలో ఉన్నత సంకల్పంతో బరిలో నిలిచిన తమను గెలిపించాలని మల్కాజ్‌గిరి నుంచి బరిలో నిలిచిన రవికుమార్ పలాస అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి రాజ గోపాల్ నాయుడు, యోగి అతీశ్వర్, వీర ధర్మజ, స్వామీజీ, పెద్దిరాజులు, ఉప్పల్ అభ్యర్థి బలవంత చారి, జనగామ అభ్యర్థి శ్రీనివాసచారి, కవిత రాణి తదితరులు పాల్గొన్నారు.

పార్టీలకు అతీతంగా సామాజిక సేవకులైన అభ్యర్థులకు మద్దతు



నవతెలంగాణ-బంజారా హిల్స్

తెలంగాణ ఎన్నికల్లో పార్టీలకు అతీతంగా అభ్యర్థులను ఆధారంగా చేసుకుని అన్ని పార్టీలలో ఎంపిక చేసుకున్న వారికి జమాతే ఇస్లామి హింద్ మద్దతు పలుకుతున్నామని సంస్థ ప్రతినిధి ఎ ఎం.షోయబ్ తెలిపారు. ఈ మేరకు బుధవారం సోమాజీగూడ ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జమాతే ఇస్లామి హింద్ ప్రతినిధులతో కలిసి మాట్లాడారు. నియోజకవర్గాల వారీగా పోటీ చేస్తున్న వారిలో సమాజ సేవ చేస్తున్న అభ్యర్థులకు పార్టీలకు అతీతంగా మద్దతు తెలుపుతున్నామన్నారు. కాంగ్రెస్ పార్టీకి 69 స్థానాల్లో, బీఆర్ఎస్ 41, ఎంఐఎం 7 స్థానాల్లో, బీఎస్పీ, సీపీఐ చెరొక స్థానాల్లో పోటీ చేస్తున్న అభ్యర్థులకు జమాతే ఇస్లామి హింద్ మద్దతు తెలుపుతున్నట్లు వారు తెలిపారు. ఈ మద్దతు తమ సంస్థ లోకల్ యూనిట్‌ల సభ్యుల అభిప్రాయాల నిర్ణయం మేరకు తీసుకున్నామని అంతేకాని పార్టీలతో తమకు ఎటువంటి సంబంధం లేదన్నారు. సిర్పూర్ కాగజ్ నగర్ లో పోటీ చేస్తున్న బీఎస్పీ నాయకుడు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్‌కు, కంటోన్మెంట్ నుండి వెన్నెల గద్దర్‌కు, కొత్తగూడెం నుండి పోటీ చేస్తున్న కూనమనేని సాంబ శివరావుకు తమ మద్దతు ఉంటుందన్నారు.

రాష్ట్ర విభజన తరవాత బీసీలకు మొండిచెయ్యి

▶ బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్



నవ తెలంగాణ-బంజారా హిల్స్

బీఆర్ఎస్ 24, కాంగ్రెస్ 22, బీజేపీ 36, జనసేన 3లు 85 మంది బీసీలకు అవకాశం ఇస్తూ గెలిచే అవకాశాలు లేని 12 స్థానాలు పాత బస్తీలలో ఇచ్చి మోసం చేశారని తీవ్రంగా విమర్శించారు. ఈ మేరకు మంగళవారం సోమాజీగూడ ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్,బైరి రవి, కులకచర్ల శ్రీనివాస్, శ్యామ్‌తో కలిసి మాట్లాడారు. బీసీలు గెలుపు గుర్రాలు కాదు.. బీసీలకు ప్రజల్లో మద్దతు లేదని చెప్పి బీసీలను అవమాన పరుస్తున్నారని వాపోయారు. 172 మంది అగ్ర కులాల ప్రాధాన్యత ఇచ్చి 120 మంది రెడ్డిలకు సీట్లు కేటాయించి బీసీలను నిండాముంచారని ఓడిపోయే స్థానాల్లో బీసీలకు టికెట్లు కేటాయించి గెలుపొందే స్థానాల్లో అగ్ర కులాలకు కేటాయించారని ఆవేదన వ్యక్తం పరిచారు. పార్టీలకు అతీతంగా బీసీల గెలుపే లక్ష్యంగా పని చేస్తామని బీఆర్ఎస్ ప్రభుత్వం బీసీలను పట్టించుకోకుండా 10 సంవత్సరాల నుండి వారి అభివృద్ధి సంక్షేమం కొనసాగాలంటే బీసీలు బీసీ నాయకులకు మద్దతు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీసీ సమాఖ్య అధ్యక్షులు దుర్గయ్య గౌడ్, విక్రమ్, నరసింహ, వి ఎల్ గౌడ్, వరికుప్పల మధు, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ, కాంగ్రెస్ నాయకులు బీఆర్ఎస్‌లో చేరిక



నవతెలంగాణ-జూబ్లీహిల్స్

జూబ్లీహిల్స్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి మాగంటి గోపీనాథ్ ఆధ్వర్యంలో రహమత్ నగర్ డివిజన్ ఓం నగర్ రాఘవ, యనమల రాజు ఆధ్వర్యంలో రహమత్ నగర్ కు చెందిన బీజేపీ, కాంగ్రెస్ నాయకులు మాగంటి గోపీనాథ్ , విష్ణు వర్ధన్ రెడ్డిసమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. అభివృద్ధి పనులకు ఆకర్షితులై మాగంటి గోపీనాథ్ నాయకత్వంలోని బీఆర్ఎస్‌లో చేరుతున్నామన్నారు. సుమారు 100మంది సభ్యులకి బీఆర్ఎస్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఓటు హక్కుని వినియోగించుకోవాలని అభివృద్ధి చేసే వారినే గెలిపించి రాష్ట్రాభివృద్ధికి కృషి చేయాలన్నారు. పార్టీ లో చేరిన వారు శివ, వెంకట్, రవి, నారాయణ, ప్రసాద్, వాసు, గోవింద్, నాగరాజు, శివ, వాణి, సత్యవతి, సునీత, విజయలక్ష్మి తదితరులు చేరారు. ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు నజీర్, మూర్తి,గౌరీ శంకర్ చందర్ రాజ్, రాఘవ్, వడగల్ శ్రీను, విలియం, రాజు, మూర్తి, గౌరీ శంకర్, చందర్ రాజ్, రాఘవ్, నాగరాజు, అరుణ్, రాకేష్, నర్సింహారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
హైదరాబాద్
HMDA
4
గురువారం | నవంబర్ 23, 2023 | www.navatelangana.com

అత్యంత వైభవంగా అన్నవరం శ్రీ సత్యనారాయణ స్వామి కల్యాణం

నవతెలంగాణ - ముషీరాబాద్

భక్తి టీవీ కోటి దీపోత్సవ మహా కార్యక్రమం 9వ రోజు అశేషజన వాహిని మధ్య అత్యంత వైభవంగా ప్రారంభమైంది. 9వ రోజు శ్రీ అన్నవరం సత్యనారాయణ స్వామి వారి కళ్యాణం వేద పండితులు ఘనంగా నిర్వహించారు. అనంతరం స్వామి అమ్మవార్లను గరుడ వాహనంపై ఊరేగించారు. ఈ దీపోత్సవంలో సచ్చిదానంద భారతి స్వామీజీ (కాసరగోడ్ యడనీరు మఠం, కేరళ) అనుగ్రహ భాషణం నిర్వహిం చారు. బ్రహ్మశ్రీ డా మాడుగుల నాగఫణి శర్మ తన ప్రవచ నంతో భక్తుల్లో భక్తి భావాన్ని వెల్లువెతించరు. వేద



పండి తులు భక్తుల చేత స్వయంగా వేంకటేశ్వర స్వామికి మహాభిషేకం అన్నవరం శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతం చేయించారు. ఈ కోటి దీపోత్సవ మహా కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాజ్యసభ సభ్యులు డాక్టర్ లక్ష్మణ్ హాజరై స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

ఖైరతాబాద్ ప్రజలకు సేవ చేయడానికి జీవితాన్ని అంకితం చేస్తా



● ఎమ్మెల్యే అభ్యర్థి దానం నాగేందర్

నవతెలంగాణ-బంజారాహిల్స్.

బీజేఆర్ అంటే అభిమానం ఆయన శిష్యులుగా రాజకీయ వారసత్వాన్ని తీసుకొని ఖైరతాబాద్ బిడ్డగా ఇక్కడే పుట్టి పెరిగిన మీ కుటుంబ సభ్యునిగా మీకు సేవ చేసే అవకాశం కోసం పీజేఆర్ల ముందడుగు వేస్తుంటే అవతలి వారు అవమానించే వ్యాఖ్యలు చేయడం తగదని ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ విమర్శకులను ఉద్దేశించి వ్యాఖ్యానించారు. బుధవారం డివిజన్ పరిధిలో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తను అభివృద్ధి వైపే నిలిచి నిస్వార్ధంగా ఖైరతాబాద్ ప్రజలకు సేవ చేయ డానికి జీవితాన్ని అంకితం చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఖైరతాబాద్ డివిజన్ పార్టీ నాయ కులు పాల్గొని మా పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థికి అసలు పోటీ లేదనీ ప్రతిపక్షాలకు డిపా జిట్లు దక్కవని తెలిపారు. అభివృద్ధిని నమ్మే పార్టీ మారి బీజేపీ నుండి బీఆర్ఎస్ లోకి వచ్చానని, బీజేపీ, కాంగ్రెస్ కాంగ్రెస్ మాయ మాటలు నమ్మి గడిచిన 50 సంవత్సరాలు పరిపాలన వారికే అందజేశాం. 10 సంవత్సరాల పరిపాలనలో దేశంలోనే రాష్ట్రాన్ని అగ్రగామిగా తీసుకు వెళుతున్న కేసిఆర్ పాలనను అభివృద్ధిని తెలంగాణ రాష్ట్ర శాంతి భద్రతలను విఘాతం కలిగించడానికి చేస్తున్న కుట్ర ప్రజలందరూ ఈ విషయాన్ని గమనించి కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు. జూబ్లీహిల్స్ కార్పొరేటర్ వెల్దండ వెంకటేష్ ఖైరతాబాద్ ఎమ్మెల్యే అభ్యర్థి దానం నాగేందర్‌కు మద్దతుగా ప్రచారం నిర్వహించారు. సోమాజిగూడ కార్పొరేటర్ వనం సంగీత శ్రీనివాస్ యాదవ్,ఉద్యమ నాయకుడు మన్నె గోవర్ధన్ రెడ్డి ఖైరతాబాద్ ఎమ్మెల్యే అభ్యర్థి దానం నాగేందర్‌కు మద్దతుగా ఉద్యమ నాయకులతో కలిసి ఇంటింటి ప్రచారంలో భాగంగా ప్రజలకు బి ఆర్ ఎస్ పార్టీ మేనిఫెస్టోను వివరిస్తూ అభివృద్ధిని ఆకాంక్షించేవారెవ్వరు మరో పార్టీని మనసులో ఊహించుకోవద్దని తెలిపారు. కేవలం అభివృద్ధి ఒక్కటే కాదు భవిష్యత్తు తరాల జీవితాల గురించి ఆలోచించి ఓటు అనే ఆయుధాన్ని ఉపయోగించాలని రాబో యే రోజుల్లో సీఎం కేసీఆర్ పాలనలో దేశంలో అగ్రగామిగా ఉన్న రాష్ట్రాన్ని మరింత ముందుకు తీసుకువెళ్లే ప్రక్రియకు మద్దతు ఇవ్వాలని కోరారు.

విద్యారంగ సమస్యల పరిష్కారానికి కృషి

ఎస్టీయూ జిల్లా నూతన అధ్యక్ష, కార్యదర్శులు ఇఫ్తికారుద్దీన్, రామ సుబ్బారావు



నవతెలంగాణ- సిటీ బ్యూరో

విద్యా రంగంలో ఎన్నో సమస్యలు ఉన్నాయని, త్వరలోనే వాటిని పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామని ఎస్టీయూ హైదరాబాద్ జిల్లా నూతన అధ్యక్ష , కార్యదర్శులు ఇఫ్తికారుద్దీన్, పి.రామసుబ్బారావు తెలిపారు. బుధవారం ఎస్టీయూ భవనంలో హైదరాబాద్ జిల్లా కౌన్సిల్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు సదానందంగౌడ్ హాజరయ్యారు.ఈ సందర్భంగా నూతన కమిటీని మల్కాజగిరి జిల్లా అధ్యక్షులు వెంకటేష్ ఎన్నికల అధికారి సమక్షంలో ఎన్నుకున్నారు. హైద్రాబాద్ జిల్లాఅధ్యక్షులుగా ఇఫ్తికారుద్దీన్, పి.రామ సుబ్బారావు, ఆర్థిక కార్యదర్శిగా హబీబ్‌నీ, ఇతర కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు. అనంతరం జిల్లా నూతన అధ్యక్షులు ఇఫ్తికారుద్దీన్, ప్రధాన కార్యదర్శి రామ సుబ్బారావు మాట్లాడుతూ జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో పెండింగ్లో ఉన్న సమస్యలన్నీ పరిష్కరించడంతో పాటు, ఎంతోమంది ఉపాధ్యాయుల అపరిష్కృతంగా ఉన్న ఆర్థిక పరమైన బిల్లులు త్వరితగతిన విడుదలయ్యే విధంగా సహాయపడతామని తెలిపారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
కూకట్‌పల్లి - కుత్బుల్లాపూర్ - మల్కాజిగిరి
గురువారం | నవంబర్ 23, 2023 | www.navatelangana.com

అభివృద్ధిని అందరూ ఆశీర్వదించాలి : వివేకానంద్



నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

సూరారంలోని బీమా గార్డెన్స్ నందు బీఆర్ఎస్ సీనియర్ నాయకులు వారాల వినోద్ అధ్వర్యంలో జరిగిన కుత్బుల్లాపూర్ గార్మెంట్స్ అసోసియేషన్ వనభోజన కార్యక్రమంలో ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ హాజరయ్యారు. అనంతరం వివేకానంద్ మాట్లాడుతూ స్వరాష్ట్రం ఏర్పాటు తర్వాత కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని, రానున్న రోజుల్లో మరిన్ని సంక్షేమ కార్యక్రమాలు, అభివృద్ధి పనులు చేపడతామని తెలియజేశారు. అభివృద్ధిని కొనసాగించేందుకు నవంబరు 30న జరిగే ఎన్నికల్లో మూడవ నెంబర్ పై ఓటు వేసి భారీ మెజార్టీతో హ్యాట్రిక్ విజయాన్ని అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ జి.సురేష్ రెడ్డి, నాయకులు రాజ్ కుమార్ ముదిరాజ్, కుత్బుల్లాపూర్ గార్మెంట్స్ అసోసియేషన్ అధ్యక్షులు మునేశ్వరరావు, శ్రీనివాస్, ప్రసన్న కుమార్ పాల్గొన్నారు.

పివివి.సత్యనారాయణ జన్మదిన వేడుకలు



నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

ప్రముఖ సంఘ సేవకులు, రాష్ట్ర శెట్టిబలిజ సంఘం సలహాదారులు, మాజీ ఎన్జీవోస్ సంఘ నాయకులు, వనస్థలిపురం శెట్టిబలిజ సంఘం అధ్యక్షులు పివివి.సత్యనారాయణ జన్మదిన వేడుకలు మంగళవారం సాయంత్రం కుత్బుల్లాపూర్ నియోజక వర్గం గాజులరామరం డివిజన్ పరిధిలోని మల్లారెడ్డి నగర్‌లో శెట్టిబలిజ కులస్తుల, సన్నిహితుల మధ్య ఘనంగా జరుపుకున్నారు. ఈ మేరకు వై.ఎఫ్.సి.ఎ.జంట నగరాల అధ్యక్షులు దంపనబోయిన శ్రీనివాస్, పరిసర ప్రాంతాల శెట్టిబలిజ కులస్తులు, సన్నిహితులు, ఆయనను శాలువాతో సన్మానించి పుష్పగుచ్చం అందజేస్తూ కేక్ కట్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా పివివి.సత్యనారాయణ మాట్లాడుతూ తన జన్మదిన వేడుకలు ఇంతటి పండుగ వాతావరణంలో జరుపుకోవడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. శెట్టిబలిజ కుల సంఘ పటిష్టత కోసం తన వంతు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో శెట్టిబలిజ సంఘం నాయకులు, కే.ఎల్.బి. కుమార్, పిచ్చెట్టి దేవేందర్, చింతపల్లి ప్రసాద్, దొంగ శ్రీనివాస్, వేంద్ర లోకేష్, రాయుడు గణపతి, కుడిపూడి భాస్కర్, చిన్న తదితరులు పాల్గొన్నారు.

మూసాపేట్‌లో ప్రజా ఆశీర్వాద సభ



● మాధవరం కృష్ణారావు

నవతెలంగాణ-కూకట్‌పల్లి

కూకట్‌పల్లి నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మాధవ రం కృష్ణారావు, మాజీ కార్పొరేటర్ తూము శ్రావణ్ కుమార్‌తో కలిసి బుధవారం మూసాపేట్‌లో ప్రజా ఆశీర్వాద ర్యాలీలో పాల్గొన్నారు. మూసాపేట్‌లోని ఇందిరా గాంధీ విగ్రహం నుంచి మొదలైన ర్యాలీ జనతా నగర్, యాదవ బస్తీ, గూడ్ షెడ్ రోడ్ భరత్ నగర్, అవంతి నగర్‌తోట బబ్బుగూడ, ప్రాంతాల మీదుగా సాగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన ఈ పదేండ్ల కాలంలో హైదరాబాద్ మహానగరాన్ని శాంతిభద్రత లకు మారుపేరుగా మార్చిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్ దేనని అన్నారు. రాబోయే రోజుల్లో ఇదే అభివృద్ధి కొనసా గాలంటే తిరిగి మళ్లీ ముఖ్యమంత్రిగా కేసీఆర్ కారు గుర్తుపై ఓటు వేసి తనను అఖండ మెజారిటీతో గెలిపించాలని పిలుపునిచ్చారు.



మూసాపేటకు చెందిన బీజేపీ యువ నాయకులు హితేష్ సాగర్‌తో పాటు 50 మంది ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు.
నవతెలంగాణ-కూకట్‌పల్లి

బీజేపీ బీజేవైఎం ఉపాధ్యక్షుడు పృథ్వి రాజీనామా



నవతెలంగాణ-కూకట్‌పల్లి

కూకట్‌పల్లి బీఆర్ఎస్ అభ్యర్థి మాధవరం కృష్ణారావు, సతీష్ అరోరా అధ్వర్యంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మంత్రి కేటీఆర్ సమక్షంలో, బీజేవైఎం ఉపాధ్యక్షుడు పృథ్వి అతని అనుచరులు బీఆర్ఎస్ చేరారు. ఈ సందర్భంగా కేటీఆర్, వారికి గులాబీ కండువా కప్పి పార్టీలోకి స్వాగతించారు. బీజేపీలో ఉన్న వారికి పార్టీ టికెట్ ఇవ్వకుండా జనసేన పార్టీకి టికెట్ అమ్ముకుందనీ మెడ్చల్ జిల్లా ఉపాధ్యక్షుడు పృథ్వి అన్నారు. కూకట్‌పల్లిలో స్థానికంగా ఉంటూ మాధవరం కృష్ణారావు అన్ని విధాలుగా కూకట్ పల్లినీ అభివృద్ధి చేశారనీ, జరిగిన అభివృద్ధికి ఆకర్షితుడై బీఆర్ఎస్‌లో చెరుతున్నానని తెలిపారు.

దుండిగల్‌లో బీఆర్ఎస్ ఎన్నికల ప్రచారం



● ఎమ్మెల్యే కేపీ వివేకానంద్

నవతెలంగాణ-దుండిగల్

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ పరిధిలోని దుండిగల్ గ్రామంలో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో బుధవారం ఎమ్మెల్యే కె.పి వివేకానంద్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా మహిళలు తెలంగాణ బోనాలతో వివేకానందకి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వివేకానంద్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు అనంతరం హైదరాబాద్ నగరంతో పాటు శివారు ప్రాంతాలు వేగంగా విస్తరించాయన్నారు. అన్ని వర్గాల ప్రజల నివాసానికి ఆమోద్యయోగ్యమైన ప్రాంతంగా ఉండడంతో హైదరాబాదు నగరం నేడు శరవేగంగా విస్తరిస్తుందన్నారు. ఈ అభివృద్ధిని కొనసాగించేందుకు నవంబర్ 30న జరిగే ఎన్నికల్లో ఓటు వేసి భారీ మెజార్టీతో హ్యాట్రిక్ విజయాన్ని అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వార్డ్ కౌన్సిలర్లు, వార్డు అధ్యక్షులు, ప్రజా ప్రతినిధులు, స్థానిక నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

దుండిగల్: దుండిగల్ మున్సిపాలిటీ పరిధి 27వ వార్డులోని (దుండిగల్ తాండ -1, తాండ -2), వార్డు నెంబర్ 1, 28 లలోని చర్చి గాగిల్లాపూర్ సర్వే. నెంబర్ 214, చైతన్య కాలనీ, ఓల్డ్ గాగిల్లాపూర్, 2,3,4,5 వార్డులలోని దుండిగల్, నాగులూర్ లలో ఎమ్మెల్యే కేపీ వివేకానంద ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ మాట్లాడుతూ స్థానిక సంస్థల బలోపేతం ద్వారా వేగంగా అభివృద్ధి సాధించవచ్చు అని నమ్మి తాండాలను గ్రామపంచా యతీలుగా ఏర్పాటుచేసి, ప్రత్యేక నిధులతో మౌనిక వసతులు కల్పిస్తూ అభివృద్ధి చేసిన ప్రజా నాయకుడు సీఎం కేసీఆర్ అని అన్నారు. బీఆర్ఎస్ పార్టీని నవంబర్ 30న జరిగే ఎన్నికల్లో భారీ మెజార్టీతో అఖండ విజయం అందించాలని కోరారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు, వార్డు సభ్యులు, వార్డ్ అధ్యక్షులు, మాజీ సర్పంచ్ లు, ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



జగద్గిరిగుట్ట: స్వరాష్ట్రంలో చేనేతకు స్వర్ణ యుగాన్ని చేసిన మహానేత సీఎం కేసీఆర్ అని స్థానిక ఎమ్మెల్యే, కుత్బుల్లాపూర్ నియోజకవర్గం బీఆర్ఎస్ అభ్యర్థి, కె.పి. వివేకానంద్ అన్నారు. రంగారెడ్డి నగర్ డివిజన్ ఆదర్శనగర్ ఆడిటోరియంలో నిర్వహించిన పద్మశాలీల ఆత్మీయ సమ్మేళనానికి ఆయనతోపాటు కార్పొరేటర్లు బి.విజయ శేఖర్ గౌడ్, మంత్రి సత్యనారాయణలు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చేనేత వృత్తినే నమ్ముకొని జీవిస్తూ కష్టాలు పడుతున్న చేనేత కార్మికుల సమస్యలు, ఆత్మహత్యలకు చెలించి నూలు మీద 40శాతం సబ్సిడీ అందిస్తూ నేతన్నలకు నేనున్నానంటూ భరోసానిచ్చిన దార్శనిక నాయకుడు సీఎం కేసీఆర్ అన్నారు. ముచ్చటగా మూడవసారి కారు గుర్తుపై ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించి హ్యాట్రిక్ విజయాన్ని అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం నియోజకవర్గ అధ్యక్షులు బేతి గోపాల్, డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షులు ఏర్వ శంకరయ్య, మాజీ మున్సిపల్ వైస్ చైర్మెన్ కటకం జయరామ్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు రుద్ర అశోక్, కస్తూరి బాల్ రాజ్, జల్ద రాఘవులు, యరమాద హరి నారాయణపాల్గొన్నారు.



కాంగ్రెస్ పార్టీ బైక్ ర్యాలీలో పాల్గొన్న కొలన్



నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం ఎన్నికల ప్రచారంలో భాగంగా 131 డివిజన్ వెంకటేశ్వర నగర్ వద్ద పెద్ద ఎత్తున బైక్ ర్యాలీతో రోడ్ షో ను ప్రారంభించారు. ఇంద్రసింగ్ నగర్, వాణి నగర్, మహేంద్ర నగర్, సుదర్శన్ రెడ్డి నగర్, కె.ఎం.జి కాలనీ, ప్రతాప్ ఎస్టేట్స్ మాణిక్య నగర్ మీదుగా మార్గ మధ్యమంలో ప్రజలకు అభివాదం చేస్తూ ముందుకు కదులుతూ ద్వారకా నగర్, డి నగర్, గణేష్ నగర్, కల్పన సొసైటీ మీదగా చెరుకుపల్లి కాలనీ నుంచి అంబేద్కర్ నగర్ చౌరస్తా, శ్రీనివాస నగర్ మార్కెట్ రోడ్ గుండా సంజీవయ్య నగర్ మీదుగా బాలిరెడ్డి నగర్ చౌరస్తా నుంచి పద్మ నగర్ దగ్గర కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కొలన్ హన్మంత్ రెడ్డి, ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన 6 గ్యారెంటీలను గురించి ప్రజలకు వివరించారు. అనంతరం ఎన్టీఆర్ నగర్ మీదుగా పాపయ్య యాదవ్ నగర్, రాంరెడ్డి నగర్ తర్వాత సూర్య నగర్ వద్ద రోడ్ షో ముగిసింది. ఈ కార్యక్రమంలో యువ నాయకులు కె.పి.విశాల్ గౌడ్, ఐ.ఎన్.టి.యు.సి నాయకులు చింతల నాగరాజు, ఆనంద్ రావు, 131 డివిజన్ ఎస్సీ సెల్ అధ్యక్షులు బింగి లక్ష్మి నారాయణ, పాల్గొన్నారు.

కుత్బుల్లాపూర్: ఎన్నికల ప్రచారంలో భాగంగా 131 కుత్బుల్లాపూర్ డివిజన్‌లో రోడ్‌షోను కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కొలన్ హన్మంత్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు కె.పి. విశాల్‌గౌడ్ నిర్వహించారు. ఈ సందర్భంగా కొలన్ హన్మంత్ రెడ్డి మాట్లాడుతూ ప్రస్తుతమున్న దుష్ట పరిపాలన ప్రభుత్వాన్ని తరిమి కొట్టాలన్నారు. కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు కె.పి. విశాల్‌గౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీలను గడప గడపకు ప్రచారం చేయాలని కార్యకర్తలకు సూచించారు. కొలన్ హన్మంత్ రెడ్డిని అత్యధిక ఓట్ల మెజారిటీతో గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో విజయభాస్కర్, జాకీర్, జెస్సీపాల్, చింతల నాగరాజ్, రాధాకృష్ణ, సిద్ధయ్య, బంటు నరేష్ తదితరులు పాల్గొన్నారు.



జాతీయ సేవా విభాగం ఆధ్వర్యంలో...తొలిమెట్టు కార్యక్రమం



నవతెలంగాణ-నేరేడ్‌మెట్

జాతీయ సేవా విభాగం ఆధ్వర్యంలో బుధవారం మల్కాజిగిరి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో పిల్లల కోసం తొలిమెట్టు అనే కార్యక్రమం నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆ సేవా సంఘం వాలంటరీ లు ప్రాథమిక పాఠశాలకు వచ్చి విద్యార్థులకు అభ్యసంలో మెలకువలు నేర్పించారు.ఈ సందర్భం గా కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపల్ డాక్టర్ బండి రాజు మాట్లాడుతూ.., విద్యార్థులను భావి భారత పౌరులుగా తీర్చిదిద్దుటకు ప్రతి ఒక్కరూ తోడ్పాటు నందించాలని కోరారు. ఈ పిల్లల కోసం తొలిమెట్టు కార్యక్రమంలో జాతీయ సేవా విభాగము అధికారులు డాక్టర్ ఎస్ రమేష్, డాక్టర్ జి ఎన్ జగన్, జి. మల్లిక తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
కూకట్‌పల్లి - కుత్బుల్లాపూర్ - మల్కాజిగిరి
గురువారం | నవంబర్ 23, 2023 | www.navatelangana.com

కేసీఆర్ కుటుంబ పాలనే ఈ రాష్ట్రానికి పట్టిన శని



- తమిళనాడు రాష్ట్ర బీజేపీ అధ్యక్షులు అన్నామలై

నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

కేసీఆర్ కుటుంబ పాలనే ఈ రాష్ట్రానికి పట్టిన శని అని, బీజేపీకి ఓటు వేస్తే ధర్మాన్ని గెలిపించిన వారమవుతామని తమిళనాడు రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు అన్నామలై అన్నారు. ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా బుధవారం సాయంత్రం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం చింతల్ డివిజన్‌లోని తమిళబస్తీతోపాటు రంగారెడ్డి నగర్ డివిజన్‌లోని గాంధీనగర్, నందనగర్, మారుతి నగర్, విజయనగర్ కాలనీలో బీజేపీ అభ్యర్థి కూన శ్రీశైలంగౌడ్‌తో కలిసి" రోడ్ షో" నిర్వహించారు. బీజేపీ అభ్యర్థి కూన శ్రీశైలంగౌడ్‌ను కమలం గుర్తుపై ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని ఆయన ఓటర్లను వినూత్న రీతిలో అభ్యర్థించారు. ఈ సందర్భంగా ప్రజలను ఉద్దేశించి మాట్లాడు తూ దేశాన్ని రక్షించాలన్నా, సనాతన హిందూ ధర్మాన్ని కాపాడాలన్నా, అభివృద్ధి పథంలో దేశాన్ని నడిపించాలన్నా, బీజేపీతోనే సాధ్యమని అన్నారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు ప్రజలను మోసం చేయడంలో పట్టబద్రులని వారి మాయమాటలు నమ్మి మోసపోవద్దన్నారు. బీజేపీ అభ్యర్థి కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ బీఆర్ఎస్, కాంగ్రెస్ అభ్యర్థులు ఎన్ని ఓటు బ్యాంకు రాజకీయాలు చేసిన ఈసారి కుత్బుల్లాపూర్‌కోటపై కమలం జెండా ఎగరేస్తామని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షులు డాక్టర్.సింగిరెడ్డి మల్లారెడ్డి, ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి నందరం దివాకర్, కేకేఎం ట్రస్ట్ చైర్మెన్, బీజేపీ సీనియర్ నాయకులు కూన శ్రీనివాస్ గౌడ్, బీజేపీ అసెంబ్లీ కన్వీనర్ బుచ్చిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ గెలిచిన వెంటనే సమస్యలు పరిష్కారం



నవతెలంగాణ-దుండిగల్

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కొలన్ హన్మంత్ రెడ్డికి మద్దతుగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డి ప్రతిరోజు పాదయాత్రలో పాల్గొని బుధవారం పార్టీ కార్యాలయాలను ప్రారంభం చేస్తూ కార్యకర్తల్లో చైతన్యం నింపుతూ ముందుకు సాగుతున్నారు. బాలాజీ నగర్ కమిటీ సభ్యులు ఏర్పాటు చేసిన ఆత్మీయ సమావేశానికి మన నాయకులతోపాటు మన ఎమ్మెల్యే అభ్యర్థి కొలన్ హన్మంత్ రెడ్డి, కూతురు కొలన్ మేఘనా రెడ్డి హాజరయ్యారు. ఆ కాలనీ వాసులు అందరితో చర్చించి ఆ కాలనీలో ఉన్న సమస్యలను మన నాయకులు మేఘనా రెడ్డి సమస్యలు తెలుసుకున్నారు. ఆ కాలనీవాసులందరూ శ్రీనివాస్ రెడ్డికి ఇప్పటివరకు చేసిన మంచి పనులను బట్టి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంలో శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ఆ కాలనీలో ఇప్పుడున్న ప్రతి ఒక్క సమస్యను రాబోయే రోజుల్లో తీరుస్తానని తెలిపారు. కాలనీ వాసులు అందరూ హస్తం గుర్తుకు ఓటేయాలని తెలియచేశారు. ఆ తర్వాత శ్రీనివాస్ రెడ్డి సోదరుడు శ్రీనివాస్ కాలనీ పార్క్‌కి వెళ్లి అక్కడ ప్రజలతో చర్చించి వారి ప్రతి ఒక్క సమస్య గురించి తెలుసుకొని కాంగ్రెస్ పార్టీ గెలిచిన తర్వాత వాటిని పరిష్కరిస్తానని మాటిచ్చారు. ఈ కార్యక్రమంలో భాగంగా జూలకంటి లక్ష్మారెడ్డి, విద్యాసాగర్ రెడ్డి, దాసరి మహేష్, ఇంద్ర, మధుసూదన్ రెడ్డి, శ్రీశైలం యాదవ్, క్రాంతి తదితరులు పాల్గొన్నారు.



కుత్బుల్లాపూర్ నియోజకవర్గం బాచుపల్లిలోని వివిధ కాలనీల్లో బుధవారం విస్తృతంగా ఎన్నికల ప్రచారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కొలన్ హన్మంత్ రెడ్డి సతీమణి కొలన్ నీరజ హన్మంత్ రెడ్డి నిర్వహించారు.
నవతెలంగాణ-దుండిగల్

మర్రి గెలుపును ఎవరూ ఆపలేరు



- ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు
- ఎంబీసీ చైర్మెన్ నందికంటి

నవతెలంగాణ-మల్కాజిగిరి

మల్కాజిగిరి నియోజకవర్గంలో బీఆర్ఎస్ అభ్యర్థి మర్రి రాజశేఖర్ రెడ్డి గెలుపును ఎవరు ఆపలేరు అని ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు అన్నారు. బుధవారం మల్కాజగిరి నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మర్రి సరికొండ నరసింహా రెడ్డి ఫంక్షన్ హాల్ 140 మల్కాజిగిరి డివిజన్ స్థాయి బూత్ స్థాయి విస్తృతస్థాయి సమావేశానికి ఎన్నికల ఇన్‌చార్జీ శంభీపూర్ రాజు కార్పోరేషన్ చైర్మెన్ నందికంటి శ్రీధర్‌తో కలసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మర్రి మాట్లాడుతూ రానున్న ఎన్నికలలో ప్రతి ఒక ఓటరు ఓటు వినియోగించుకునే విధంగా కలసి మన పార్టీ చేసిన అభివృద్ధి కార్యక్రమాలను వివరిస్తూ కారు గుర్తుకి ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చెయ్యాలన్నారు. ఈ కార్యక్రమంలో పంజ శ్రీకాంత్ యాదవ్, శ్రీనివాస్ గౌడ్, కేషెట్టి రాములు పాల్గొన్నారు.

మల్కాజిగిరి: మల్కాజిగిరిలో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మర్రి రాజశేఖర్ రెడ్డి గెలుపు ఖాయమని గౌతమ్ నగర్ డివిజన్ కార్పొరేటర్ మేకల సునీత రాము యాదవ్ అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం గౌతమ్ నగర్ డివిజన్ పరిధిలోని పలు ప్రాంతాలలో ఆమె మర్రి రాజశేఖర్ రెడ్డికి మద్దతుగా ప్రచారం నిర్వహించారు. కారు గుర్తుకు ఓటు వేసి మర్రి రాజశేఖర్ రెడ్డి గెలిపించాలని కోరారు.



మల్కాజిగిరి: ఎన్నికల ప్రచారంలో భాగంగా మల్కాజిగిరిలో బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ పర్యటించనున్నరని మల్కాజిగిరి అభ్యర్థి మర్రి రాజశేఖర్ రెడ్డి బుధవారం తెలిపారు. తన తరుపున ప్రచారం చేపడుతు న్నారు. సాయంత్రం ఏడు గంటల నుంచి కేటీఆర్ పర్యటన ప్రారంభమవుతుంది. అందుకుగాను స్థానిక క్యాడర్ పగడ్బందీ ఏర్పాట్లతో సిద్ధమయ్యాయి. రోడ్ షో నిర్వహించే ప్రధాన కూడళ్ల వద్ద ప్రచారానికి ప్రత్యేక ఏర్పాట్లు చేసుకున్నామన్నారు. ఇప్పటికే మౌలాలి, మల్కాజిగిరి, ఆనంద్ బాగ్, నేరేడ్‌మేట్, అల్వాల్ డివిజన్‌లో చేయనున్నట్లు బీఆర్ఎస్ పార్టీ మల్కాజిగిరి నియోజకవర్గ అభ్యర్థి మర్రి ప్రకటనలో తెలిపారు.



నేరేడ్‌మెట్: రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్ర మాలను గుర్తించి ప్రతి ఒక్కరూ కారు గుర్తుపై ఓటు వేసి బీఆర్ఎస్ ను గెలిపించాలని ఎంబీసీ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మెన్ నందికంటి శ్రీధర్ కోరారు. బుధవారం ఆయన 134 ఆల్వాల్ డివిజన్ కార్పొరేటర్ చింతల శాంతి శ్రీనివాస్ రెడ్డి తో కలిసి డివిజన్ పరిధిలోని లోతుకుంట, వెంకట్రావు పేట తదితర ప్రాంతాల్లో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మల్కాజిగిరి నియోజకవర్గం అభివృద్ధికి ఈ ఎన్నికల్లో ఓటర్లు కారు గుర్తుకు ఓటు వేసి, బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మర్రి రాజశేఖర్ రెడ్డిని అత్యధిక మెజారిటీ తో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



మల్కాజిగిరి : బీఆర్ఎస్ కార్యకర్త బూతు స్థాయి నుండి సైనికుల వలె పనిచేయాలని, అదే సందర్భంలో సమిష్టిగా కృషి చేయాలని మల్కాజిగిరి బీఆర్ఎస్ అభ్యర్థి మరి రాజశేఖర్ రెడ్డి అన్నారు. బుధవారం గౌతమ్ నగర్ డివిజన్ పరిధిలోని లక్ష్మీ సాయి గార్డెన్‌లో స్థానిక కార్పొరేటర్ మేకల సునీత రాము యాదవ్ ఆధ్వర్యంలో మధ్యాహ్నం గౌతమ్ నగర్ డివిజన్ బూతు స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కల్వకుంట్ల వంశీ, మల్కాజిగిరి అభ్యర్థి మర్రి, బీఆర్ఎస్ పార్టీ ఎన్నికల ఇన్‌చార్జ్ జితేందర్ రెడ్డిలు హాజరయ్యారు. ఈ సందర్భంగా మర్రిమాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ గెలుపుకు ప్రతి ఒక్కరూ సమిష్టిగా కృషి చేయాలని కోరారు.



నేరేడ్‌మెట్: మల్కాజిగిరిని మరింత అభివృద్ధి చేస్తా..బీఆర్ఎస్‌కు మరొక్క ఛాన్స్ ఇవ్వండి ప్లీజ్... అని బీఆర్ఎస్ మల్కాజిగిరి అసెంబ్లీ నియోజకవర్గం అభ్యర్థి మర్రి రాజశేఖర్ రెడ్డి కోరారు. బుధవారం 138వ డివిజన్ పరిదిలో శంకరయ్య కాలనీ, ద్వార కామాయి, ఆర్టీసీ కాలనీ, సఫినగర్, భరత్ నగర్, న్యూ వెంకటేశ్వర కాలనీ వాసులతో ఆయన సమావేశమయ్యారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ అభివృద్ధి, సంక్షేమ పథకాలతో రాష్ట్ర ముఖ్య మంత్రి కేసీఅర్ నాయక త్వంలో రాష్ట్రం దేశానికి ఆదర్శంగా నిలిచిందన్నారు.భవిష్యత్‌లో మరింత అభివృద్ధి కార్యక్రమాలు , సంక్షేమ పథకాలు చేయడానికి కారు గుర్తుకు ఓటు వేసి బీఆర్ఎస్ ను గెలిపించా లని కోరారు.కేసీఅర్ ను మూడోసారి ముఖ్యమంత్రిగా చేసుకుంటేనే ఇది సాధ్యమన్నారు. తనను గెలిపిస్తే మల్కాజిగిరిని అభివృద్ధి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు అమీనుద్దీన్, నేతలు భాగ్యానంద్, సత్యనారా యణ తదితరులు పాల్గొన్నారు.



నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మేడ్చల్-ఉప్పల్
గురువారం | నవంబర్ 23, 2023 | www.navatelangana.com

క్రైస్తవుల అభ్యున్నతికి నిరంతరం కృషి చేస్తాం



▸ **కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి అంజన్‌కుమార్ యాదవ్**

నవతెలంగాణ-ముషీరాబాద్

ముషీరాబాద్ నియోజకవర్గంలో క్రైస్తవులు అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తామని ముషీరాబాద్ కాంగ్రెస్ అభ్యర్థి అంజన్‌కుమార్ యాదవ్ తెలిపారు. నియోజకవర్గంలోని గోల్కొండ క్రాస్ రోడ్‌లోని ఎంబీ చర్చిలో చర్చి ఫాదర్స్‌తో అంజన్ కుమార్ యాదవ్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా క్రైస్తవులు కాంగ్రెస్‌కు మద్దతు ఇస్తున్నట్లు తెలిపారు. అనంతరం అంజన్ కుమార్ యాదవ్, ఎంబీ చర్చి అధ్యక్షుడు కెనడి మాట్లాడుతూ.. క్రైస్తవులు 10 ఏండ్ల క్రితం కొన్ని కారణాల రీత్యా ఇతర పార్టీలకు మద్దతు ఇచ్చిన్నట్లు తెలిపారు. క్రైస్తవులపై జరుగుతున్న దాడుల నేపథ్యంలో సెక్యులర్ పార్టీ కాంగ్రెస్‌కు మద్దతు ఇస్తున్నట్లు ప్రకటించడం హర్షణీయమన్నారు. కాంగ్రెస్ పార్టీ క్రైస్తవుల అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తుందన్నారు.

పారదర్శకంగా ఎన్నికలు నిర్వహిస్తాం



▸ **మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా ఎన్నికల అధికారి గౌతమ్**

నవతెలంగాణ-సిటీబ్యూరో

జిల్లాలో ఎన్నికల నిర్వహణకు ఎలాంటి అనుమానాలకు తావు లేకుండా పూర్తి పారదర్శ కంగా చేపడుతున్నట్టు మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ గౌతమ్ ఎన్నిక ల అధికారులకు తెలిపారు. బుధవారం ఢిల్లీ నుంచి సీనియర్ డిప్యూటీ ఎలక్షన్ కమిషనర్ నితీష్ వ్యాస్ ఎన్నికల ఏర్పాట్లపై జిల్లా ఎన్నికల అధికారులతో నిర్వహించిన వీడియో సమావేశ ంలో కలెక్టర్ గౌతమ్, అదనపు కలెక్టర్ విజయేం దర్‌రెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారిణి హరిప్రియ కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి పాల్గొన్నారు. అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ నిర్వ హణ, ఓటరు గుర్తింపు కార్డుల పంపిణీ, ఓటరు సమాచార స్లిప్పుల పంపిణీ, బ్యాలెట్ పత్రాల ముద్రణ, ఈవీఎం యంత్రాల కమిషనింగ్, ఇంటి నుంచి ఓటు సేకరణ, పోలింగ్ సిబ్బంది శిక్షణ, రిసెప్షన్, డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల ఏర్పా టు, తదితర అంశాలపై సీనియర్ డిప్యూటీ ఎలక్షన్ కమిషనర్ నితీష్ వ్యాస్ జిల్లా కలెక్టర్‌ల కు పలు సూచనలు చేశారు. జిల్లాలో ఎన్నికల ను ప్రశాంత వాతావరణంలో సజావుగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని కలెక్టర్ తెలిపారు. కొత్త ఓటర్లకు గుర్తింపు కార్డుల పంపిణీ ప్రక్రియ వేగవంతం చేశామని, ఓటింగ్ వివరాలతో కూడిన స్లిప్పుల ను సైతం ఇప్పటికే జిల్లాలోని ఐదు నియోజక వర్గాల పరిధిలో సగటున 80 శాతం పంపిణీ పూర్తి చేశామని వివరించారు. ఓటరు ఫోటో గుర్తింపు కార్డులు (ఎపిక్) లను పోస్టల్ శాఖ ద్వారా నేరుగా ఓటర్లకు అందించే విధంగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. పోలింగ్ నిర్వహణ కోసం ఈవీఎం బ్యాలెట్, పోస్టల్ బ్యాలెట్, టెండర్ బ్యాలెట్ పేపర్ల ముద్రణ పూర్తయ్యిందని, కమిషనింగ్ ప్రక్రియ నిర్వహిం చేందుకు వీలుగా ఈసీఐఎల్ ఇంజినీర్ల బృందా ం జిల్లాకు చేరుకున్నాయని తెలిపారు. 80 ఏండ్లు పైబడిన వద్ధులు, 40 శాతానికి పైగా వైకల్యం గల వికలాంగులు కలుపుకుని మొత్తం 1,070 మంది ఓట్ ఫ్రమ్ హోమ్ సౌకర్యాన్ని వినియోగించుకునేందుకు అర్హులుగా గుర్తించామని, వారి ఇండ్ల వద్దకే వెళ్లి వారి ఓటును స్వీకరించేందుకు వీలుగా ప్రత్యేక పోలింగ్ బృందాలను ఏర్పాటు చేశామని తెలిపారు. ఈ బృందాలు ఓట్ ఫ్రమ్ హోమ్ ప్రక్రియ చేపట్టేలా ప్రణాళికలు రూపొందించా మని, ఈసీ నిబంధనలకు అనుగుణంగా పూర్తి గోప్యత పాటిస్తూ ఓటు సేకరణ జరిపేలా గట్టి చర్యలు తీసుకున్నామని కలెక్టర్ తెలిపారు. ప్రిసైడింగ్, సహాయ ప్రిసైడింగ్ అధికారులకు ఇప్పటికే రెండు విడతలుగా శిక్షణా తరగతులు ఏర్పాటు చేసి పోలింగ్ విధులపై పూర్తి అవగా హన కల్పించామన్నారు. శిక్షణా కేంద్రాల వద్దే ఫెసిలిటేషన్ సెంటర్లను నెలకొల్పి పోలింగ్ విధుల్లో నియమించబడిన సిబ్బంది పోస్టల్ బ్యాలెట్ సదుపాయాన్ని వినియోగిం చుకునేలా చర్యలు తీసుకున్నామని తెలిపారు. పోలీసులు సహా ఇతర ఎన్నికల విధుల్లో నియమించబడిన సిబ్బంది కోసం రిటర్నింగ్ అధికారుల కార్యాల యాల్లో పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కును వినియోగించు కునేలా ఏర్పాట్లు చేశామని తెలిపారు. ఎన్నికల నియమావళి ఉల్లంఘనల అంశాలను ఈసీ దృష్టికి తెచ్చేందుకు వీలుగా అందుబాటులోకి తెచ్చిన సీ-విజిల్ యాప్ గురించి విస్తృత ప్రచారం నిర్వహిస్తూ, ఆ యాప్‌ను డౌన్ లోడ్ చేసుకోవాల్సిందిగా ప్రజల కు అవగాహన కల్పించామని తెలిపారు. జిల్లా స్థాయిలోనూ కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి ఫిర్యాదుల ను పరిష్కరిస్తున్నామని తెలిపారు. సువిధ పోర్టల్ ద్వారా ఎన్నికల ప్రచార సభలు, సమావేశాలు తదితర వాటి కోసం వచ్చే దరఖాస్తులను వెంటనే పరిశీలిస్తూ గడువులో పు అనుమతులు జారీ చేస్తున్నామని తెలిపారు. పోలింగ్ నిర్వహణ కోసం రిసీవింగ్, డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలను నెలకొల్పి పక్కాగా ఏర్పాట్లు చేశామని తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా ఎన్నికల నోడల్ అధికారులు కష్టారెడ్డి, దేవసహాయం, విజయకుమారి, ఖాసీం, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్‌కు ఓటేసి గెలిపించండి



▸ **మేడ్చల్ ఎమ్మెల్యే అభ్యర్థి తోటకూర వజ్రేష్ యాదవ్**

నవతెలంగాణ-కీసర

తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి గెలిపించాలని మేడ్చల్ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి తోటకూర వజ్రేష్ యాదవ్, మేడ్చల్ మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్‌రెడ్డి, రాష్ట్ర నాయకులు నక్క ప్రభాకర్ గౌడ్‌లు అన్నారు. కీసర మండలంలోని కీసర, అంకిరెడ్డిపల్లి, వన్నిగూడ, బోగారం, కరీంగూడ, చీర్యాల, గోధుమకుంట, తిమ్మాయిపల్లి, యాద్గార్‌పల్లి గ్రామాల్లో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో జిల్లా పరిషత్ చైర్మెన్ మలిపెద్ది శరత్ చంద్రారెడ్డితో కలిసి వారు మాట్లాడుతూ సోనియా గాంధీ తెలంగాణను ఇచ్చిందన్నారు. రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రతి ఆడబిడ్డకు నెలకు రూ.2500, రూ.500 గ్యాస్ సిలిండర్, కౌలు రైతులకు ఏటా రూ. 15వేలు అందజేస్తామని చెప్పారు. సోనియాగాంధీ ప్రవేశపెట్టిన 6 గ్యారెంటీ పథకాలను ప్రజలకు ఎంతో ఉపయోగపడనున్నాయని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంతోనే పేద వర్గాల అభివృద్ధి చెందుతారని చెప్పారు. కేసీఆర్ మాటలను ప్రజలు నమ్మే పరిస్థితుల్లో లేరని తెలిపారు. నిరుద్యోగులకు ఉద్యోగ కల్పన కోసం ఏటా 2 లక్షల ఉద్యోగాలను కల్పిస్తామని చెప్పారు. ఆడపిల్ల పెండ్లికి లక్ష రూపాయలతో పాటు తులం బంగారాన్ని ప్రభుత్వం అందిస్తుందన్నారు. ఈ నెల 30న జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో హస్తం గుర్తుపై ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. కార్యక్రమంలో మేడ్చల్ బీ బ్లాక్ అధ్యక్షుడు వేముల మహేష్ గౌడ్, కీసర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొల కృష్ణ యాదవ్, వర్కింగ్ ప్రెసిడెంట్ రామిడి విజయ్‌రెడ్డి, కీసర వైస్ ఎంపీపీ జలాల్‌పురం సత్తిరెడ్డి, తటకం వెంకటేష్, కీసర మండల కాంగ్రెస్ యూత్ అధ్యక్షుడు కందాడి శివరాంరెడ్డి, గోధుమకుంట ఎంపీటీసీ మంచాల కిరణ్ జ్యోతి ప్రవీణ్, కీసర గ్రామ శాఖ అధ్యక్షుడు జూపల్లి రవీందర్, హరిప్రసాద్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.




అక్బరుద్దీన్ ఒవైసీపై కేసు నమోదు

నవతెలంగాణ-సిటీబ్యూరో

చంద్రాయణగుట్ట ఎంఐఎం ఎమ్మెల్యే అక్బరుద్దీన్ ఒవైసీపై సంతోష్ నగర్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదయ్యింది. ఇన్‌స్పెక్టర్ శివచంద్రపై అక్బరుద్దీన్ అభ్యంతరకర వ్యాఖ్యలు చేయడంతో పోలీసులు కేసు నమోదు చేశారు. ఇన్‌స్పెక్టర్ విధులకు ఆటంకం కలిగించడం, వ్యక్తిగతంగా దూషించడంతో పలు సెక్షన్ల కింద అక్బరుద్దీన్ ఒవైసీపై కేసు నమోదు చేశారు. బుధవారం సీఐ శివచంద్ర అక్బరుద్దీన్ ఒవైసీపై ఫిర్యాదు చేయడంతో పోలీసులు కేసు నమోదు చేశారు. సభ బందోబస్తు కోసం సీఐ వెళ్లారు. సభ సమయం మించిపోవడంతో రాత్రి 10 గంటల వరకు అనుమతి ఉందన్న విషయాన్ని అక్బరుద్దీన్ ఒవైసీకి చెప్పేందుకు ప్రయత్నించారు. సీఐని చూసిన అక్బరుద్దీన్ ఒవైసీ ఆగ్రహంతో ఊగిపోయారు. అక్కడి నుంచి సీఐని వెళ్లిపోవాలంటూ అభ్యంతరకరమైన వ్యాఖ్యలు చేశారు.

ఓటు వేసిన నగర సీపీ సందీప్ శాండిల్య

నవతెలంగాణ-సిటీబ్యూరో



నగర సీపీ సందీప్ శాండిల్య తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఎన్నికల విధుల్లో ఉండే అధికారులకు ఎన్నికల కమిషన్ అందించిన పోస్టల్ బ్యాలెట్‌ను సీపీ ఉపయో గించుకున్నారు. అంబర్‌పేట్‌లోని సీపీఎల్ మైదానంలో సందీప్ శాండిల్య ఓటు వేశారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ తాను ఓటేశాన ని, నవంబర్ 30న అర్హులందరూ తమ ఓటు హక్కును వినియోగించుకో వాలని పిలుపునిచ్చారు.

విద్యార్థులు విద్య, నైపుణ్యాలను పెంపొందించుకోవాలి



నవతెలంగాణ-సిటీబ్యూరో

విద్యార్థులు లక్ష్యాన్ని చేరుకోవాలంటే విద్య, నైపుణ్యాలను పెంపొందించుకోవాలని అంజూస్ అకాడమీ డైరెక్టర్ ఎనుపోతుల ఆంజనేయులు అన్నారు. ఘట్‌కేసర్ మండలంలోని కొర్రెముల పరిధిలో ఉన్న సిద్దార్థ ఇంజినీరింగ్ కళాశాలలో బుధవారం అంజూస్ అకాడమీ ఆధ్వర్యంలో "కెరీర్ గైడెన్స్" అనే కార్యక్రమాన్ని నిర్వహించి బీటెక్ విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆంజనేయులు హాజరై మాట్లాడారు. విద్యార్థులు ఉన్నత స్థానాలకు చేరుకోవాలంటే నాణ్యమైన విద్యతోపాటు నైపుణ్యాలను పెంపొందించు కోవాలన్నారు. బీటెక్ చదువుతున్న విద్యార్థులకు ఎలాంటి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు ఉన్నాయి, వాటిని సాధించేందుకు ఎలా కృషి చేయాలి, కెరియర్‌ను ఎలా ఉన్నతంగా తీర్చిదిద్దుకోవాలనే అంశాలపై వివరించారు. అంజూస్ అకాడమీ సీనియర్ ఫ్యాకల్టీ పథ్వి, సీనియర్ ఫ్యాకల్టీ, మోటివేషనల్ స్పీకర్ వెంకటేష్ మాట్లాడుతూ విద్యార్థులు సమస్యలను అధిగమించి క్రమశిక్షణ, సంకల్పంతో అనుకున్న లక్ష్యాలను సాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



బీఆర్ఎస్‌కు మాజీ సర్పంచ్ నాగేష్ యాదవ్, కౌన్సిలర్ లక్ష్మీ రాజీనామా



నవతెలంగాణ-శామీర్‌పేట

తూంకుంట మాజీ సర్పంచ్ ఎద్దు నాగేష్ యాదవ్, 7వ వార్డు కౌన్సిలర్ లక్ష్మీ బీఆర్ఎస్ పార్టీకి బుధవారం రాజీనామా చేశారు. మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్‌రెడ్డి, నక్క ప్రభాకర్ గౌడ్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి మలిపెద్ది సుధీర్ రెడ్డి కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ నియోజకవర్గ ఏ బ్లాక్ అధ్యక్షుడు వేణుగోపాల్ రెడ్డి, స్థానిక కౌన్సిలర్లు మధుసూదన్ రెడ్డి, పూజ భరత్ సింగ్, మున్సిపల్ నాయకులు మొగుళ్ల శ్రీనివాస్ రెడ్డి, నేమూరి విష్ణు గౌడ్, ఎద్దు శ్రీనివాస్ యాదవ్, టి.ఆర్. రవి గౌడ్, రాంచందర్ యాదవ్, తదితరులున్నారు.

కాదేవి ఇండస్ట్రీస్ చైర్మెన్ కన్నుమూత



నవతెలంగాణ-కాప్రా

కుషాయిగూడ పారిశ్రామిక వాడలో వేలాది కుటుంబాలకు ఉపాధి కల్పించిన కాదేవి ఇండస్ట్రీస్ చైర్మెన్ ఎం.బి.ఎస్ పురుషోత్తం(92) మంగళవారం రాత్రి స్వర్గస్థులయ్యారు. ఆయన ఎం.వి.ఎస్.ఆర్ ఇంజనీరింగ్ కాలేజీ బోర్డు సభ్యుడుగా పని చేశారు. పార్థివదేహాన్ని సందర్శకుల కోసం విక్రమ్ పురి కార్ఖానాలోని ఆయన నివాసంలో ఉంచారు. ఆయన పార్థివ దేహానికి పలువురు నివాళులర్పించి, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయనకు కుమారుడు ఎం.ఎస్.ప్రభాకర్, కూతురు సుబ్బలక్ష్మి ఉన్నారు. బుధవారం మధ్యాహ్నం బన్సీలాల్‌పేట్‌లోని శ్మశాన వాటికలో ఆయన అంత్యక్రియలు జరిగాయి.

ప్రభుత్వ భూముల్లో అక్రమ నిర్మాణాలు చేపడితే కఠిన చర్యలు : తహశీల్దార్ కృష్ణ



నవతెలంగాణ-ఘట్కేసర్

ప్రభుత్వ భూములను కబ్జా చేసి అక్రమంగా నిర్మాణాలు చేపడితే కఠిన చర్యలు తప్పవని ఘట్కేసర్ తహశీల్దార్ కృష్ణ హెచ్చరించారు. ఘట్కేసర్ మండలంలోని అంకుషాపూర్ గ్రామంలో సర్వే నెంబర్ 193లో కొంతమంది గుర్తు తెలియని వ్యక్తులు ప్రభుత్వ భూమిలో అక్రమంగా ఎలాంటి అనుమతులు లేకుండా రాత్రికి రాత్రే నిర్మాణాలు చేపట్టారు. విషయం తెలుసుకున్న తహశీల్దార్ కృష్ణ సిబ్బందితో కలిసి అక్రమ నిర్మాణాలను కూల్చివేశారు.

తెలంగాణ ఉద్యమకారుడు కార్మిక విభాగం మాజీ అధ్యక్షుడు బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా



నవతెలంగాణ-ఘట్కేసర్

తెలంగాణ ఉద్యమకారుడు, ఉమ్మడి మండల బీఆర్ఎస్ కార్మిక విభాగం మాజీ అధ్యక్షులు వూటుకూరి అశోక్ గౌడ్ ఆ పార్టీకి బుధవారం రాజీనామా చేశారు. ఈ సందర్భంగా ఘటకేసర్ పట్టణంలోని ప్రెస్‌క్లబ్‌లో ఆయన మాట్లాడుతూ.. టీఆర్ఎస్ ఆవిర్భావం నుంచి పార్టీలో కొనసాగుతున్నానని తెలిపారు. స్వరాష్ట్రంలో కేసీఆర్ ముఖ్యమంత్రిగా కొనసాగుతున్నా ఉద్యమ ఆకాంక్షలకు వ్యతిరేఖంగా కేసీఆర్ కుటుంబం పాలన సాగిస్తున్నారని విమర్శించారు. తెలంగాణ ఉద్యమాన్ని వ్యతిరేకించిన వ్యక్తులు ఇప్పుడు బీఆర్ఎస్‌లో చేరి అందలమెక్కారని, పేగులు తెగేలా కొట్లాడి ఉద్యమించిన తన లాంటి వారిని సీఎం విస్మరించారని ఆవేదన వ్యక్తం చేశారు. నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇవ్వకపోవడం, మిగులు బడ్జెట్ రాష్ట్రాన్ని అప్పుల రాష్ట్రంగా మార్చడం, కేసీఆర్ కుటుంబం అవినీతిని సహించలేకనే రాజీనామా చేసినట్లు అశోక్ గౌడ్ తెలిపారు.

కాంగ్రెస్ పార్టీలో చేరిన రాజేష్ నాయక్



నవతెలంగాణ-శామీర్‌పేట

మూడుచింతలపల్లి మండలం లింగాపూర్ తండా బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు దానవత్ రాజేష్ నాయక్ బుధవారం బీఆర్ఎస్‌కు రాజీనామా చేసి కాంగ్రెస్‌లో చేరారు. వారికి నక్క ప్రభాకర్ గౌడ్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో నియోజకవర్గ ఎస్టీసెల్ ఏ బ్లాక్ అధ్యక్షులు రవీందర్ నాయక్, ముడుచింతలపల్లి మండల ఎస్టీసెల్ అధ్యక్షులు నరేష్ నాయక్, ధీరవత్ రాజు నాయక్ , కేతావత్ శ్రీకాంత్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

బండారి లక్ష్మారెడ్డి గెలుపునకు జోరుగా ప్రచారం

- కార్పొరేటర్ల ఆధ్వర్యంలో ఇంటింటికీ బీఆర్ఎస్ మ్యానిఫెస్టో
- కాలనీల్లో చేసిన అభివృద్ధి పనులపై ప్రజలకు వివరణ



నవతెలంగాణ-కాప్రా

బీఆర్ఎస్ ఉప్పల్ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డిని గెలిపించాలని కార్పొరేటర్ జెర్రిపోతుల ప్రభుదాస్ అన్నారు. బుధవారం మీర్‌పేట్ హెచ్ బీ డివిజన్ పరిధిలోని ఇంద్రానగర్ ఫేజ్-1 కాలనీలో గడప గడపకూ మాజీ కార్పొరేటర్ గుండారపు శ్రీనివాస్‌రెడ్డితో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలను వివరించారు. కేసీఆర్ మరోసారి అధికారంలోకి వస్తే రూ.400లకే గ్యాస్ సిలిండర్, సౌభాగ్యలక్ష్మి పథకం కింద అర్హులైన మహిళలకు నెలకు రూ.3వేలు, ప్రతి ఇంటికీ రూ.15 లక్షల ఆరోగ్య బీమా అమలు చేస్తారని పేర్కొన్నారు. అభివృద్ధి, సంక్షేమ పథకాలే బండారి గెలుపునకు వజ్రాయుధాలని తెలిపారు. అనంతరం కాలనీ అసోసియేషన్ సభ్యులు బండారి లక్ష్మారెడ్డికి మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలనీ నాయకులు దుర్గారెడ్డి, శశిరాజు, జంపాల్ రెడ్డి, నవీన్ గౌడ్, రమేష్, కిషోర్, గణేశ్, సంతోష్, కుమార్, మహేష్, వంశీ, భరత్, సందీప్, కిట్టు, డివిజన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

భరత్ నగర్‌లో కార్పొరేటర్ బొంతు శ్రీదేవి ఆధ్వర్యంలో..



బీఆర్ఎస్ ఉప్పల్ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి గెలుపు కోసం చర్లపల్లి కార్పొరేటర్ బొంతు శ్రీదేవియాదవ్ భరత్ నగర్‌లో ఇంటింటికీ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ మ్యానిఫెస్టో, కేసీఆర్ చేసిన అభివృద్ధిని ప్రజలకు వివరిస్తూ కారు గుర్తుపై ఓటు వేయాలని కోరారు. కార్యక్రమంలోనాయకులు, కార్యకర్తలు, బూత్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

మల్లాపూర్ డివిజన్‌లో పన్నాల దేవేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో..



బీఆర్ఎస్ ఉప్పల్ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని, అందుకు కారు గుర్తుకు ఓటు వేయాలని కోరుతూ బ్యాంక కాలనీ, చండియనగర్, లింగమయ్య నగర్ కాలనీల్లో కార్పొరేటర్ పన్నాల దేవేందర్‌రెడ్డి ప్రచారం నిర్వహించారు. ప్రచారంలో భాగంగా సంక్షేమ పథకాలు వివరిస్తూ, స్థానిక కాలనీల్లో చేసిన అభివృద్ధి పనులను ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు ఉన్నారు.

లక్ష్మారెడ్డికి రాజీవ్‌నగర్ కాలనీ వడ్డెర సంఘం మద్దతు



బీఆర్ఎస్ ఉప్పల్ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డికి మద్దతుగా కార్పొరేటర్ జెర్రిపోతుల ప్రభుదాస్, మాజీ కార్పొరేటర్ గుండారపు శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో కలర్స్ ఫంక్షన్ హాల్‌లో బుధవారం ఏర్పాటు చేసిన సమావేశంలో రాజీవ్ నగర్ కాలనీ వడ్డెర సంక్షేమ సంఘం ఏకగ్రీవ తీర్మానం చేశారు. ఈ సందర్భంగా వారు వడ్డెర సంఘం సభ్యులు మాట్లాడుతూ.. పేదలకు అండగా నిలిచిన కేసీఆర్‌ను మూడోసారి సీఎం చేయడానికి కృషి చేస్తామని తెలిపారు. బండారి లక్ష్మారెడ్డిని భారీ మోజార్టీతో గెలిపిస్తామని పేర్కొన్నారు. వడ్డెర సంఘానికి సంక్షేమ సంఘం భవనం లేదని భవన నిర్మాణానికి బండారి లక్ష్మారెడ్డి సహకరిస్తానని హామీ ఇచ్చారని తెలిపారు. బీఎల్ఆర్ ట్రస్ట్ ద్వారా ఎన్నో కుటుంబాలకు సేవ చేసిన బండారి లక్ష్మారెడ్డిని అసెంబ్లీకి పంపిస్తామన్నారు. కార్యక్రమంలో మల్లాపూర్ కార్పొరేటర్ పన్నాల దేవేందర్‌రెడ్డి, మాజీ కార్పొరేటర్ గొళ్లూరి అంజయ్య, సంఘం నాయకులు శివరాత్రి రాజయ్య, పల్లపు లింగయ్య, గొల్లేన ఎల్లయ్య, రాజు, సంపత్, వెంకటయ్య, శంకర్, గొల్లేన కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ మేడ్చల్ ఎమ్మెల్యే అభ్యర్థి మల్లారెడ్డికి ఓటమి భయం పట్టుకున్నది

- ఓటర్లను మంత్రి మల్లారెడ్డి ప్రలోభాలకు గురి చేయడం సిగ్గు చేటు
- మంత్రి మల్లారెడ్డి, ఆయన సోదరుడు గోపాల్‌రెడ్డి, సీఎంఆర్ కళాశాల సిబ్బందిపై ఎన్నికల అధికారులు చర్యలు తీసుకోవాలి
- కాంగ్రెస్ మండల నాయకుడు జనగం నాగరాజుగౌడ్



నవతెలంగాణ-మేడ్చల్

బీఆర్ఎస్ మేడ్చల్ ఎమ్మెల్యే అభ్యర్థి చామకూర మల్లారెడ్డికి ఓటమి భయం పట్టుకుందని కాంగ్రెస్ మండల నాయకుడు జనగం నాగరాజుగౌడ్ విమర్శించారు. బుధవారం మేడ్చల్ మండల పరిధిలోని ఎల్లంపేట గ్రామంలో మంత్రి మల్లారెడ్డి కళాశాలకు చెందిన సిబ్బంది ఇంటింటికీ తిరుగుతూ సర్వేల పేరుతో ఫోన్ నంబర్లు సేకరిస్తుండ గా కాంగ్రెస్ నాయకులు అడ్డుకున్నారు. ఈ సందర్భంగా నాగరాజ్ గౌడ్ మాట్లాడుతూ.. మంత్రి మల్లారెడ్డి కళాశాలకు చెందిన వ్యక్తులు మండల పరిధిలో వివిధ గ్రామాల్లో తిరిగి వివరాలు సేకరించడానికి ఎవరు అనుమతి ఇచ్చారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మంత్రి మల్లారెడ్డి పేరుతో యాప్ క్రియేట్ చేసి గ్రామంలోని ఓటర్ల వివరాలు, మొబైల్ నంబర్లు సేకరిస్తున్నారని అన్నారు. ఓటర్లను ప్రలోభాలకు గురి చేయడానికి గూగుల్ పే, ఫోన్ పే ద్వారా డబ్బులు పంపిణీ చేయడానికే మొబైల్ నంబర్లు తీసుకుంటున్నారని ఆరోపించారు. ఓటర్లను నిర్భయంగా ఓటు హక్కు వినియోగించుకోకుండా మంత్రి మల్లారెడ్డి ప్రలోభాలకు గురి చేయడం సిగ్గుచేటని మండిపడ్డారు. మంత్రి మల్లారెడ్డి కోసం పనిచేయడానికి సీఎంఆర్ కళాశాల చైర్మెన్ చామకూర గోపాల్‌రెడ్డి పంపితేనే వచ్చినట్లు సదరు కళాశాల సిబ్బంది చెప్పడం గమనార్హం. ఇప్పటికైనా ఓటర్లను ప్రలోభాలకు గురిచేస్తున్న మంత్రి మల్లారెడ్డి, సీఎంఆర్ కళాశాల చైర్మెన్ గోపాల్‌రెడ్డి, సీఎంఆర్ కళాశాల సిబ్బందిపై ఎన్నికల అధికారులు తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.



ఎన్నికలను నిష్పాక్షికంగా నిర్వహించే ఎన్నికల అధికారులు, ఫ్లయింగ్ స్క్వాడ్ సిబ్బంది గ్రామాల్లో ఇంత జరుగుతున్నా చోద్యం చూస్తున్నారని అన్నారు.

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

9

హైదరాబాద్

HMDA

గురువారం | నవంబర్ 23, 2023 | www.navatelangana.com

IN THE COURT OF THE HON'BLE JUDICIAL FIRST CLASS MAGISTRATE JUDGE, R.R. DISTRICT: AT AMANGAL

CC NI. No. 26 of 2023

Between:

Miriyanam Anil Kumar ...Complainant

A N D

Prathibha ...Accused

NOTICE

To

1. PRATHIBHA, D/o. Myadri Mohan Rao, Aged about 37 years, Occ: Business, R/o. H.No : 9-1-1/171/2, Shivalayam Vidhi, Bapu Nagar colony, Lunger House, Golkonda post, Hyderabad, TS – 500008. ...Accused

Please take notice that, the above said Complainant filed the above Petition/Complaint against you under Section 138 & 141 of NI Act before the Hon'ble First Class Magistrate Judge at Amangal vide STC NI.No. 26/2023. The said petition is coming for your appearance on 07.12.2023. Hence you are hereby informed to appear before the above said court on 07.12.2023 at 10.30 A.M., in person or through your counsel, failing which the matter will be decided in your absence according to law.

(By order of the Court)

M/s. DINESH PATIL
M. SANTHOSH KUMAR
Advocates
R/o. Ashok Nagar, Hyderabad
Ph no. 9491868484.

IN THE COURT OF THE PRINCIPAL JUNIOR CIVIL JUDGE AT : JANGAON

I.A.No.273 OF 2022
IN
O.S.No.243 OF 2022

Between:-

Dabbati Kamalamma & Others ...Petitioners/Plaintiffs

AND

Kadaru Sujatha &Others ...Respondents/ Defendants

To,

1.Kadaru@ Nomula Sushma W/o Praveen Kumar, Aged: 42 Years, Occu: Household, R/o.H.No.12-6-2/264, Vivek Nagar, Kukatpally, Hyderabad (Def.No.4).

2.Kadaru Narsinga Rao S/o.Late. Sai Reddy, Aged: 65 years, Occu: Pvt Employee, R/o.Pasaramadla Village, Jangaon Mandal,Jangaon Dist, presently residing at Door No.5-129, Krishna Nagar Colony, Mallapur,ZTS to NFCRoad,GHMC Kapra, Medchal-Malkajgiri District (Def.No.6)

3.Valsa Sunitha W/o.Late.Raman adham, Aged: 51 years, Occu: Household, R/o.H.No.14-128/3, Hasanparthy Village and Mandal, Hanamkonda District (Def.No.8)

NOTICE

Please take notice that the above named petitioners/plaintiffs filed suit vide O.S.No.243/2022 for the relief of declaration and recovery of possession and also filed a petition vide **I.A.No.273/2022** for grant of ad-interim injunction order against you and others on the file of Principal Junior Civil Judge Court at Jangaon. The above suit and I.A., are posted to **30-11-2023** for your appearance before the above court at 10:30 A.M., If you fails to appear either in person or through an advocate, the matter will be decided in your absence.

//BY ORDER OF COURT//

P.RAMAKRISHNA,
ADVOCATE
H.No.1-2-258/9, Opp: Court, Jangaon Town,Jangaon District
Pin-506167

IN THE COURT OF THE HON'BLE I ADDL JUNIOR CIVIL JUDGE-CUM-I ADDL JUDICIAL MAGISTRATE OF FIRST CLASS, SANGAREDDY

O.S.NO. 61 OF 2022

BETWEEN:

Smt. KattamidiAnjamma (Late & represented by her Lhrs 2 to 6). ...Plaintiff

AND

Sri. Voggu Nagabushanam & 5 Others. ... Defendants 1 to 6.

NOTICE

To,

M. Shanthamma, W/o. M. Yadhaiah, Aged : Major, Occ: Housewife, R/o. GujalaRamaram(V), Quthbullapur(M), Medchal-Malkajgiri (D). .... Defendant No.5

Whereas the Plaintiff has filed the above Suit for Partition and Separate Possession against the Defendants 1 to 6. Take notice that, the above Suit vide OS No. 61 of 2022 is posted to 06.12.2023 at 10.30 am., for your appearance before the Hon'ble I ADDL JUNIOR CIVIL JUDGE-CUM-I ADDL JUDICIAL MAGISTRATE OF FIRST CLASS, SANGAREDDY. In default of your appearance on that day the matter will be heard Ex-parte and decided accordingly.

//BY ORDER OF THE COURT//

D. RAJASHEKAR,
Advocates,
Sangareddy,

IN THE COURT OF THE HON'BLE XII ADDITIONAL CHIEF JUDGE,CITY CIVIL COURT, AT: SECUNDERABAD

O.S. No. 98 OF 2013

Between:

Amir Ejaz Ali Khan & Others ...Plaintiffs

AND

Amir Abbas Ali Khan died & Others ...Defendants

To,

1. Farida Bai Mohammed Bhai Shakir, W/o. Mohd. Bhai Abdullah Bhai Shakir,Age:Major, Flat No. 704.
2. Pushpa Bhargava, W/o. Vinod Bhargava,Age: Major, Flat No. 706.
3. Zara Ahmed, W/o. Zaki Ahmed,Age: Major, Flat No. 805,
4. Pushpa Bhagara, S/o. Vinod Bargava,Age: Major, Flat No. 806,
5. Upendar Rao Nadipalli, S/o. Mashusudhan Rao,Age: Major, Flat No. 807.
6. Nitomeu, S/o. A. Keichusa,Age: Major, Flat No. 901,
7. Shilloi Saswang, W/o. D.G. Sawang,Age: Major, Flat No. 901,
8. Nanda Kishore Dukkipathi, S/o. Panduranga Rao,Age: Major, Flat No. 902, All 1 to 8 are R/o. H.No. 1-8-506/A 114 Sai Sagar Heights, Prakash Nagar, Patigadda, Begumpet, Secunderabad-500016

This is to bring to your kind notice that Plaintiffs filed suit for cancellation of sale deed and recovery of possession. The said proceedings stands posted to 04.12.2023. You are hereby called upon to appear before the Court of Hon'ble XII Addl. Chief Judge,Secunderabad, on 04.12.2023 at 10.30 A.M. failing which the court shall proceed with the next step in the matter.

// Issued under the Orders of the Court //

Sd/- A. SRINIVAS REDDY,
Advocate,
H.No. 6-1-190/6, Meher Nivas, Opp. UMA's HIgh School, Padmarao Nagar, Secunderabad-500025.
Mobile : 9247140685

IN THE COURT OF THE HON'BLE PRL JUNIOR CIVIL JUDGEAT SANGAREDDY

OS NO 18 OF 2020

BETWEEN:

B. Sreelatha & another. ...Plaintif

AND

S. Jalandhar & Others ...Defendants

TO,

1. R. Satyaprakash Bajpai S/O Late RamKishan Bajpai, Age:50 years, Occ: Business, Rio Hussaini Alam, Hyderabad.
2. Pasupuleti Ramana S/O P. Venkata Rampappa, Age: 48 years, Occ: Business, R/o H.NO: 8-3-678/42/1,Flat No: 503, BVR Residency, Navodaya Colony, Opp: Ganapathi Complex, Khairtabad, Sri Nagar Colony, Hyd.
3. Thota Vishnupriya W/o Pasupuleti Ramana Age: years, Occ: house wife, R/o H.NO: 8-3-678/42/1, Flat No: 503, BVR Residency, Navodaya Colony, Opp: Ganapathi Complex, Khairtabad, Sri Nagar Colony, Hyderabad.

(Defendant no. 2 to 4)

Sir,

Take notice that, the Plaintiff filed the above suit against you the all and another for cancellation of Regd documents and perpetual injunction, the same is posted to 27-12-2023 for your appearance with objection if any.

Therefore make it convenient to be present on 27-12-2023 at 10.30 AM, before the Hon'ble court, falling which the matter will be decided in your absence, Hence this notice.

(BY ORDER OF THE COURT)

M. VENKATAAH
Advocalle
3-50, R.C. Punam (T&W)
SangaRedity Dist
Call-9912277062

IN THE COURT OF THE HON'BLE VI JUNIOR CIVIL JUDGE, CITY CIVIL COURT AT : HYDERABAD

I.A.NO.2823 OF 2019
IN
O.S.NO.3319 OF 2019

Between:-

S.Kiranjeet Kaur Gill, D/o.Sardar Kishan Singh, W/o Gill S.Kamal jeet Singh, Occ:House wife, aged about 55 years,R/o.H.No.21-1-865 to 870, Rikab Gunj, Charminar,Hyd .....Petitioner/Plaintiff

AND

1.Smt. Pentamma & others. .....Respondents/Defendants

To,

1.Smt.Pentamma W/o.Not known, aged about 55 years, Occ: House hold, R/o.Municipal No.1-2-605/A/18, Banda Maisamma Temple, Near Lower Tank Bund, SuriTower, Hyderabad. .....Respondent No.1 /Defendant No.1

NOTICE

Please take notice that in the above said Suit has filed in IA No. 2823 of 2019 in OS No.3319 of 2019 on the file of VI Junior Civil Judge, City Civil Court At Hyderabad. The Petitioner/plaintiff has filed Injunction Application and that the said above IA is posted on **06.12.2023** and you are the respondent No.1 in main IA and As per the Hon'ble court has directed. to issue paper publication. in Nava Telangana Telugu Daily News Paper. Therefore, the respondent No.1 may require to appear before the Hon'ble Court on **06-12-2023 at 10.30 A.M** either in person or through your advocate, failing which the matter will be decided in your absence on the material available on record before the Hon'ble Court.

// BY ORDER OF THE HON BLE COURT //

M/S.SURESH SHIV SAGAR ADVOCATE,
(Off: 5-9-58, Gupta Estates, Ground Floor, Basheer Bagh X' Roads, Hyderabad.)

మహారాజ శ్రీ గౌరవ ప్రిన్సిపల్ జిల్లా జడ్జి వారి కోర్టు ఖమ్మం

IA 8/2023, IN, IA 9/2023, IN
IA 10/2023, IN, OS NO. 154/2018

బిట్వీన్:

1) జల్లా నరసింహారావు మరియు ఇతరులు ..... వాదులు

మరియు

1) మహమ్మద్ ముంతాజ్ ఖాన్ (డైడ్) మరియు R2&R3&R6 ....ప్రతివాదులు

నోటీస్

R2: ముప్పారపు శ్రీనివాసరావు తండ్రి: బుచ్చయ్య వయస్సు: 40 సం॥లు, వృత్తి: వ్యాపారం, నివాసం డోర్ నెం. 98, పైలట్ కాలనీ, మణుగూరు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా

R3: నూతలపాటి మురళీధర్ రావు తండ్రి: రామయ్య వయస్స: 54 సం॥లు, వృత్తి: వ్యాపారం, నివాసం ఇం.నెం. 6-3-18, ఇల్లందు రోడ్, ఖనాపురం హవేలీ ఖమ్మం టౌన్ మరియు జిల్లా

R6: వహీదాషరిఫ్ మహమ్మద్ భర్త: మహమ్మద్ షరీఫ్, వయస్సు: 50 సం॥లు, వృత్తి గృహిణి నివాసం: ప్లాట్ నెం. 401, మల్లిక రెసిడెన్సీ 4వ ఫ్లోర్, సాలార్ జంగ్ కాలనీ, టోలీచౌకీ హైదరాబాద్

పైన పేర్కొన్న కేసు నందు ప్రతివాది నెం.2 మరియు 3 మరియు 6 అయిన మీరు కోర్టు వారి ఎదుట హాజరగుటకు ది. 29/11/2023 న వాయిదా నిర్ణయించనైనది. కావునా మీరు గానీ, మీన్యాయవాది ద్వారాగానీ ది. 29/11/2023 న ఉ॥గం॥ 10:30 ని॥లకు హాజరు కాగలరు. లేనియెడల కేసును కోర్టు వారు మీపరోక్షమున నిర్ణయించెదరు

//కోర్టు వారి అనుమతితో//

బి.కళ్యాణ్‌రావు న్యాయవాది, ఖమ్మం

ది. 22/11/2023 ఖమ్మం

IN THE COURT OF THE HONORABLE I JUNIOR CIVIL JUDGE, CITY CIVIL COURT, SECUNDERABAD.

O.S.NO.691 /2023

Between:

CANARA BANK, R P Road Branch, Secunderabad. ......PLAINTIFF

AND

SMT.SHIMOGA YAGNASRI, ...DEFENDANT

To

SMT.SHIMOGA YAGNASRI, W/o Shimoga Venkateshwar Rao, aged about 45 years Occ: Business, as sole Proprietor of M/s.Shivani Enterprises, at. H.No.12-11-1030, Warasiguda, Secunderabad-61.And,R/o Flat No 304, III Floor, Divyasri Apts (H.No.11-2-459/5/1) Namalagundu Secunderabad-500061.

WHEREAS the above named Plaintiff has instituted a suit against you for recovery of money. You are hereby summoned to appear in this court in person or by a pleader duly instructed and able to answer all material questions relating to the suit or who shall be accompanied by some person able to answer all such questions relating to the suit on the 29th day of November 2023 at 10:30 a.m., in the forenoon to answer the claim and further you are hereby directed to file within 30 days from the date of service of summons, written statement of your defense and to produce on the said day all documents in your possession or power upon which you base your defense. Take notice that in default of your appearance on the said date, the suit will be heard and determined in your absence.

// BY ORDER OF THE COURT//

SD/-
V.JANARDHAN
M.SRINIVAS
ADVOCATES
#5-3-123/9, Beside Hanuman Temple, Jeera, Secunderabad-03,
Cell: 98480 80240

PUBLIC NOTICE

The General public is hereby informed that our client Shriram Finance Limited, Basheerbagh Branch Hyderabad, is dealing with financing business in the course of business **SRI SHAIK ABDUL RAZAQ S/o SRI SHAIK ABDUL MAJEED** approached our client for finance and accepted to deposit his title deeds in respect of his property i.e.,

SCHEDULE OF THE PROPERTY

All that theBearing House No. 5-6-151/4 on Plot No.227 (Southern Part), admeasuring 195 Square Yards or 163.03 Square Meters in Survey No.201 Part (Old), 201/3 (New), having the plinth area of 900 Square Feet, situated at Ward No.5, Block No.6, Vaidehinagar, Sahebnagar Kalan, Hayathnagar Mandal, Ranga Reddy District under L.B.Nagar Municipalityand bounded by: NORTH : Plot No.227 (Northern Part) SOUTH : Plot No.228, EAST : Plot No.222, WEST : 30'-0" Wide Road security for the loan availed by him, If any person or persons having any claim, right, title or interest in the above said property may approach the undersigned within 7 days from the date of this publication or else our client will proceed with the transaction.

K NAGA SRI VALLI
Advocate
HIG II Block No..8, Flat no. 5 SIRI Baghlingampally, Hyderabad500044
Email:Nagasri valli@yahoo.co.in
Mobile: 9395375845

IN THE COURT OF THE HON'BLE VI JUNIOR CIVIL JUDGE, CITY CIVIL COURT AT : HYDERABAD

O.S.NO. 3319 OF 2019

Between:

S.Kiranjeet Kaur Gill, D/o.Sardar Kishan Singh, W/o Gill S.Kamal jeet Singh, Occ:House wife, aged about 55 years,R/o.H.No.21-1-865 to 870, Rikab Gunj, Charminar,Hyd .....Plaintiff

AND

1.Smt. Pentamma & others. .....Defendants

To,

1.Smt.Pentamma W/o.Not known, aged about 55 years, Occ: House hold, R/o.Municipal No.1-2-605/A/18, Banda Maisamma Temple, Near Lower Tank Bund, SuriTower, Hyderabad. .....Defendant No.1

NOTICE

Please take notice that in the above said Suit has filed in OS No.3319 of 2019 on the file of VI Junior Civil Judge, City Civil Court at Hyderabad. The plaintiff has filed suit for Perpetual Injunction and that the said above suit is posted on **06.12.2023** and you are the defendant No.1 in main suit and as per the Hon'ble court has directed to issue paper publication in Nava Telangana Telugu Daily News Paper. Therefore, the defendant No.1 may require to appear before the Hon'ble Court on **06-13-2023 at 10.30 A.M** either in person or through your advocate. failing which the matter will be decided in your absence on the material available on record before the Hon'ble Court.

// BY ORDER OF THE HON BLE COURT //

M/S.SURESH SHIV SAGAR, ADVOCATE,
(Off: 5-9-58, Gupta Estates, Ground Floor, Basheer Bagh X' Roads, Hyderabad.)

IN THE COURT OF THE SENIOR CIVIL JUDGE AT NALGONDA

E.P.NO.61 OF 2021
IN
O.S.No.100 OF 2013

Between:

Ale Srikanth ...Petitioner/Decree holder/Plaintiff.

And

Gutha Jagan Reddy ...Respondent/J.Dr/Defendant.

To,

Gutha Jagan Reddy S/o Madhva Reddy,Aged: 43 years, Occ: Business,R/o H.No. 2-43, BC Colony, Nakkalapally village of Narketpally Mandal, Nalgonda District.

Take notice that the decree holder had filed a draft sale deed for execution and registration of the schedule property belonging to the Judgment debtor as required Under Section XXI Rule 34 of CPC. The said case is posted to 04-12-2023 for your appearance and report if any objections thereto.

Hence, you are hereby directed to appear in person or through an Advocate before the court on 04-12-2023 at 10-30 A.M., without fail, failing which the matter will be decided against you as per law.

//BY ORDER OF THE COURT//

D.NARSAJI
ADVOCATE: NALGONDA.
MOBILE NO. 9440854132.
Nalgonda,
Dt.22.11.2023.

NOTICE

IN THE COURT OF THE I ADDL. JUNIOR CIVIL JUDGE CUM XII MM RANGA REDDY DISTRICT AT RAJENDRANAGAR

O.S. NO.613 OF 2022

Between:

Mrs.Katakam Aruna Sri
w/o.K.Mr.Srinivasa Rao
aged about 52 years
R/o.Villa No.16, Villa Greens,
Gandipet, RR district
Hyderabad-500075
Petitioner/Plaintiff

And

1.All the concerned
2.The Thasildhar (MRO)
Mandal Revenue Office at Gandipet
Gandipet Revenue Mandal
Ranga Reddy District
Respondents/Defendants

The plaintiff has filed a suit for declaration of legal heir of Late Katakam Akhil (un-married) thereby honorable court on 21-11-2023 has directed to take out notice on general public as well as on defendants by way of paper publication.

Thereby the defendants are advised to take notice and appear before honorable court on 10-1-2024 by 10.30 AM for cause of any reply otherwise honorable court may proceed with OS proceedings and will decide on ex party as per law.

V. Appa Rao, Advocate
H.No.1-10-38/2/4/A; Pent House,
Royal Sadan Begumpet
Hyderabad Hyderabad-500 016,
Dt.22-11-2023 Ph.9866709054

c
m
y
k

'మంచి రెడ్డి కిషన్ రెడ్డి గెలుపు తథ్యం'



నవతెలంగాణ - అబ్దుల్లాపూర్ మెట్

ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి మంచిరెడ్డి కిషన్ రెడ్డి భారీ మెజారిటీతో గెలవడం తథ్యమని ఆ పార్టీ సీనియర్ నాయకులు దండెం రాంరెడ్డి అన్నారు. బుధవారం పెద్ద అంబర్ పేట, తట్టిఅన్నారం, ఆర్కే నగర్‌లలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా దండెం రాంరెడ్డి మాట్లాడుతూ నీతి, నిబద్ధతకు ప్రతిరూపం మంచిరెడ్డి కిషన్ రెడ్డి అని కొనియాడారు. 15 ఏండ్లుగా ఇబ్రహీంపట్నం నియోజకవర్గ అభివృద్ధి కోసం కృషి చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ పాశం అర్చన దామోదర్, పరశురాం నాయక్, మాజీ కౌన్సిలర్ బాలకృష్ణ, మాజీ కోఆప్షన్ సభ్యులు ఎండీ సత్తార్, సీనియర్ నాయకులు అనంతుల వెంకటేశ్వర రెడ్డి, రావుల గోపాల్ గౌడ్, గడ్డం లింగయ్య, శేఖర్, జి. వెంకటేష్ గౌడ్, రాము, కర్ణాకర్, రవికాంత్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

'బీఆర్ఎస్‌కు సబ్బండ వర్గాల మద్దతు'



నవతెలంగాణ - హయత్‌నగర్

ఎల్బీనగర్‌లో సబ్బండ వర్గాల ప్రజల మద్దతు బీఆర్ఎస్ పార్టీకి ఉందని మాజీ మంత్రి పొన్నాల లక్ష్మయ్య ధీమా వ్యక్తం చేశారు. పల్లవి గార్డెన్ చింతల కుంట ఎల్బీనగర్‌లో బుధవారం మున్నూరు కాపు సంఘం దసరా, దీపావళి సమ్మేళనం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ మంత్రితో పాటు ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎల్బీనగర్‌లో మూడోసారి సుధీర్ రెడ్డి గెలుపు ఖాయం అని ఆశాభావం వ్యక్తం చేశారు. సీఎం కేసీఆర్ సహకారంతో హైటెక్ సిటీతో పోటీ పడేవిధంగా ఎల్బీనగర్‌ను తీర్చిదిద్దుతామని అన్నారు. కాపు సమాజం అండ దండలు ఇచ్చి, ఆశీర్వదించి సుధీర్ రెడ్డిని మరోసారి శాసన సభకు పంపాలని కోరారు. మాజీ ఎమ్మెల్సీ పూల రవీందర్ పటేల్ మాట్లాడుతూ మున్నూరు కాపులు సమాఖ్యంగా ముందు సాగుతూ సమస్యలను పరిష్కరించుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో సంఘం ముఖ్య సలహా దారు రాష్ట్ర అపెక్స్ కౌన్సిల్ కన్వీనర్ సర్దార్ పుటం పురుషోత్తం రావు, రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆవుల రామా రావు పటేల్, మల్యాలా మదన్ పటేల్, తెప్ప అరుణా పటేల్, సంఘం గౌరవ అధ్యక్షులు పులి పాటి త్రివేది పటేల్, అధ్యక్షులు తోట రాజు పటేల్, ప్రధాన కార్యదర్శి ఆనంతుల నవీన్ పటేల్, కోశాధికారి ఎక్క రమేష్ పటేల్, హయత్‌నగర్ సంఘం అధ్యక్షులు ఆవుల సత్యనారాయణ పటేల్, సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మీ ఆశీర్వాదాలే బీఆర్ఎస్‌ను గెలిపిస్తాయి



నవతెలంగాణ - వనస్థలిపురం

మీ ఆశీర్వాదాలే బీఆర్ఎస్ పార్టీని గెలిపిస్తాయని ఎల్బీనగర్ బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి అన్నారు. బీఎన్‌రెడ్డి నగర్ డివిజన్ అధ్యక్షులు కటికరెడ్డి అరవింద్ రెడ్డి ఆధ్వర్యంలో ఆయన నివాసంలో బుధవారం డివిజన్ పరిధిలోని పలు కాలనీ, అధ్యక్ష కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సుధీర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్‌ల సహకారంతో రూ.వేలాది కోట్లతో ఎల్బీనగర్ నియోజకవర్గాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దామని చెప్పారు. ఈ ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటేసి నగరాన్ని కాపాడుకుందామని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ప్రతిపక్ష పార్టీల అభ్యర్థులకు ఎల్బీనగర్‌లో ఏ గల్లీ ఎక్కడ ఉందో కూడా తెలియదని ఎద్దేవా చేశారు. అలాంటి వారు నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తామని చెప్పడం హాస్యాస్పదంగా ఉందన్నారు. రాబోయే రోజుల్లో చేయబోయే అభివృద్ధి పనుల మీద గట్టి ప్రణాళికలు సిద్ధం చేసినట్లు పేర్కొన్నారు. ఈ సమావేశంలో అనిల్ చౌదరి, సామ బుచ్చిరెడ్డి, సుమన్ గౌడ్, శివశంకర్, పొగుల రాంబాబు, కాజా శ్రీనివాస్, జగన్మోహన్ రావు పాల్గొన్నారు.

నవతెలంగాణ - ఎల్బీనగర్



కొత్తపేట డివిజన్ పరిధిలో ఎల్బీనగర్ బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డికి మద్దతుగా డివిజన్ యువ నాయకులు సాయి కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో బుధవారం గడప గడపకూ తిరుగుతూ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సాయి కుమార్ గౌడ్ మాట్లాడుతూ సుధీర్ రెడ్డి ఎల్బీనగర్‌ను అన్ని రకాలుగా అభివృద్ధి చేశారని కొనియాడారు. ఈ ఎన్నికల్లో సుధీర్ రెడ్డిని అధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఆయన వెంట కాట పాండు గౌడ్, కాట రాజ్ కుమార్, గంగాధర్ రావు, కాట సాయిరాం, గోపాల్, మోహిత్ రెడ్డి, రోహన్ సింగ్, త్రిశంక్ గౌడ్, భారత్, చైతన్య, వంశీ, వెంకటేష్ పాల్గొన్నారు.

నవతెలంగాణ - హస్తినాపురం / సంతోష్ నగర్

ఈ ఎన్నికలలో ఎల్బీనగర్ బీఆర్ఎస్ అభ్యర్థి ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డిని గెలిపించాలని కర్మాన్ ఘాట్ హనుమాన్ దేవస్థానం చైర్మన్ నల్ల రఘుమారెడ్డి అన్నారు. బుధవారం చంపాపేట డివిజన్ పరిధిలోని చంపాపేట ఓల్డ్ విలేజ్, రెడ్డి బస్తీ, నెహ్రూ నగర్ కటికొనికుంట, ముస్లిం బస్తీ, రామచిలుకల బస్తీ, దాసరి బస్తీ, సుల్తాన్ అల్వా, రాజీరెడ్డి నగర్, రెడ్డి కాలనీలలో నల్ల రఘుమారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రచారానికి బీఆర్ఎస్ ఎల్బీనగర్ ఇంచార్జి ముద్దగౌని రామ్మోహన్ గౌడ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీఎం కేసీఆర్ మేనిఫెస్టో అన్ని వర్గాల వారికి మేలు చేకూర్చేలా ఉందని, ఈ ఎన్నికలలో కారు గుర్తుకు ఓటు వేసి, నియోజకవర్గ అభివృద్ధికి తోడ్పాటు అందించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో చంపాపేట డివిజన్ అధ్యక్షుడు ముడుపు రాజి రెడ్డి, వింజమూరి రాఘూవా చారి, మంద సత్యనారాయణరెడ్డి, సామ సురేందర్ రెడ్డి, మెట్టు వెంకట రెడ్డి, సుంకోజు కృష్ణమా చారి, బీసుకుంట్ల సతీష్ గౌడ్, కొత్తపేట ప్రభాకర్, అంగోటి జంగయ్య, బీసుకుంట్ల సుదర్శన్ నగౌడ్, తిరుపతి రెడ్డి, బసిగూడెం జంగారెడ్డి, దర్వేష్, ఖాదర్, గండికోట శ్రీనాథ్, రమాదేవి పాల్గొన్నారు.



తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్‌ను గెలిపించండి



నవతెలంగాణ - ఎల్బీనగర్

తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన కాంగ్రెస్‌ను గెలిపించాలని ఆ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మధుయాష్కీ గౌడ్ అన్నారు. లింగోజిగూడ డివిజన్, కామేశ్వరరావు కాలనీలో ఖాజా భాయ్ ఆధ్వర్యంలో ముస్లిం మైనార్టీలతో బుధవారం నిర్వహించిన సమావేశంలో మధుయాష్కీ గౌడ్ మాట్లాడారు. తెలంగాణ అనేది అన్ని మతాలకు నిలయం అన్నారు. అందరి ప్రజల భవిష్యత్ కోసం తెలంగాణను సోనియా గాంధీ ఇచ్చారని గుర్తుచేశారు. రాహుల్ గాంధీ విద్వేషపు మార్కెట్‌లో ప్రేమ దుకాణం తెరిచామన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తే..ఆరు గ్యారెంటీలను అమలు చేస్తామని హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో నియోజక వర్గ ఇంచార్జి జక్కిడి ప్రభాకర్ రెడ్డి, ప్రచార కమిటీ కో కన్వీనర్ వజీర్ ప్రకాష్ గౌడ్, జీహెచ్ఎంసీ ఫ్లోర్ లీడర్ దర్పల్లి రాజశేఖర్ రెడ్డి, శాలిని తదితరులు పాల్గొన్నారు.

● మధుయాష్కీ గౌడ్

కాంగ్రెస్‌కు గౌడ సంఘం మద్దతు..



నవతెలంగాణ - ఎల్బీనగర్

ఎల్బీనగర్ కాంగ్రెస్ అభ్యర్థి మధుయాష్కీ గౌడ్‌కు గౌడ సంఘం మద్దతు తెలిపింది. సరూర్ నగర్ గౌడ సంఘం బుధవారం నిర్వహించిన సమావేశానికి మధుయాష్కీ గౌడ్ హాజరై మాట్లాడారు. అన్ని బీసీ కుల సంఘాలకు కార్పొరేషన్ ఏర్పాటు చేస్తామన్నారు. మీ కుటుంబ సభ్యుడిగా వచ్చాను..ఆశీర్వదిస్తూ ఈ ఎన్నికల్లో తనను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ సమావేశంలో కందికంటి శ్రీధర్ గౌడ్, ప్రచార కమిటీ కో కన్వీనర్ వజీర్ ప్రకాష్ గౌడ్, ధర్పల్లి రాజశేఖర్ రెడ్డి, స్వతిన్ గౌడ్, చెరుకు చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

ఆటో డ్రైవర్స్‌ను అన్ని విధాలా ఆదుకుంటాం..



తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ఆటో డ్రైవర్స్‌ను అన్ని విధాలా ఆదుకుంటామని ఆ పార్టీ అభ్యర్థి మధుయాష్కీ గౌడ్ అన్నారు. ఈ మేరకు బుధవారం ఎల్బీనగర్ నుండి చైతన్యపురి వరకు మధుయాష్కీ ఆటోలో ప్రయాణం చేశారు. ఈ సందర్భంగా ఆటో డ్రైవర్స్‌ను ఎంత సంపాదిస్తారు, పిల్లలను ఎలా చదివిస్తున్నారని అడిగి తెలుసుకున్నారు. ఆటోడ్రైవర్ల సమస్యలను పరిష్కరిస్తానని అన్నారు. అనంతరం ఎన్నికల ప్రచార కార్యక్రమాలలో పాల్గొన్నారు.

బీఆర్ఎస్, కాంగ్రెస్‌వి మాయ హామీలు

- బీజేపీ అభ్యర్థి సామ రంగారెడ్డి



నవతెలంగాణ-హయత్ నగర్

బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల మేనిఫెస్టోలు మాయ హామీల కరపత్రాలు అని ఎల్బీనగర్ బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి సామ రంగారెడ్డి అన్నారు. ఎల్బీనగర్ లోని పార్టీ కార్యాలయంలో బుధవారం నియోజకవర్గంలోని కార్పొరేటర్లతో కలసి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎల్బీనగర్ పబ్లిక్ మేనిఫెస్టోను విడుదల చేశారు. అనంతరం సామ రంగారెడ్డి మాట్లాడుతూ క్షేత్ర స్థాయిలోని ప్రజల ఆకాంక్షలకు అద్దం పట్టేది ఒక్క బీజేపీ మేనిఫెస్టో అని అన్నారు. బీజేపీ కార్పొరేటర్లు తమ తమ డివిజన్‌లలో సమస్యల పరిష్కారానికి పోరాడుతున్నప్పటికీ, ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి తన రాజకీయ ప్రయోజనాల కోసం అడ్డుకుంటున్నాడని ఆరోపించారు. ఈ సమావేశంలో కార్పొరేటర్లు కొప్పుల నర్సింహారెడ్డి, కళ్లెం నవజీవన్‌రెడ్డి, మొద్దు లచ్చిరెడ్డి, రాగుల వెంకటేశ్వర్‌రెడ్డి, నాయికోటి పవన్‌కుమార్, బద్దం ప్రేమ్‌మహేశ్వర్‌రెడ్డి, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కళ్లెం రవీందర్‌రెడ్డి, వనిపల్లి శ్రీనివాస్‌రెడ్డి, ఎల్బీనగర్ నియోజకవర్గ బీజేపీ కన్వీనర్ కొత్త రవీందర్‌గౌడ్ పాల్గొన్నారు.

డబల్ ఇంజన్ సర్కార్ కోసం ఎదురుచూస్తున్నారు

నవతెలంగాణ- వనస్థలిపురం



ప్రజలంతా డబల్ ఇంజన్ సర్కార్ కోసం ఎదురుచూస్తున్నారని బీఎన్‌రెడ్డి నగర్ డివిజన్ జీహెచ్ఎంసీ కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి అన్నారు. డివిజన్ పరిధిలోని ఎన్జీవోస్ కాలనీలో బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి సామ రంగారెడ్డిని గెలిపించాలని కోరుతూ బుధవారం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వనపల్లి శ్రీనివాస్ రెడ్డితో కలిసి కార్పొరేటర్ ఇంటింటికీ తిరిగి ప్రచారం చేశారు. ఈ ప్రచారంలో డివిజన్ అధ్యక్షులు నవ కిశోర్ రెడ్డి, రాష్ట్ర నాయకులు గుర్రం శ్రీనివాస్ రెడ్డి, రాజిరెడ్డి, భూపాల్ రెడ్డి, దామోదర రెడ్డి, రఘురాం నేత తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
ఎల్బీనగర్ -మహేశ్వరం- చార్మినార్
గురువారం | నవంబర్ 23, 2023 | www.navatelangana.com



మహేశ్వరం నియోజకవర్గం బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు జగన్మోహన్ రెడ్డి (శ్రీమన్నారాయణ), లక్ష్మిల కూతురు మమతా రెడ్డి నిశ్చితార్థ వేడుకను బుధవారం వనస్థలిపురంలోని కిన్నెర గ్రాండ్‌లో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి మురుకుంట్ల అరవింద్ శర్మ, నియోజకవర్గ ఉద్యమకారుల కన్వీనర్ న్యాలకొండ శ్రీనివాసరెడ్డి, పెంబర్తి శ్రీనివాస్ నాయిని తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ - చైతన్యపురి

పేద ఆర్యవైశ్యులను ఆదుకుంటా : శ్రీనివాస్ గుప్తా



నవతెలంగాణ - నాగోల్

దేశవ్యాప్తంగా పేద ఆర్యవైశ్యులను ఆదుకుంటానని ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ జాతీయ నిర్వాహక అధ్యక్షుడు ఉప్పల శ్రీనివాస గుప్తా అన్నారు. ఈ మేరకు బుధవారం ఐవీఎఫ్ రాష్ట్ర కార్యాలయంలో ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ జాతీయాధ్యక్షులు అశోక్ అగర్వాల్ చేతుల మీదుగా జాతీయ కార్యనిర్వాహక అధ్యక్షునిగా ఉప్పల శ్రీనివాస గుప్తా, జాతీయ అడ్వైజరి కమిటీ చైర్మన్‌గా గంజి రాజమౌళి గుప్తలు నియామక పత్రాలను అందుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రెండు సంవత్సరాల పాటు ఈ పదవులు కొనసాగుతాయన్నారు. దేశంలోని ఆర్యవైశ్యులందరినీ ఒకే వేదికపై తెచ్చి.. ఐవీఎఫ్‌ను మరింత బలోపేతం చేస్తామన్నారు. ఆర్యవైశ్యులను కేవలం వ్యాపారానికే పరిమితం చేయకుండా సామాజిక సేవలు, రాజకీయంలో, ఉద్యోగ పరంగా మరింత ముందుకు నడిపిస్తామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఐవీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి పబ్బ చంద్రశేఖర్, రాష్ట్ర అడ్వైజరి చైర్మన్ ముత్యాల సత్తయ్య, పురుషోత్తం, రొంపల్లి సంతోష తదితరులు పాల్గొన్నారు.

మానసిక వేదనతో వ్యక్తి ఆత్మహత్య

నవతెలంగాణ - వనస్థలిపురం



పిల్లలు కలగలేదని మానసిక వేదనకు గురైన ఓ వ్యక్తి ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ ఘటన వనస్థలిపురం పోలీస్ స్టేషన్ పరిధిలో బుధవారం చోటుచేసుకుంది. సీఐ జలంధర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం..నాగర్ కర్నూల్ అచ్చంపేటకు చెందిన ఆంగోతు శంకర్ (29) వృత్తి రీత్యా ఆటో డ్రైవర్. అతనికి ఏడు ఏండ్ల కిందట వివాహమైంది. ఇంజాపూర్ ఇంద్రమ్మ కాలనీలో నివసిస్తున్నాడు. పిల్లలు పుట్టడం లేదని ఎన్నోసార్లు భార్యతో..ఇద్దరం కలిసి ఆత్మహత్య చేసుకుందామని శంకర్ ప్రేరేపించేవారు. ఈ క్రమంలోనే మానసిక వేదనకు గురైన ఆయన తన భార్య నిద్రిస్తున్న బెడ్ రూమ్‌కు బయట గడ పెట్టాడు. పక్కనే ఉన్న మరో రూంలో ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. ఎంత సేపటికీ భర్త రాకపోవటంతో, బెడ్ రూంకి బయట గడి పెట్టి ఉండటంతో అరవడం మొదలుపెట్టింది. దీంతో చుట్టుపక్కల వాళ్ళు రావడంతో అసలు విషయం బయటపడింది. కుటుంబీకులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. మృతదేహాన్ని పోస్టుమార్టంకు తరలించారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని, దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

'మద్యం నియంత్రణకు ఎక్సైజ్ శాఖ కృషి'

నవతెలంగాణ - హయత్ నగర్



తెలంగాణలో సాధారణ ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చినప్పటి నుండి ప్రోహిబిషన్, ఎక్సైజ్ శాఖ సరూర్ నగర్ ఎక్సైజ్ యూనిట్ ఆధ్వర్యంలో మద్యం నియంత్రణకు కృషి చేస్తున్నాయని సరూర్ నగర్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ టి.రవీందర్ రావు అన్నారు. బుధవారం హయత్ నగర్‌లో ఉన్న ఎక్సైజ్ శాఖ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇప్పటివరకూ మొత్తం 5604లీటర్ల మద్యం సీజ్ చేసినట్లు తెలిపారు.

సుంకం చెల్లించని మద్యం 82లీటర్లు సీజ్ చేశామని, దీని వలన రూ.27లక్షలా 72వేలు, నల్లబెల్లం 30 టన్నులు.. దీని విలువ రూ.1కోటీ20 లక్షలు ఉంటుందని పేర్కొన్నారు. ఇప్పటి వరకు 260 కేసులు నమోదు చేసి, 145 మందిని అరెస్టు చేశామని, 750 మందిని బైండోవర్ కేసులలో ముందస్తుగా అదుపులోకి తీసుకున్నామని అన్నారు. అలాగే 8 వాహనాలను స్వాధీనం చేసుకున్నట్టు తెలిపారు. సరూర్ నగర్ ఎక్సైజ్ యూనిట్ పరిధిలోని ఆరు స్టేషన్ల పరిధిలో మొత్తం రూ.6కోట్ల 81లక్ష 65వేల విలువైన ఎక్సైజ్ ఆర్టికల్స్ సీజ్ చేశామని వివరించారు. బెల్ట్ షాపులకు లిక్కర్ ఇవ్వకూడదని లైసెన్స్ దారులకు ఆదేశాలు జారీ చేశామని, ఎక్కడ మద్యం లభించినా నా పరిధిలోని 13 బృందాలు వాటిమీద దాడులు నిర్వహించి కేసులు నమోదు చేస్తాయని హెచ్చరించారు. ఏ రకమైన ఫిర్యాదుకైనా ఎక్సైజ్ శాఖ టోల్ ఫ్రీ నెంబర్ 1800 425 2523కు ఫోన్ చేసిన వెంటనే తగిన చర్యలు తీసుకుంటామన్నారు. ఈ నెల 28 సాయంత్రం 5 గంటల నుంచి 30న సాయంత్రం 5గంటల వరకు మద్యం షాప్స్ (వైన్స్/బార్స్/కల్లు) అన్నింటినీ మూసేయాలని సూచించారు. వీటిని ఉల్లంఘించిన వారిపై కేసులు నమోదు చేసి, లైసెన్స్ రద్దు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో హయత్ నగర్ ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ లక్ష్మణ్ గౌడ్ ఉన్నారు.

'ప్రజా ఆశీర్వాద సభను విజయవంతం చేద్దాం'



నవతెలంగాణ - చైతన్యపురి

విద్యా శాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి ఆధ్వర్యంలో మహేశ్వరం నియోజకవర్గం సుల్తాన్ పూర్‌లో గురువారం నిర్వహించే ప్రజా ఆశీర్వాద సభను విజయవంతం చేద్దామని ఆర్కేపురం డివిజన్ అధ్యక్షుడు పెండ్యాల నగేష్, నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి మురుకుంట్ల అరవింద శర్మ అన్నారు. బుధవారం ఆర్కేపురంలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడారు. ఈ ఆశీర్వాద సభకు ముఖ్యఅతిథిగా ముఖ్యమంత్రి కేసీఆర్ హాజరవుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని సభను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఉద్యమకారుల కన్వీనర్ న్యాల కొండ శ్రీనివాస్ రెడ్డి, నియోజకవర్గ మహిళా వర్కింగ్ ప్రెసిడెంట్ పటేల్ సునీత రెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ రామ్ నర్సింహ గౌడ్, దుబ్బాక శేఖర్, గొడుగు శ్రీనివాస్, సాజిద్, కంచర్ల శేఖర్, జహీరా తదితరులు పాల్గొన్నారు.



'కాథలిక్ హెల్త్ అసోసియేషన్' నిబద్ధత వెలకట్టలేనిది

- మాజీ ఐఏఎస్ జగదీశ్వర్

నవతెలంగాణ - చైతన్యపురి

తెలంగాణలో మేధో వైకల్యం ఉన్న పిల్లలకు సాధికారత కల్పించడం కోసం కాథలిక్ హెల్త్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా (చాయ్) నిబద్ధతతో చేస్తున్న సేవలు వెలకట్ట లేనివని మాజీ ఐఏఎస్ జగదీశ్వర్ కొనియాడారు. వి- గార్డ్ సహకారంతో చాయ్ ఆధ్వర్యంలో 'నవధరషన్' అనే కొత్త ప్రాజెక్ట్ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ప్రాజెక్ట్ ద్వారా 10 ప్రత్యేక పాఠశాలల నుండి వచ్చే 1000 మంది మేధో వైకల్యం ఉన్న పిల్లలు మూడు సంవత్సరాలలో ప్రయోజనం పొందుతారని తెలిపారు. ఈ ప్రాజెక్ట్ అంతిమ లక్ష్యం.. ప్రత్యేక విద్య, చికిత్స , వృత్తి నైపుణ్యాల మద్దతు ద్వారా పిల్లలను శక్తివంతం చేయడం, పిల్లల జీవితాల్లో అభివృద్ధిని తీసుకురావడానికి సహాయపడుతుందని చెప్పారు. అనంతరం వి గార్డ్ మాథ్యూ అబ్రహం మాట్లాడుతూ తెలంగాణలో మేధో వైకల్యం ఉన్న పిల్లలకు సాధికారత కల్పించడానికి నిబద్ధత, మేధో వైకల్యం ఉన్న పిల్లల జీవితాల్లో సానుకూల మార్పు, చేరికను పెంపొందించడానికి అంకితభావాన్ని ప్రతిబింబిస్తుంది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో జాయింట్ డైరెక్టర్, డిపార్ట్మెంట్ మహిళా అభివృద్ధి, శిశు సంక్షేమం మోతి, శ్రీకుమార్, ఆంటోనీ సెబాస్టియన్, బాబు ఆరావల్, ప్రదీష్, చాయ్ ప్రోగ్రాం మేనేజర్ విశాల్ గుప్తా, రాజు, సోమశేఖర్, వెంకట్రావు, దీప్తి పాల్గొన్నారు.

'ప్రతిభ ఆధారంగానే విజయాలు సాధ్యం'

నవతెలంగాణ - అబ్దుల్లాపూర్ మెట్

ప్రతిభ ఆధారంగానే విజయాలు సాధ్యమని శ్రేయాస్ ఇన్స్టిట్యూట్ అఫ్ టెక్నాలజీ కళాశాల వైస్ చైర్మన్ అనంతుల హృదయ రెడ్డి అన్నారు. పెద్ద అంబర్ పేట మున్సిపాలిటీ తట్టిఅన్నారంలోని శ్రేయాస్ ఇంజనీరింగ్ కళాశాలలో ఫైనల్ ఇయర్ స్టూడెంట్ విజయాన్ని పురస్కరించుకొని ఫ్రైడ్ అండ్ సెలబ్రేషన్స్ ఆధ్వర్యంలో ప్రశంసా పురస్కార కార్యక్రమాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కళాశాలకు చెందిన యోగేష్ భుట్కర్ 18 ఎల్ పీఏ, ఆర్ టీ క్యాంప్ సొల్యూషన్ ప్రైవేట్ లిమిటెడ్‌లో గణనీయమైన ప్యాకేజీతో ప్లేస్మెంట్ పొందాడని హర్షం వ్యక్తం చేశారు. అలాగే తన నైపుణ్య, అంకిత భావానికి నిదర్శనంగా ప్రతి నెల రూ.50వేలను డేటా సైన్స్ రంగంలో అతనికి అందిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ కె.సాగర్, కార్పొరేట్ రిలేషన్స్ డీన్ అనిష్ శ్రీవాస్తవ, వివిధ విభాగాల అధిపతులు, ఏవో రాజు, ఫ్యాకల్టీ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

కార్‌లో పట్టుబడ్డ రూ.2కోట్లు..



నవతెలంగాణ - హయత్ నగర్

ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు హయత్‌నగర్ పోలీసులు బుధవారం తనిఖీలు చేపట్టారు. విశ్వసనీయ సమాచారం మేరకు హయత్ నగర్ నుండి చౌటుప్పల్‌కు వెళ్తున్న ఐ 20 కార్ ఏ పీ 23ఏ జీ 3719లో నగదు తీసుకెళ్తున్నారని తెలిసింది. ఆ కారును ఆపి తనిఖీ చేయగా కారులో రూ.2కోట్ల నగదును గుర్తించారు. ఆ కారును అదుపులోకి తీసుకున్నట్లు అడిషనల్ డీసీపీ కోటేశ్వరరావు తెలిపారు.



సరూర్ నగర్ ఇండోర్ స్టేడియంలో పోస్టల్ బ్యాలెట్ ఓటును సద్వినియోగం చేసుకున్న వనస్థలిపురం పోలీస్ స్టేషన్ సీఐ జలంధర్ రెడ్డి..

నవతెలంగాణ-వనస్థలిపురం

మళ్లీ గెలిపిస్తే..మరింత అభివృద్ధి చేస్తా



• బీఆర్ఎస్ అభ్యర్థి సబితా ఇంద్రారెడ్డి



నవతెలంగాణ - ఎల్బీనగర్

మహేశ్వరం నియోజకవర్గంలో అన్ని వర్గాల అభివృద్ధికి కృషి చేశానని, మళ్లీ గెలిపిస్తే.. మరింత అభివృద్ధి చేస్తానని బీఆర్ఎస్ అభ్యర్థి, విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి అన్నారు. బుధవారం మహేశ్వరం నియోజకవర్గం సరూర్ నగర్ హూడా కాంప్లెక్స్ లో ప్రారంభమైన రోడ్ షో మున్సిపల్ ఆఫీస్, చౌడి, ఇంద్రాహిల్స్, భగత్ సింగ్ నగర్, భగత్ సింగ్ నగర్ ఫేస్-2 మీదుగా వెళ్లింది. ఈ సందర్భంగా సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ సీఎం కేసీఆర్ నేతృత్వంలో హైదరాబాద్ విశ్వ నగరంగా మారుతుందన్నారు. మహేశ్వరానికి 5వేల డబుల్ బెడ్ రూంలు సరూర్ నగర్, ఆర్కే పురం డివిజన్లకు మంజూరు చేసినట్లు తెలిపారు. ఇప్పటికే ఈ ప్రాంతం మీదుగా ఉన్న మెట్రో..మళ్ళీ అధికారంలోకి వచ్చిన వెంటనే నగరానికి నలువైపులా విస్తరించనున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ 6 గ్యారెంటీలు అంటూ మోసగించేందుకు ప్రయత్నం చేస్తుందని, ప్రజలు జాగ్రత్తగా ఉండాలని కోరారు. నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపిన బీఆర్ఎస్ పార్టీని మరోసారి ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమాలలో బోయిని మహేందర్ యాదవ్, పారుపల్లి అనితా దయాకర్ రెడ్డి, బేరా బాలకిషన్, లోకసాని కొండల్ రెడ్డి, దర్పలి అశోక్, ఇంటూరి అంకిరెడ్డి పాల్గొన్నారు.

'సబితమ్మకు తోడుగా నిలబడతాం'

నవతెలంగాణ - చైతన్యపురి

మహేశ్వరం నియోజకవర్గాన్ని ఎంతో అభివృద్ధి చేసిన విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డికి ఈ ఎన్నికల్లో తోడుగా నిలబడతామని నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి మురుకుంట్ల అరవింద్ శర్మ అన్నారు. ఆర్కేపురం డివిజన్‌లోని మహిళలు బుధవారం మురుకుంట్ల అరవింద్ శర్మ ఆధ్వర్యంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఆయన వారికి గులాబీ కండువాలు కప్పి, పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎన్నో కోట్లతో మహేశ్వరాన్ని అభివృద్ధి చేసిన బీఆర్ఎస్ అభ్యర్థి సబితా ఇంద్రారెడ్డిని ఈ ఎన్నికల్లో అధిక మెజార్టీతో గెలిపిస్తామని హామీ ఇచ్చారు. పార్టీలో చేరిన వారిలో విద్యా ప్రమీల, రమాదేవి, లలిత, రాధ, కల్పన, జ్యోతి, సుజాత, స్వప్న, రమ్య, గోపాల్, హరీష్, శ్యాంసుందర్, సాయికుమార్ తదితరులు ఉన్నారు.

నవతెలంగాణ - మీర్ పేట్



కారు గుర్తుకు ఓటేసి, మహేశ్వరం ఎల్బీనగర్ అభ్యర్థి, విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డిని గెలిపించాలని ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ దిండు భూపేష్ గౌడ్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ 32వ డివిజన్ పరిధిలో బుధవారం ఇంటింటికీ తిరుగుతూ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహేశ్వరంలో ఎవరూ ఊహించని విధంగా అభివృద్ధిని మంత్రి సబితా ఇంద్రారెడ్డి చేశారని కొనియాడారు. ఈ ప్రచారంలో బీఆర్ఎస్ నాయకులు సాలయ్య, అశోక్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ - బడంగ్ పేట్



సీఎం కేసీఆర్ నాయకత్వంలో కోట్లాది రూపాయల ప్రత్యేక నిధులతో మహేశ్వరం నియోజకవర్గంలో అనేక అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను అమలు చేసినట్టు రాష్ట్ర విద్యాశాఖ మంత్రి, బీఆర్ఎస్ అభ్యర్థి పి.సబితా ఇంద్రారెడ్డి తెలిపారు. మహేశ్వరం నియోజకవర్గం బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 01, 22, 23 డివిజన్0లకు సంబంధించిన శివ నారాయణపురం బస్టాండ్ దగ్గర, 20, 21, 30, 32 డివిజన్‌లకు సంబంధించిన బడంగ్ పేట్ బస్టాండ్ దగ్గర, 28, 29 డివిజన్‌లకు సంబంధించిన స్థానిక కార్పొరేటర్లతో కలసి గాంధీనగర్ చౌరస్తాలలో బుధవారం ఎన్నికల ప్రచార సభ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఈ ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటేసి, మరోసారి బీఆర్ఎస్‌ను ఆశీర్వదించాలని కోరారు. బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు రైతు వ్యతిరేక విధానాలు అవలంభిస్తాయని.. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం ఢిల్లీలో రైతుల ఉసూరు పోసుకుందని, కాంగ్రెస్ పక్క రాష్ట్రంలో 3గంటల విద్యుత్ ఇస్తుందని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.





అక్బర్‌బాగ్‌ను విద్యా కేంద్రంగా తీర్చిదిద్దుతా

• మలక్‌పేట్ కాంగ్రెస్ అభ్యర్థి షేక్ అక్బర్

నవతెలంగాణ - ఎల్బీనగర్

అక్బర్‌బాగ్ డివిజన్‌ను విద్యా కేంద్రంగా తీర్చిదిద్దుతా అని మలక్‌పేట్ కాంగ్రెస్ అభ్యర్థి షేక్ అక్బర్ హామీ ఇచ్చారు. అక్బర్‌బాగ్ డివిజన్‌లోని సూపర్‌బజార్, ప్రొఫెసర్స్ కాలనీ, అనితా నర్సింగ్ హోం, రామాయలం లైన్, ఆనంద్‌నగర్ లైన్, డీమార్ట్, అక్బర్ బాగ్ క్రాస్‌రోడ్డు ప్రాంతాలలో బుధవారం పాదయాత్ర నిర్వహిస్తూ, ఇంటింటికీ వెళ్లి కాంగ్రెస్ పార్టీకి ఓటేసి గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా షేక్ అక్బర్ మాట్లాడుతూ 15 ఏళ్ల ఎంఐఎం పార్టీకి అవకాశమిచ్చారు, ఈ సారి కాంగ్రెస్ పార్టీని ఆదరిస్తే..అభివృద్ధి చేసి చూపిస్తామన్నారు. మలక్‌పేట్‌లో ఉన్న ప్రభుత్వ విద్యా సంస్థల్లో కనీస సదుపాయాలు కల్పించలేదని ఆరోపించారు. అక్బర్‌బాగ్‌లో ప్రస్తుతం మహిళా కాలేజీలు, స్కూల్స్ ఉన్నాయని, వాటన్నింటినీ అత్యాధునీకంగా తీర్చిదిద్ది పేద, మధ్యతరగతి ప్రజలకు ఉన్నత విద్యను అందించే బాధ్యత తనదే అని భరోసా ఇచ్చారు. అక్బర్‌బాగ్, ఆనంద్‌నగర్, మలక్‌పేట్ గంజ్ ముందు వర్షం పడితే వర్షంపునీరు నిలిచిపోతుందని..15 ఏండ్లుగా కనీసం ఈ సమస్యను ఎంఐఎం ఎమ్మెల్యే పరిష్కరించలేదని ఆరోపించారు. మలక్‌పేట్‌లో బీజేపీ, బీఆర్ఎస్, ఎంఐఎం పార్టీలు కలిసి పోటీ చేస్తున్నాయని, ఎవరికి ఓటేసినా అది ఎంఐఎంకు లాభం కల్గుతుందన్నారు. ఈ ప్రచారంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మహేష్‌కుమార్, గంట కృష్ణ, మదన్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

ప్రతి చోటా మహిళలపై వేధింపులే..

• డీసీపీ ఉషా విశ్వనాథ్



నవతెలంగాణ- హయత్‌నగర్

ప్రతి చోటా మహిళలు, బాలికలపై మృగాల వేధింపులు కొనసాగుతూనే ఉన్నాయని రాచకొండ షీ టీమ్స్ డీసీపీ ఉషా విశ్వనాథ్ ఆవేదన వ్యక్తం చేశారు. రాచకొండ కమిషనర్ డి.ఎస్. చౌహాన్ ఆదేశానుసారం రాచకొండ ఉమెన్ సేఫ్టీ వింగ్, షీ టీమ్స్ ఆధ్వర్యంలో బుధవారం ఈవ్ టీజర్లకు ఎల్బీనగర్‌లోని రాచకొండ క్యాంప్ కార్యాలయంలో కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ ఆమె మాట్లాడుతూ రాచకొండ కమిషనరేట్ పరిధిలో మహిళలను, యువతులను వేధింపులకు గురిచేస్తున్న 218 మందిని (మేజర్స్-112, మైనర్స్ -106) అరెస్ట్ చేసినట్లు తెలిపారు. ఈ ఫిర్యాదుల పై విచారణ చేపట్టి దర్యాప్తు పూర్తి చేశామన్నారు. ఈ నెల 1 నుండి 15 వరకు షీ టీమ్స్ రాచకొండ 69 అవగాహన కార్యక్రమాలు నిర్వహించి, దాదాపు 10425 మందికి మహిళా చట్టాలు, హక్కులు, నేరాల గురించి వివరించి, అవగాహన కల్పించినట్లు తెలిపారు. మహిళలు వేధింపులకు గురి అయినప్పుడు వెంటనే షీ టీమ్స్‌ను, రాచకొండ వాట్సాప్ ద్వారా నెంబర్ 8712662111, లేదా ప్రాంతాల వారీగా భువనగిరి ఏరియా- 8712662598, చౌటుప్పల్ ఏరియా - 8712662599, ఇబ్రాహీం పట్నం ఏరియా-8712662600, కుషాయిగూడ ఏరియా -8712662601, ఎల్బీనగర్ ఏరియా -8712662602, మల్కాజిగిరి ఏరియా -8712662603, వనస్థలిపురం ఏరియా -8712662604 నెంబర్ల ద్వారా సంప్రదించాలని వివరించారు. ఈ కార్యక్రమంలో ఏసీపీ వెంకటేశం, ఇన్‌స్పెక్టర్ పి.పరశురాం, అడ్మిన్ ఎస్ఐ రాజు, షీ టీమ్స్ సిబ్బంది, కౌన్సిలర్స్ శాంతి ప్రియ, రమ్యా, శ్యామల గౌరి పాల్గొన్నారు.

'మహేశ్వరంలో కమలం జెండా ఎగరేస్తాం'



నవతెలంగాణ - మీర్ పేట్

మహేశ్వరం గడ్డపై కమలం జెండా ఎగరేస్తామని మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ కార్పొరేటర్లు పెండ్యాల శివపార్వతి, నర్సింహా ధీమా వ్యక్తం చేశారు. జేపీని గెలిపించాలని కోరుతూ బుధవారం డివిజన్‌లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేసీఆర్ కుటుంబ పాలనను అంతం చేసేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు వెంకటేష్, నాగేష్ పాల్గొన్నారు.

దళితుల భూములు కాపాడుతా: అందెల



నవతెలంగాణ- బడంగ్ పేట్

ఈ ఎన్నికల్లో బీజేపీ అధికారంలోకి వస్తే..దళితుల భూములను కాపాడే బాధ్యత నాది అని మహేశ్వరం బీజేపీ అభ్యర్థి అందెల శ్రీరాములు యాదవ్ హామీ ఇచ్చారు. మహేశ్వరం నియోజకవర్గం వివిధ ప్రాంతాల్లో జిల్లా అధ్యక్షులు బొక్క నర్సింహారెడ్డితో కలిసి మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు చెరుకుపల్లి వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సీఎం కేసీఆర్ నాయకత్వంలో ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబిస్తూ.. ధనార్జనే ధ్యేయంగా పనిచేస్తుందని మండిపడ్డారు. దళితుడైన సింగర్ సాయిచంద్‌కు అంత్యక్రియలు చేయలేని దుస్థితిలో బీఆర్ఎస్ పాలన సాగించారని ఆవేదన వ్యక్తం చేశారు. మళ్లీ సీఎం కేసీఆర్ ప్రభుత్వం తిరిగి అధికారంలోకి వస్తే ప్రభుత్వ ఉద్యోగులకు జీతాలు ఉండవన్నారు. మరోసారి మంత్రి సబితా ఇంద్రారెడ్డిని నమ్మితే.. మహేశ్వరం నియోజకవర్గంలో ఎంఐఎం పాలనే సాగడం ఖాయమన్నారు. జల్ పల్లి మున్సిపల్‌లో ఎంఐఎంతో - బడంగ్‌పేటలో కాంగ్రెస్‌తో మంత్రి సబితా ఇంద్రారెడ్డి దోస్తీ చేస్తున్నారని ఆరోపించారు. ఆర్టీసీ డిపో గుర్రంగూడ నుంచి ఎటు పోయిందో చెప్పాలని మంత్రిని ప్రశ్నించారు. ఈ నెల 25న ప్రధాని మోడీ మహేశ్వరం నియోజకవర్గానికి రానున్నట్లు తెలిపారు. ఈ ప్రచారంలో కార్పొరేటర్లు గడ్డం లక్ష్మారెడ్డి, దడిగె శంకర్, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



'కాంగ్రెస్ సునామీలో బీఆర్ఎస్ గల్లంత్ '

నవతెలంగాణ - చైతన్యపురి

కాంగ్రెస్ పార్టీ సునామీలో బీఆర్ఎస్ గల్లంతవుతుందని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి కిచ్చేన్నగారి లక్ష్మారెడ్డి సతీమణి విజయలక్ష్మి అన్నారు. ఆర్కేపురం డివిజన్ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షురాలు తమలపాకుల హర్షలతతో కలిసి బుధవారం ఆర్కేపురంలో ఇంటింటికీ తిరుగుతూ కాంగ్రెస్ పార్టీకి ఓటేసి, లక్ష్మారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాం గ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యా రెంటీ హామీలతో మహిళకు ఎంతో మేలు చేకూరుతుం దని పేర్కొన్నారు. ఈ ప్రచా రంలో సోనీ, స్వర్ణ, శిరీష చౌదరి, బాలమణి, నిర్మలా రెడ్డి, విజయ, ప్రియాంక పాల్గొన్నారు.



నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
కూకట్‌పల్లి - కుత్బుల్లాపూర్ - మల్కాజిగిరి
గురువారం | నవంబర్ 23, 2023 | www.navatelangana.com

బీఆర్ఎస్ కార్యాలయాన్ని ప్రారంభించిన కార్పొరేటర్లు



నవతెలంగాణ-కూకట్‌పల్లి

ఆల్విన్ కాలని డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్, హైదర్ నగర్ కార్పొరేటర్ నార్నే శ్రీనివాస్ రావు, హెచ్ఎంటీ శాతవాహన నగర్‌లో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి బీఆర్ఎస్ పార్టీ కార్యాలయాన్ని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ఎన్టీఆర్ నగర్‌లో బీఆర్ఎస్ పార్టీకి సంబంధించి కార్యకలాపాల కోసం పార్టీ కార్యాలయాన్ని ఉపయోగించుకోవాలని అన్నారు. మనందరం బీఆర్ఎస్ పార్టీ విజయం కోసం సమిష్టిగా పనిచేసి భారీ మెజారిటీతో గాంధీకి హ్యాట్రిక్ విజయాన్ని అందించాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళా నాయకురాళ్లు, బస్తీ కమిటీ సభ్యులు, పార్టీ శ్రేణులు, బస్తీ వాసులు, బీఆర్ఎస్ పార్టీ అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

బీఆర్ఎస్ పాలనకు ప్రజలు బ్రహ్మరథం



- కార్పొరేటర్ కొలుకుల జగన్

నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

రాష్ట్రంలో బీఆర్ఎస్ పాలనకు ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని అన్ని వర్గాల ప్రజలకు అండ... బీఆర్ఎస్ జెండా... అని జగద్గిరిగుట్ట డివిజన్ కార్పొరేటర్ కొలుకుల జగన్, బీఆర్ఎస్ నేతలు ముక్తకంఠంతో నినాదించారు. ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా బుధవారం డివిజన్ పరిధి సీసాలబస్తీ, భగత్ సింగ్ మార్గ్, మగ్దూం నగర్ ప్రాంతాలలో పార్టీ శ్రేణులతో కలిసి కుత్బుల్లాపూర్ నియోజక వర్గ బీఆర్ఎస్ అభ్యర్థి, స్థానిక ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్‌ను కారు గుర్తుపై ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరుతూ ప్రచారాన్ని ముమ్మరం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాలలో అభివృద్ధి సాధించిందంటే అది బీఆర్ఎస్ ప్రభుత్వ ఘనతే అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షులు రుద్ర అశోక్, నాయకులు సన్నీ భాయ్, గూడ సత్యరాజ్, రామరాజు, మొహమ్మద్ హాజీ, ఎండి.అజాం, మహిళ నాయకురాళ్లు ఎండ్రి సువర్ణ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రంలో రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమే



- మాజీ డీసీసీ అధ్యక్షులు కేఎం. ప్రతాప్

నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

తెలంగాణ రాష్ట్రంలో రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని కాంగ్రెస్ పాలనలోనే రాష్ట్రం సుభిక్షంగా ఉంటుందని మాజీ డీసీసీ అధ్యక్షులు సీనియర్ కాంగ్రెస్ నాయకులు కేఎం. ప్రతాప్ అన్నారు. బుధవారం సాయంత్రం రంగారెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని గిరినగర్‌లో, సయ్యద్ సల్మాన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన 6 గ్యారంటీలను గడపగడపకు తిరిగి ప్రచారం చేయాల్సిన బాధ్యత ప్రతి ఒక్క కార్యకర్తపై ఉందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ప్రభుత్వమని తెలిపారు. చేతి గుర్తుకు ఓటు వేసి కుత్బుల్లాపూర్ నియోజక వర్గం కాంగ్రెస్ అభ్యర్థి కొలన్ హనుమంత్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎండి.పాషా, గరిగే రమేష్ ముదిరాజ్, పర్వేజ్‌ఖాన్, అఫ్రోజ్ ఖాన్, షహీన్ బేగం, అమీన్ బేగం పాల్గొన్నారు.

రాహుల్, ప్రియాంక గాంధీల సమావేశం



నవతెలంగాణ-దుండిగల్

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కొంపల్లి ఏఎంఆర్ గార్డెన్స్‌లో తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఈ నెల 28న మన రాష్టానికి విచేస్తున్న రాహుల్ గాంధీ, ప్రియాంకా గాంధీ రోడ్ షో కార్యక్రమం ఏర్పాట్లు జయప్రదం చేయడం తదితర అంశాలపై నియోజకవర్గ ముఖ్య నాయకుల సమావేశం బుధవారం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కొలన్ హన్మంత్ రెడ్డి హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో నర్సారెడ్డి భూపతి రెడ్డి, జ్యోష్ణశివా రెడ్డి, బొంగునూరి ప్రభాకర్ రెడ్డి, మైసి గారి శ్రీనివాస్, నవీన్ రెడ్డి, ప్రేమ్, శ్రవణ్ కుమార్, కార్యకర్తలు పాల్గొన్నారు.

బండి గెలుపే లక్ష్యం : లకుమాదేవి

- జయం మనదే అంటూ భర్తకు భరోసా ఇచ్చిన బండి లకుమాదేవి



నవతెలంగాణ-కూకట్‌పల్లి

కూకట్‌పల్లి నియోజకవర్గం మూసాపేట్ డివిజన్ మోతినగర్‌లో, కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ అభ్యర్థి బండి రమేష్, వారి సతీమణి లకుమాదేవితో రోడ్ షోలో పాల్గొన్నారు. భర్త గెలుపే లక్ష్యంగా సోనియా గాంధీ ఇచ్చిన ఆరు గ్యారెంటీల పథకాలు అందేలా, పక్కా ప్రణాళికతో ఇంటింటా ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ పేదల పార్టీ అని ప్రజలే మా బలగం, కార్యకర్తలే మా బలం కాబట్టి సోనియమ్మ మనకు మళ్లీ రావాలి. ఇందిరమ్మ రాజ్యం కావాలి అని అన్నారు. మహిళా కార్యకర్తలతో బతుకమ్మ ఆటపాటలతో చిందులు వేస్తూ గెలుపే లక్ష్యంగా మనం పని చేయాలని అన్ని రంగాలలోనూ మహిళలకు ప్రధాన్యతను సోనియమ్మ కల్పిస్తుందని అన్నారు. అలాగే బండి రమేష్ మాట్లాడుతూ కార్యకర్తలు ఇండియా సరిహద్దులలో సైనికుల లాగా ఈ వారం రోజులు పని చేయాలని అన్నారు. ప్రజా సమస్యలకు అండగా ఉండి పరిష్కరిస్తానని భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా సీనియర్ నాయకులు, మహిళా కార్యకర్తలు, కాంగ్రెస్ పార్టీ యువకులు తదితరులు పాల్గొన్నారు.

గాంధీ, కృష్ణారావులను భారీ మెజారిటీతో గెలిపించాలి

- గొట్టిముక్కల వెంగల్ రావు



నవతెలంగాణ-కూకట్‌పల్లి

శేరిలింగంపల్లి నియోజకవర్గ కూకట్‌పల్లి నియోజకవర్గ బీఆర్ఎస్ ఇన్‌చార్జ్ గొట్టిముక్కల వెంగళ్ రావు నివాసంలో, ఆయన సమక్షంలో ఆల్విన్ కాలని డివిజన్ ,ఆల్విన్ కాలనీ ఎల్లమ్మబండ, సాయి నగర్ నుంచి 500 మంది యువత బీజేపీ, కాంగ్రెస్ పార్టీల నుంచి బీఆర్ఎస్ పార్టీలో చేరారు. 124 డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేశ్ గౌడ్,122 డివిజన్ మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఆదిత్య రావు కండువా కప్పి బీఆర్ఎస్ పార్టీలోకి స్వాగతించారు. ఈ సందర్భంగా వెంగళ్ రావు మాట్లాడుతూ ఎన్నికలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకి చెంప పెట్టులా శేరిలింగంపల్లి నుంచి ఆర్కేపూడి గాంధీ, కూకట్‌పల్లి నుంచి మాధవరం కృష్ణారావులను భారీ మెజారిటీతో గెలిపించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు డా.గొట్టిముక్కల విశ్వాతేజ రావు, జనార్దన్, వెంకట్, విష్ణు, విజయ్, అంజి తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీకి ఓటేస్తే కేసీఆర్‌కు వేసినట్లే..

- కూన శ్రీశైలం గౌడ్



నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

కుత్బుల్లాపూర్ 131 డివిజన్‌లోని వెంకటేశ్వర నగర్, ఇంద్ర సింగ్ నగర్, వాణి నగర్, మహేందర్ నగర్, కాకతీయ నగర్, అంబేద్కర్ నగర్, చెరుకుపల్లి కాలనీలలో బుధవారం కుత్బుల్లాపూర్ బీజేపీ అభ్యర్థి కూన శ్రీశైలం గౌడ్ ఇంటింటికి తిరుగుతూ, ఎన్నికల ప్రచారం చేపట్టారు. ఈ నెల 30 న జరిగే ఎన్నికల్లో కమలం పువ్వు గుర్తుకు ఓటేసి, తనని గెలిపించాలని ఓటర్లను కోరారు. కుత్బుల్లాపూర్ డివిజన్‌లో బీజేపీ ప్రచారానికి పెద్ద ఎత్తున ప్రజలు తరలివచ్చి, కూన శ్రీశైలం గౌడ్‌కు మద్దతుగా గెలిచారు. ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీని నమ్మే పరిస్థితుల్లో ప్రజలు లేరని.. కాంగ్రెస్‌కి ఓటేస్తే ఎన్నికలయ్యాక కేసీఆర్ పార్టీలో చేరుతారని అన్నారు. ఐడీపీఎల్ చౌరస్తా నుండి గడ్డి మైసమ్మ వరకు ఫ్లై ఓవర్లు ఏర్పాటు చేస్తామని అన్నారు. ఈనెల 30వ తారీకు జరిగే ఎన్నికల్లో కమలం పువ్వు గుర్తుకు ఓటేసి తనను గెలిపించాలని ఓటర్లను కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక బీజేపీ, జనసేన నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ హయాంలోనే బాచుపల్లి శరవేగంగా అభివృద్ధి

నవతెలంగాణ-దుండిగల్



కుత్బుల్లాపూర్ నియోజకవర్గం బాచుపల్లిలోని దేవి హోమ్స్ నందు జరిగిన ఎన్నికల ప్రచారంలో ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ, కుత్బుల్లాపూర్ ఎన్నికల ఇన్‌చార్జి శంభీపూర్ రాజు, ఎమ్మెల్యే కేపీ వివేకానంద హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తొమ్మిదిన్నరెండ్ల కాలంలో కుత్బుల్లాపూర్ నియోజక వర్గంలోని నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని బాచుపల్లి ప్రాంతాన్ని ఎంతో అభివృద్ధి చేశామని, ఇప్పటికే ట్రాఫిక్ రద్దీని తగ్గించేందుకు ఫ్లైఓవర్ నిర్మాణం పనులు చేపట్టామని, రానున్న రోజుల్లో బాచుపల్లి ప్రాంతాన్ని మరింత అభివృద్ధి చేస్తామన్నారు. అభివృద్ధి – సంక్షేమాన్ని కొనసాగించేందుకు నవంబర్ 30న జరిగే ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీని భారీ మెజారిటీతో గెలిపించి అఖండ మెజారిటీ అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్లు, మాజీ సర్పంచులు, ప్రజా ప్రతినిధులు, మహిళా నాయకురాలు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
హైదరాబాద్
గురువారం | నవంబర్ 23 2023 | www.navatelangana.com

'నెలలు నిండకుండానే జన్మించిన (ప్రీమెచ్యూర్) ఫైటర్ ట్విన్స్'

డాక్టర్ సూరపనేని పూజిత దేవి



నవతెలంగాణ-హిమాయత్ నగర్

స్థిరత్వం, వైద్య నైపుణ్యం అసాధారణ కథలో రెయిన్‌బో చిల్డ్రన్స్ హాస్పిటల్స్ ఆరోగ్యకరమైన ఎన్ఐసీయూ గ్రాడ్యుయేట్‌లుగా ఎదిగే క్రమంలో వీరోచిత పోరాటం చేసి నెలలు నిండకుండానే పుట్టిన ట్విన్స్ విజయగాథను గర్వంగా పంచుకుంటుందని డాక్టర్ సూరపనేని పూజిత దేవి బుధ వారం వెల్లడించారు.గర్భాశయంలో సమస్యలు ఉన్నప్పటికీ ట్విన్స్ తో గర్భం దాల్చిన 28 ఏళ్ల తల్లిని నాందేడ్ నుండి రెయిన్‌బో చిల్డ్రన్స్ హాస్పిటల్ హైదరాబాద్‌కు ఆమెకు 26 వారాల గర్భ ధారణ సమయంలో రిఫర్ చేశారని, ఈ ఫలితంగానే ఆమె కు ప్రసవం చేయటం జరిగిం దన్నారు. డాక్టర్ పూజిత దేవి నేతృత్వంలోని తమ ప్రసూతి బృందం తీవ్రమైన సంకట స్థితిని ఎదుర్కొందని, ఈ కవలలో మొదటి శిశువు పెరీనియంపై ఉండటం, స్టెరాయిడ్ సైకిల్‌ను పూర్తి చేయడానికి లేదా పరిస్థితి ఆవశ్యకత కారణంగా మెగ్నీషియం సల్ఫేట్‌ను అందించడానికి సమయం లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొని విజయం సాధించమని ఆమె పేర్కొన్నారు.

'శ్రీలక్ష్మీనర్సింహస్వామి దేవాలయ పునర్ నిర్మాణ ప్రక్రియపై

హైకోర్టు సిట్టింగ్ జడ్జితో సమగ్ర విచారణ జరిపించాలి

- మూల విరాట్ విగ్రహం మాయంపై నిజ నిర్ధారణ కమిటీ ఏర్పాటు చేశాం
- శ్రీలక్ష్మి నరసింహస్వామి పురాతన హిందూ ఏక్తా ఆందోళన్ పార్టీ అధ్యక్షులు హరక్ బహదూర్ ఛత్రి



నవతెలంగాణ-హిమాయత్ నగర్

యాదగిరిగుట్టలోని శ్రీలక్ష్మీనర్సింహస్వామి దేవాలయ పునర్ నిర్మాణం మొత్తం ప్రక్రియపై హైకోర్టు సిట్టింగ్ జడ్జితో సమగ్ర విచారణ జరిపించాలని హిందూ ఏక్తా ఆందోళన్ పార్టీ అధ్యక్షులు హరక్ బహదూర్ ఛత్రి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు.ఈ మేరకు బుధవారం బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో హరక్ బహదూర్ ఛత్రి మాట్లాడుతూ శ్రీలక్ష్మీనర్సింహస్వామి పురాతన విగ్రహం ప్రస్తుతం దేవాలయంలో లేదని, అసలు శ్రీలక్ష్మీనర్సింహ స్వామి పురాతన విగ్రహం ఏమైందని, ఎక్కడ ఉందని ప్రశ్నించారు. దాదాపు నాలుగు వేల సంవత్సరాల కింద యాదగిరిగుట్టపై భూమికి 3 అడుగుల లోతులో స్వయంభూగా వెలసిన గర్భగుడిలోని శ్రీలక్ష్మీనర్సింహస్వామి విగ్రహానికి స్థానభ్రంశం కలిగించాల్సిన అవసరం ఏంటని, దేవాలయాన్ని 12ఫీట్లలోతుకు తవ్వకాలు జరప వలసిన అవసరం ఏంటని ఆయన ప్రశ్నించారు. తవ్వకాల్లో ఎలాంటి పురాతన వస్తువులు, భాండాగారం ఏమైనా బయటపడిందా, తవ్వకాలలో దొరికిన వస్తువులను పురావస్తు శాఖ ఇప్పటి వరకు ఎందుకు బహిర్గతం చేయలేదని ఆయన నిలదీశారు.తవ్వకాలలో అత్యంత పురాతన నిధి నిక్షేపాల భాండాగారం దొరికిందని, వాటిని అన్యాక్రాంతం చేశారని పలు అనుమానాలు ఉన్నాయన్నారు. శ్రీలక్ష్మి నర్సింహస్వామి పురాతన విగ్రహం ఆలయ గర్భ గుడిలోలేదని అఖిల భారతీయ హిందూ మహా సభ అధ్యక్షులు రవిరంజన్ సింగ్ యాదగిరి గుట్ట పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశారని, దీని పైఎఫ్ఐఆర్ కూడా నమోదు కా వడం ఇందుకు బలం చేకూర్చుతుందని చెప్పారు.ఈ నేపథ్యంలో దేవాలయం మొత్తం పునర్ నిర్మాణ ప్రక్రియపై పలు అనుమానాలను భక్తులు వ్యక్తం చేస్తున్నారన్నారు. ఈ నిజ నిర్ధారణ కమిటీలో శ్రీలక్ష్మీనర్సింహస్వామి భక్త సమితి అధ్యక్షులుగా ఎన్.ప్రభాకర్ రెడ్డి, ఉపాధ్యక్షులుగా హెచ్.సి. ఉపాధ్యాయ, ప్రతాప్ సింగ్ బిజిలి, ప్రధాన కార్యదర్శిగా కృష్ణం రాజు, కార్యదర్శిగా కమలాకర్, కోశాధికారిగా కె.మహే శ్వరరావు ఉంటారని ఆయన తెలిపారు. దేవాలయంలో అవాంఛనీయ సంఘటనలు మొత్తం హిందూ ప్రజల మనోభావాలను దెబ్బ తీస్తున్నాయని, వాటిని వెంటనే సరి చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో హిందూ ఏక్తా ఆందోళన్ పార్టీ రాష్ట్ర నేతలు ఎన్.ప్రభాకర్ రెడ్డి, ప్రతాప్ సింగ్ బిజిలి, కె.మహేశ్వరరావు పాల్గొన్నారు.

కాంగ్రెస్ ఆరు గ్యారెంటీ పథకాలు భారీ మెజార్టీని కట్టబెడతాయి



- కాంగ్రెస్ ముషీరాబాద్ అభ్యర్థి అంజన్ కుమార్ యాదవ్

నవతెలంగాణ - ముషీరాబాద్

కాంగ్రెస్ ఆరు గ్యారెంటీ పథకాలు కాంగ్రెస్‌కి భారీ మెజార్టీని కట్టబెడతాయని కాంగ్రెస్ ముషీరాబాద్ అభ్యర్థి అంజన్ కుమార్ యాదవ్ తెలిపారు. నియోజకవర్గంలో ఎన్నికల ప్రచారంలో భాగంగా రాంనగర్ డివిజన్ బాకారంలో ప్రచారం నిర్వహించారు. అంజన్‌కుమార్ యాదవ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన అరు గ్యారెంటీ పథకాల కు ప్రజల్లో విశేష స్పందన లభించిందన్నారు. సంక్షేమ పథకాలను ప్రభుత్వం ఏర్పడిన వంద రోజుల్లో ప్రజలకు అంది స్తామన్నారు. తాను ఎంపీగా ఉన్నప్పుడు ముషీరాబాద్ నియోజకవర్గాన్ని అత్యధిక నిధులతో అభివృద్ధి చేశానన్నారు. ప్రధాన రోడ్డు మార్గం పూర్తిస్థాయిలో దెబ్బతిందని తెలిపారు.డ్రయినేజీ వ్యవస్థ శిథిలావ్యవస్థకు చేరిందని పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా ప్రత్యామ్నాయ చర్యలు తీసు కోవడంలో ఎమ్మెల్యే పూర్తిగా విఫలమయ్యాడు అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ముషీరాబాద్ రూపురేఖలు మారుస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు అనిల్ కుమార్ యాదవ్, అరవింద్ యాదవ్, అంజిరెడ్డి, తదితర నాయకులు పాల్గొన్నారు

కర్ణాటకలో రైతులను నట్టేట ముంచిన కాంగ్రెస్ పార్టీ

- దక్షిణ భారత రైతు సంఘాల అధ్యక్షుడు కోటపాటి నరసింహనాయుడు



నవతెలంగాణ - ముషీరాబాద్

కర్ణాటక రాష్ట్రంలో రైతులను కాంగ్రెస్ పార్టీ నట్టేట ముంచిందీ అని దక్షిణ భారత రైతు సం ఘాల అధ్యక్షుడు కోటపాటి నరసింహనాయుడు అన్నారు. రైతులకు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ తుంగలో తొక్కిందని ఆగ్రహం వ్యక్తం చేస్తూ కర్ణాటక రైతులు ఇందిరాపార్క్ ధర్నా చౌక్ వద్ద భారీ ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాలో కోటపాటి నరసింహనాయుడు హాజరై మాట్లాడుతూ రైతులను కాంగ్రెస్ పార్టీ పూర్తిగా నట్టేట ముం చిందన్నారు. కర్ణాటకలో ఇచ్చిన హామీలు అమలు చేయకుండా ఇబ్బం దులకు గురి చేస్తుందని తెలిపారు.స్వామినాథన్ సిఫారసు మేరకు కేంద్ర ప్రభుత్వము కూడా సహకరించడం లేదని మండిపడ్డారు. తెలంగాణ రాష్ట్రంలో జరగబోయే ఎన్నికలలో రాజకీయ నాయకుల మాటలు వినకూ డదని రైతుని ఎవరైతే ఆదుకుంటారో అలాంటి వారిని గెలిపించుకోవాలని హితవు పలికారు. కల్లబొల్లి మాటలతో రైతులు మోసపోవద్దని అన్నారు. రైతులను ఆదుకునే పార్టీలకే ఓటు వేసి గెలిపించుకోవాలని సూచించారు. కాంగ్రెస్ పార్టీ కర్ణాటకలో అధికారంలోకి రాకముందు 10 గంటల విద్యుత్ ఇస్తానని చెప్పి కేవలం ఐదు ఆరు గంటలు మాత్రమే ఇస్తుందన్నారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం మూడు నల్ల చట్టాలను ఉపసంహరిం చుకుంటానని హామీ ఇచ్చి ఇంతవరకు అమలు చేయలేదన్నారు. రైతులకు 24 గంటలు ఉచిత కరెంటు హామీని ఇచ్చే పార్టీని గెలిపించాలని కోరారు. రైతు సంఘాల నాయకులు, తదితరులు పాల్గొన్నారు

డయాబెటిస్ నివారణకు రైస్ బ్రాన్ ఆయిల్ ద్రోహదం



నవతెలంగాణ- జూబ్లీహిల్స్

మన బీజీ షెడ్యూల్‌ల మధ్య మన ఆరోగ్యానికి సరైన ప్రాధాన్యత ఇవ్వనందున ప్రస్తుత జీవనశైలి, పని ఒత్తిడి మన శరీరాన్ని దెబ్బతీస్తుంది. ఇది మధుమేహం, రక్తపోటు, ఊబకాయం మొదలైన అనేక జీవనశైలి సంబంధిత వ్యాధులను ప్రేరేపిస్తుంది. వీటిలో చాలా వరకు మన జీవనశైలి, ఆహారపు అలవాట్లలో మార్పులు చేసుకోవడం ద్వారా నివారించవచ్చు. ఆహారా న్ని వండడానికి ఉపయోగించే వంట నూనె యొక్క సరైన పరిమాణం వేరియంట్‌ను ఎంచుకోవడం అనేది చేయవలసిన మార్పులలో ఒకటి.. డయాబెటిక్ డైట్‌లో రైస్ బ్రాన్ ఆయిల్‌ను చేర్చినప్పుడు దాని ప్రత్యేకమైన పోషక కూర్పు కారణంగా వివిధ ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తుంది. రైస్ బ్రాన్ ఆయిల్ లో వై-ఓరైజనాల్, టోకోఫెరాల్స్, టోకోటోరియనాల్స్, డైటరీ ఫైబర్ వంటి కొన్ని ఫంక్షనల్ సమ్మేళనాలను కలిగి ఉంటుంది. వై-ఓరైజనాల్‌లో యాంటీ-ఆక్సిడేటివ్ (రుంగ్రాటనావానిచ్ ఇతరులు, 2018),యాంటీ-డయాబెటిక్ (జంగ్ ఇతరులు, 2015), లిపిడ్-తగ్గించే ప్రభావాలు (విల్సన్, నికోలోసి, వూల్‌ఫ్రే, క్రిట్చెవ్‌స్కీ, 2007) ఉన్నాయని నివేదించబడింది. నియంత్రణ పరిమాణంలో వినియో గాన్ని నొక్కి చెప్పడం ముఖ్యం. రైస్ బ్రాన్ ఆయిల్‌లో ప్రయోజ నకరమైన అంశాలను కలి గి ఉన్నప్పటికీ, ఇది ఇతర నూనెల వలె క్యాలరీలను అధికంగా కలిగి ఉంది. పరిమిత పరిమాణంలో వాడటం వల్ల ఆరోగ్యకరమైన కేలరీల తీసుకోవడంలో సహాయపడుతుంది. మధుమేహం అదుపులో ఉంచుకోవడం సాధ్యమ వుతుంది. మధుమేహ నిర్వహణలో ఇది ఎంతో ఉపయోగపడుతుంది.

జెమినీ ఎడిబుల్స్ అండ్ ఫ్యాట్స్ ఇండియా లిమిటెడ్ సేల్స్, మార్కెటింగ్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ పి. చంద్ర శేఖర రెడ్డి మాట్లాడుతూ, "నిపుణుల అభిప్రాయం ప్రకారం, రైస్ బ్రాన్ ఆయిల్‌లోని ఓరైజనాల్ ఇతర పదార్థాలు ప్రజల మెరుగైన ఆరోగ్యాన్ని నిర్ధారించడానికి ముఖ్యమైనవి. డయాబెటిక్ పేషెంట్లు తమ వైటల్స్ క్రమం తప్పకుండా పరీక్షించుకోవాలి, వ్యాధి యొక్క సరైన నిర్వహణను నిర్ధారించడానికి నిపుణుల సలహా తీసుకోవాలన్నారు.

శివ తాండవం రస భరితం



నవతెలంగాణ-కల్చరల్

రౌద్ర , భయానక మిళితమైన శివ తాండవం నర్తనం వీక్షకులను ముగ్ధులను చేసింది. ఎన్.టీ.అర్.స్టేడియంలో జరుగుతు న్న కార్తీక దీపోత్సవం లో నటరాజ నృత్య సమితి నిర్వహణలో నాట్య గురువు తరంగిణి తమ శిష్య బృందంతో శివ తాండవ స్తోత్రాన్ని నర్తించి ప్రేక్షక మన్ననలు పొందారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
సికింద్రాబాద్ - సనత్‌నగర్ - జూబ్లీహిల్స్
గురువారం | నవంబర్ 23, 2023 | www.navatelangana.com

బీఆర్ఎస్‌కు ఓటు వేస్తే బీజేపీ ఓటు వేసినట్టే..

నవతెలంగాణ-ఓయు


సికింద్రాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదం సంతోష్ కుమార్ ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం శ్రీనివాస్ నగర్, షాబాజ్ గుడా, సౌరాల బస్తీ, తదితర బస్తీలలో పాదయాత్ర నిర్వహించారు. ఆదాం సంతోష్ కుమార్ మాట్లాడుతూ ఇంటింటికి వెళ్లి ఓటర్లను విజ్ఞప్తి చేస్తూ తనను అత్యధిక మెజార్టీతో గెలిపించాలన్నారు. రాష్ట్రంలో బీఆర్ఎస్‌కు ఓటు వేస్తే బీజేపీకి ఓటు వేసినట్లేన్నారు. బీజేపీ దేశాన్ని, బీఆర్ఎస్ రాష్ట్రాన్ని దివాళా తీయించాయన్నారు. ఆదం గెలుపుతో అభివృద్ధి సాధ్యమని 6 గ్యారెంటీలు సామాన్య ప్రజల ఆర్థిక, ఆరోగ్య, అభివృద్ధికి దోహదం చేస్తాయన్నారు. ఈ




పాదయాత్రలో గుంటి కృష్ణ, అనిల్, షకీల్, వైదుద్దీన్ అబి .షేక్ రవి వెన్ను నర్సింగ్ రావు, సాదిక్, యూసుఫ్, స్థానిక కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బస్తీలపైనే అభ్యర్థుల భవిష్యత్తు

- బస్తీలు, మురికివాడలు, కాలనీ పైనే అభ్యర్థుల ప్రత్యేక దృష్టి..
- అభ్యర్థుల తలరాతలు మార్చేది ఈ ఓటర్లే
- ఆసియాలో అతిపెద్ద స్లమ్స్ సికింద్రాబాద్‌లోనే







నవతెలంగాణ-ఓయూ

సికింద్రాబాద్ (లష్కర్) నియోజకవర్గంలో ఎమ్మెల్యేలు పోటీ చేస్తున్న అభ్యర్థుల భవిత్వాన్ని బస్తీల ప్రజలే నిర్ణయించనున్నారు. ఓట్లు గంప గుత్తగా రావడానికి ప్రధానమైన ప్రాంతాలు బస్తీలే ఇదే విషయాన్ని గమనించిన ప్రధాన పార్టీల అభ్యర్థులు గత కొన్నిరోజులుగా బస్తీ బాట పడుతున్నారు. ఏ బస్తీకి పోయిన బస్తీల్లో పెద్ద మనుషుల నుండి సామాన్య ఓటర్లకు చేరువైందుకు అన్ని రకాల ప్రయత్నాలు చేస్తున్నారు. నియోజకవర్గంలో బౌద్ధనగర్, సీతాఫల్ మండి, అడ్డగుట్ట, మెట్టుగూడా, తార్నాక డివిజన్లలో బస్తీలే అధికంగా ఉన్నాయి. అడ్డగుట్ట డివిజన్ ఆసియాలోనే అతిపెద్ద మురికివాడగా పేరు గాంచింది. తార్నాక డివిజన్ పరిధిలోని మనికేశ్వరి నగర్, రవీంద్ర నగర్ ,చంద్రబాబు నాయుడు నగర్, లాలపేట, బౌద్దనగర్ డివిజన్‌లో పార్సిగుట్ట ,సంజీవ్ పురం,అశోక్ నగర్, మహమ్మద్ గూడ, అంబర్ నగర్, అంబనగర్, ఈశ్వరిబాయి నగర్‌తో పాటుగా సీతాఫల్ మండి, మెట్టుగూడా డివిజన్లలో పలు ప్రాంతాల్లో బస్తీలు అధికంగా ఉన్నాయి. వీటిలో నివసించే ప్రజలే గెలుపు ఓటములను నిర్ణయించే స్థాయిలో ఉన్నారు. అభ్యర్థులు కూడా వారిని ప్రసన్నం చేసుకునేందుకు ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికలో ముందుకు పోతున్నారు. ప్రచారం పర్వం ముగింపు దశకు చేరుకుంది. మరొక వైపు అభ్యర్థులు పగలు అంత ప్రచారం చేస్తూ, రాత్రి, ఉదయం ఓట్ల వేటలో పడ్డారు. ఇక సికింద్రాబాద్ నియోజకవర్గ పరిధిలో ఎక్కువగా స్లమ్స్, మురికివాడలు, బస్తీలు, కాలనీలు ఉన్నాయి. ఆసియాలో అతిపెద్ద రెండవ స్లమ్ లో అడ్డగుట్ట డివిజన్‌తో పాటుగా ఉస్మానియా విశ్వవిద్యాయంకి రాలెత్తిన తెలంగాణ ఉద్యమంలో కీలకమైన ప్రత్యేక పాత్ర పోషించిన వడ్డెర బస్తీ కూడా ఈ నియోజకవర్గ పరిధిలోనే ఉంది. ఇక రానున్న ఎన్నికల్లో ఇక్కడి ఓటర్లు ఏ అభ్యర్థుల యొక్క గెలుపు ఓటములు ప్రభావితం చేస్తారో..

తార్నాక డివిజన్‌లో ఉన్న స్లమ్స్ : మనికేశ్వర్ నగర్, చంద్రబాబు నాయుడు నగర్, బుగ్గల బస్తీ, వినోభ నగర్, శాంతినగర్, లాలపేట్, పిట్టల బస్తీ, ఓయూలో ఉన్న ఐదు బస్తీలు, అడ్డగుట్టలో ఉన్న స్లమ్స్ : ఏ,బీ,సీ,డీ, సెక్షన్స్, లోయ నగర్, ఆజాద్ చంద్రశేఖర్ నగర్, వడ్డెర బస్తీ, గడ్డమీద బస్తీ ఇక ఆ అడ్డగుట్ట ఆసియాలోనే అతిపెద్ద స్లమ్స్‌లో రెండవది కావడం విశేషం, మెట్టుగూడా డివిజన్: ఈ డివిజన్ పరిధిలో రైల్వే అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది, క్రిస్టియన్ సోదరులు ఎక్కువ గా ఉన్న డివిజన్ చింతబావి, దూద్ బావి, అలుగడ్డ బావి, గోవింద పురం, అమాల్ బస్తీ, బౌద్ధ నగర్ డివిజన్: అంబర్ నగర్,నారాయణ నగర్, పార్సిగుట్ట, అశోక్ నగర్, ఈశ్వరి బాయి నగర్, అంబర్ నగర్, సంజీవ పురం, సీతాఫల్ మండి :బీదల్ బస్తి, అన్ననగర్, ఉప్పర్ బస్తీ,చింత బాయి,

మౌత్ టాక్ లో మహరాజ్ లు వీరే..

ఈ బస్తీలు, కాలనీ, మురికి వాడలు, కాలనీల్లో జరిగే చర్చలు కూడా స్థానిక ఎమ్మెల్యే అభ్యర్థుల యొక్క జయాపజయాలను నిర్ణయిస్తాయి. మాస్ ఓటర్లను ఆకర్షించేందుకు అభ్యర్థులు వారి వారి అనుచరులు, బంధుమిత్రులు పాడరాని పాట్లు పడుతున్నారు. ఇక్కడ పేరు ప్రఖ్యాతులతో పాటుగా టాకింగ్ పవర్, ఉన్న నేతలకు ఈ ఎన్నికల సమయంలో భలే గిరాకీ ఉంటుంది. వీరికి మద్యం, తాయిలాలూ, ప్రత్యేక హామీలు ఇచ్చి, స్థానికంగా ఉన్న సమస్యలను పరిష్కరానికి హామీలు ఇస్తున్నారు అభ్యర్థులు.. ఇంకొక వైపు అభ్యర్థులు కూడా నమూనా బ్యాలెట్ బాక్స్ లతో డెమోలు ఇక్కడి ఓటర్లను స్థానిక చోట మోట లీడర్స్ ఇంటి ఇంటికి తిరిగి పూర్తిస్థాయిలో అవగాహన కల్పిస్తున్నారు.

క్రీడలు మానసీక ఉల్లాసానికి దోహదపడతాయి

ఈస్ట్ జోన్ ఏసీపీ జైపాల్ రెడ్డి

నవ తెలంగాణ-ఓయూ



పిల్లల మానసిక ఉల్లాసానికి ఆటపాటలు ఎంతో దోహదపడతాయని, ఆటల ద్వారానే సంపూర్ణ ఆరోగ్యంతో పాటుగా శరీర దృఢత్వం వస్తుందని ఈస్ట్ జోన్ ఏసీపీ జైపాల్ రెడ్డి అన్నారు. ఈ మేరకు బుధవారం మెట్టుగూడ ప్రధాన రహదారిలో చిన్నపిల్లల విద్యుత్ వాహనాల ఆట వస్తువుల షోరూం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్న పిల్లలకు విద్యతో పాటు అదే విధంగా ఆటపాటలు పిల్లల నైపుణ్యాన్ని పెంపొందించడానికి ఆట వస్తువులు ఉపయోగపడతాయని పేర్కొన్నారు. తల్లిదండ్రులు ప్రతిరోజు కొంత సమయాన్ని పిల్లలకు ఆడుకోవడానికి కేటాయించాలని ఆయన కోరారు. ఆటపాటల వల్ల విద్యార్థుల్లో మానసిక ఉల్లాసాన్ని ఉత్తేజంతో ఆనందిస్తారని తెలిపారు. అనంతరం సహన ట్రేడింగ్ కిడ్స్‌పై సీఈవో భాగ్య సుబ్రహ్మని నాయుడు, మేనేజింగ్ డైరెక్టర్ ఈశ్వరయ్య, తిరుపతిలు మాట్లాడుతూ చిన్నారులకు విద్యుత్ వాహనాలను ఆటోల కొరకు అందించేందుకు ఈ సంస్థను 2018లో నెలకొల్పామని తెలిపారు. ఇప్పటివరకు మొదటగా పంజాగుట్టలో భారీ షోరూం నెలకొల్పగా రెండవ షోరూమ్ ని మెట్టుగూడలో నెలకొల్పడం జరిగిందన్నారు. పేద మధ్య తరగతి వర్గాల వారు కొనే విధంగా అందుబాటు ధరల్లో ఐదు వేల నుండి మొదలుకొని యాభై వేల వరకు విద్యుత్తు వాహనాలు విక్రయిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో లాలాగూడ ఎస్‌హెచ్‌ఓ మధులత, యువాన్సు నాయుడు , తదితరులు పాల్గొన్నారు.

రేవంత్ రెడ్డి రోడ్డు షోలో రెచ్చిపోయిన జేబు దొంగలు, చైన్ స్నాచర్లు

నవతెలంగాణ-జూబ్లీహిల్స్

బోరబండ, రహమత్ నగర్ యూసుఫ్ గూడలో మంగళవారం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి రోడ్డు షో లో జేబు దొంగలు , చైన్ స్నాచర్లు రెచ్చిపోవడంతో మూడు మొబైల్ ఫోన్లు, ఒక చైన్ దొంగించిన సంఘటన మధురానగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం జూబ్లీహిల్స్, యూసఫ్‌గూడ చౌరస్తా వద్ద కాంగ్రెస్ అధ్యక్షుడు రోడ్డు షో కార్యక్రమంలో జనసమూహం ఎక్కువ వుండటంతో జేబు దొంగలు, చైన్ స్నాచర్లు ఇదే అదునుగా చేసుకొని జేబులోని మొబైల్‌లు దొంగతనం చేస్తూ పటుబడ్డారు. స్థానికులు అప్రమత్తమైయి కంబ్లే లక్కీ, శ్రీనివాస్ యాదవ్, ముగ్గురు దొంగలను దొంగతనం చేస్తుండటం గుర్తించారు. వారిలో ఇద్దరు పరారీలో వుండగా కంబ్లే లక్కీనీ పట్టుకుని మధురానగర్ పోలీస్ స్టేషన్‌లో అప్పగించి, వారి పై ఫిర్యాదు చేయగా పోలీసులు కేసు నమోదు చేసుకుని, నిందితున్ని రిమాండ్‌కి తరలించారు. ఒక మొబైల్ స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.

గవర్నర్‌ను కలిసిన జర్నలిస్టు సంఘాల అధినేతలు



నవతెలంగాణ-బంజారాహిల్స్

తెలంగాణ రాష్ట్ర గవర్నర్ తమిళ సైతో ప్రజాస్వామ్య పరిరక్షణ వేదిక వ్యవస్థాపక సభ్యులు, సీనియర్ పాత్రికేయులు పాశం యాదగిరి, తెలంగాణ జర్నలిస్టుల ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య, అఖిల భారత వర్కింగ్ జర్నలిస్టుల సంఘం జాతీయ అధ్యక్షులు కె. కోటేశ్వర్‌రావు, తెలంగాణ జర్నలిస్టుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు అనంచిన్ని వెంకటేశ్వర రావు, నామాల విశ్వేశ్వరావు, బెలిద హరినాథ్, రవికుమార్, సిహెచ్.వెంకటేశ్వర్లు బుధవారం మర్యాదపూర్వకంగా రాజ్ భవన్‌లో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో రాజకీయంగా జరుగుతున్న పరిణామాలపై గవర్నర్‌కు వారు వివరించారు. ఎన్నికల సందర్భంగా పాత్రికేయులపై జరుగుతున్న దాడుల గురించి, ఇతర నిఘా విషయాలపై వారు చర్చించారు.

అన్ని వర్గాల అభివృద్ధి కాంగ్రెస్‌తోనే సాధ్యం

- సౌత్ సెంట్రల్ రైల్వే ఎంప్లాయిస్ సంఘ్ జాతీయ ఉపాధ్యక్షుడు డా. మర్రి రాఘవయ్య

నవతెలంగాణ-ఓయూ:



భారతీయ రైల్వేలను కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి చేస్తే, వాటిని బీజేపీ ప్రైవేటు పరం చేసిందని దక్షిణ మధ్య రైల్వే ఎంప్లాయిస్ సంఘ జాతీయ ఉపాధ్యక్షుడు డా.రాఘవయ్య అన్నారు. బుధవారం సికింద్రాబాద్ నియోజకవర్గంలోని సీతాఫలమండిలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సంతోష్ కుమార్ తో కలిసి ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్రంలో సీఎం కాసు బ్రహ్మానందరెడ్డి హయాంలో సౌత్ సెంట్రల్ రైల్వే జోన్‌ను కాంగ్రెస్ ఏర్పాటు చేసిందని గుర్తు చేశారు. కేంద్ర ప్రభుత్వం సికింద్రాబాదుకు ప్రత్యేక రైల్వే జోన్‌ను ఇచ్చారని తెలిపారు. తెలంగాణ ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వం రైల్వేలను పరంగా ఎంతో అభివృద్ధి చేసిందని దానిలో భాగంగానే తార్నాక సమీపంలో రైల్వే ఇంజనీర్స్‌కు, సూపర్వైజర్స్‌కు శిక్షణ ఇచ్చే ప్రతిష్టాత్మక సంస్థలైన ఇరిసెట్ ను ఏర్పాటు చేసిందన్నారు. వైయస్సార్ సీఎంగా ఉన్నప్పుడు రైల్వే ఉద్యోగులకు 30 శాతం హెచ్ఆర్ఏ ఇచ్చారన్నారు. రానున్న రాష్ట్ర ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి మొదటిసారిగా కార్మిక నేత రైల్వే ఉద్యోగుల పక్షపాతి స్థానికుడైన ఆదం సంతోష్ కుమార్‌కు కాంగ్రెస్ పార్టీ సీటు ఇవ్వటం హర్షణీయమన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీకి కృతజ్ఞతలు తెలియజేశారు. ఆయనను గెలిపించాల్సిన బాధ్యత తమ రైల్వే ఉద్యోగులతో పాటుగా కార్మికులు, ఉద్యోగులు స్థానిక సికింద్రాబాద్ ఓటర్ల పై ఉందన్నారు. కాంగ్రెస్ అభ్యర్థి అదం సంతోష్ కుమార్ మాట్లాడుతూ మొదటిసారి స్థానికుడికి రైల్వే కార్మిక నేతకి అయిన తనకు సీటు ఇవ్వడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. మర్రి రాఘవయ్య ప్రోత్సాహంతోనే తాను ఈ స్థాయికి వచ్చారని అన్నారు. 6 గ్యారంటీ పథకాల ద్వారా అందరికీ న్యాయం చేస్తామని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ డిక్లరేషన్‌లకు ప్రజల నుండి ఎంతో స్పందన వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కొండల్ కృష్ణ వెంకటేశ్వర్ రావు , పవన్ కుమార్, విద్యాసాగర్, అభిషేక్, రవి, నరేష్, అరుణ్ కాంగ్రెస్ కార్యకర్తలు రైల్వే ఉద్యోగులు పాల్గొన్నారు.

శీలం ప్రభాకర్‌కు ఘన నివాళులు

నవతెలంగాణ-బేగంపేట్



మాజీ కార్పొరేటర్, టీపీసీసీ కార్యదర్శి శీలం ప్రభాకర్‌కు పలువురు నాయకులు, ప్రజాప్రతినిధులు ఘనంగా నివాళులర్పించారు. శీలం ప్రభాకర్ సంస్మరణ సభ బుధవారం ఎంజీ రోడ్డులోని మున్నూరు కాపు సంఘం హాలులో నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి, సనత్ నగర్ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి తలసాని శ్రీనివాస్ యాదవ్, బీజేపీ, కాంగ్రెస్ అభ్యర్థులు మర్రి శశిధర్‌రెడ్డి, కోట నీలిమలతో పాటు అధికారులు, ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్‌గా నాయకుడిగా ఆయన ప్రజలకు అందించిన సేవలను పలువురు కొనియాడారు. ఆయన కుటుంబ సభ్యులతో మాట్లాడి ధైర్యం చెప్పారు. ఈకార్యక్రమంలో నాయకులు శ్రీపతి సతీష్ కుమార్, ఎం.రాజు, పిల్లి శ్రీనివాస్ రావు, చీర శ్రీకాంత్, సతీష్, చామకూర సుజాత, ఆదం సంతోష్, ఆదం విజయ్కుమార్, కరాటే రాజు, మాజీ కార్పొరేటర్ ఎంఆర్ శ్రీను, పాల్గొన్నారు.